Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 178 Issue No : 178 | గురువారం Thursday | అక్టోబర్ 22, 2026 22 OCTOBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# రౌడీయిజం చేస్తే అణచివేయండి

## రాజకీయ ముసుగులో చేసే నేరాలపై ఉక్కుపాదం మోపండి

- శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శం అవ్వాలి
- బాధితులకు భరోసాగా పోలీసు శాఖ ఇవ్వాలి
- పోలీసు అమర వీరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి :

శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాక్షించారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, బాధితులకు భరోసా ఏర్పడాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవనం సాగించే పరిస్థితులు కల్పించాలని పోలీస్ శాఖకు సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో బుధవారం నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పోలీసులను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఖాకీ అంటే బాధ్యత.. పోలీసు అంటే భరోసా అని సీఎం పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి పోలీసులే ధైర్యం, స్థైర్యమని అన్నారు. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ముందుగా గుర్తుకొచ్చేది పోలీసులేనని చెప్పారు. ప్రజల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు పోలీసులు తమ కుటుంబాల పండుగలకు దూరమవుతున్నారని అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దసరా ఉత్సవాలను అత్యంత ప్రశాంతంగా ప్రజలు నిర్వహించు కోవటంలో పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని అన్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్‌లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ పదిమంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

⏭ వివరాలు 2లో..



## సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలి

ఏడు జిల్లాల (వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, అనంతపురం, ప్రకాశం, పల్నాడు, మార్కాపురం) కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ : రాష్ట్ర ఎన్నికల సంఘం న్యాయవాది అందించిన సమాచారం మేరకు... సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ ఇంకా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందాల్సి ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు. ఉత్తర్వులు అందిన వెంటనే సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తామని, ఈ విషయంలో అధికారులు కూడా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ఈసీ కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లికార్జున, ఏడీజీపీ ఎస్. మధుసూధన రెడ్డి, ఐజీ బి. రాజకుమారి, సంబంధిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పాల్గొన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాలు అందిన తదుపరి మరియు జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం తగిన నిర్ణయము తీసుకుంటుందని తెలిపారు.ఈ నేపథ్యంలో 7 జిల్లాల్లోని 19 మున్సిపాలిటీస్

2 – పేజీలో.. –

## సూడాన్‌లో డ్రోన్ దాడులు..

- 300 మందికిపైగా మృతి
- అబ్బే మార్కెట్‌పై డ్రోన్ దాడి..
- 153 మంది మృతి పశ్చిమ కొర్డోఫన్‌లో మరో 150 మంది బలి



సూడాన్ : సూడాన్‌లో వరుస డ్రోన్ దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో 300 మందికిపైగా మరణించినట్లు స్థానిక అధికారులు, పర్యవేక్షణ సంస్థలు వెల్లడించాయి.

2 లో



## ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్ష సూచన

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముంది.

2 లో



## ఎరుపెక్కిన ఇంద్రకీలాద్రి

### పోటెత్తిన భవానీ భక్తుల ప్రవాహం

- ఇటు వినాయక గుడి అటు కుమ్మరిపాలెం సెంటర్ మీదుగా భవాని భక్తులే
- అహర్నిశలు శ్రమిస్తున్న దేవస్థానం ఈఓ,పోలీస్ సిబ్బంది
- సీతమ్మవారి పాదాలు, ఓం టర్నింగ్ వద్ద రద్దీని సమర్థవంతంగా అదుపులోకి తెచ్చిన అధికారులు
- క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యవేక్షిస్తున్న చైర్మన్ గాంధీ ఈవో శీన నాయక్ బోర్డు సభ్యులు , ఏఈవోల బృందం
- సాయంత్రం 5 గంటల వరకు 1,40, 000 మందికి దర్శనం
- ఈవో సినా నాయక్ ఆదేశాల మేరకు
- 10 రోజుల్లో 31 లక్షల వాటర్ బాటిళ్ల పంపిణీ

⏭ వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి అన్ని దారులూ దారితీస్తున్నాయి. శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం తరలివస్తున్న భవానీ భక్తులు, సాధారణ భక్తుల రద్దీతో విజయవాడ నగరం భక్తి సాగరమైంది. ఇటు వన్ టౌన్ వినాయక గుడి నుండి, అటు కుమ్మరిపాలెం సెంటర్ మీదుగా భక్తుల ప్రవాహం పోటెత్తడంతో ఆలయ పరిసరాలు భవాని దీక్ష దారులతో ఎరుపు వర్ణ శోభతో పులకించిపోతున్నాయి. ఈరోజు సాయంత్రం 5:00 గంటల సమయానికి 1,39,000 మంది భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం ఘాట్ రోడ్డులోని వివిధ హోల్డింగ్ ఏరియాలు, స్నానాల రేవులలో మరో 35,000 మంది భక్తులు దర్శనార్థం వేచి ఉన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుంచి భవానీ భక్తులు ఇప్పటికే ప్రత్యేక రైళ్లు, ఆర్టీసీ బస్సులు ప్రైవేటు వాహనాలలో భారీ ఎత్తున విజయవాడకు తరలివస్తున్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు మంచి పరిణామం

## సుప్రీంకోర్టు ఆదేశాల్ని ఎస్ఈసీ పాటిస్తుందని ఆశిస్తున్నాం

- ఇప్పటికైనా ఎస్ఈసీ తన విస్తృత అధికారాలు వాడాలి
- ప్రభుత్వ తొత్తులుగా మారిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- అయినా 11 జిల్లాల్లో 76 ఘటనలు జరిగాయి
- దాడులు,నామినేషన్ల అడ్డగింతలు, పత్రాల చించివేతలు
- సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నా ఆగని బరితెగింపు
- ఇవన్నీ మళ్లీ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లబోతున్నాం
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బరితెగిస్తున్న వెన్నుపోటు పార్టీ ముఠాలతో పాటు ఎస్ఈసీకి సుప్రీంకోర్టు ఇవాళ ఇచ్చిన ఆదేశాలు చెంపపెట్టులా ఉన్నాయని వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్ఈసీ అమలు చేయాలని, తన విస్తృత అధికారాలను వాడి ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా చూడాలని సజ్జల రామకృష్ణారెడ్డి కోరారు. ఇవాళ కూడా పరిషత్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా 11 జిల్లాల్లో 76 ఘటనలు జరిగాయని, సుప్రీంకోర్టు ఆదేశాలున్నా బరితెగిస్తున్న వ్యవహారాన్ని తిరిగి అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు.

2 – పేజీలో.. –





## సిఫారసు దర్శనాలకు బ్రేక్

- ఎన్నికల కోడ్ నేపథ్యంలో దేవస్థానం కీలక నిర్ణయం
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున సిఫారసు దర్శనాలు అనుమతించబడవు
- స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులకు మాత్రమే దర్శనం
- సామాన్య భక్తులకు ఏ ఇబ్బంది లేని దర్శనం అందుబాటులో ఉంటుంది

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి : రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమలు లోకి వచ్చిన నేపథ్యంలో, విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఎటువంటి సిఫారసు లేఖలను అనుమతించబోమని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం స్పష్టం చేసింది.

2 – పేజీలో.. –

ప్రజాభూమి
గురువారం, అక్టోబర్ 22, 2026


# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి హాని

రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నగర, పుర పాలికల్లో మూడు రోజుల నామినేషన్ల ఘట్టం హింసాత్మకం కావడం ప్రజాస్వామ్యానికి కళంకం. పలు చోట్ల అధికార టిడిపి కూటమి దౌర్జన్యాలు కంచే చేను మేసిన చందం. శాంతియుతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వ బాధ్యత. కాగా అధికారంలో పాల్పంచుకున్న మంత్రులు, ఎంఎల్‌ఎలే కర్త, కర్మ, క్రియగా వ్యవహరించి తమ వారితో ఘర్షణలకు ఉసిగొల్పడం అభ్యం తరకరం. అర్బన్ లోకల్ బాడీల్లో నామినేషన్ల ప్రక్రియ శుక్ర-శని-ఆదివారాల్లో నిర్వహించగా మూడు రోజులూ ఉద్రిక్తతల నడుమే కొనసాగింది. నామినేషన్లు వేయనీకుండా అడ్డుకోవడం, పత్రాలను బలవంతంగా లాక్కొని చించివేయడం, నామినేషన్ కేంద్రాలకు రానీకుండా అటకాయింపులు, కిడ్నాప్‌లు, బెదిరింపులు, రాళ్లు రువ్వడం, కర్రలు, కత్తుల వంటి మారణాయుధాలతో దుండగుల స్వైర విహారం చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా ఆటవిక రాజ్యంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. నామినేషన్ల దగ్గరే సుపారీ గ్యాంగ్‌లు తుపాకులతో పోలీసులకు పట్టుబడటం పరాకాష్ట. పుంగనూరులో ప్రతిపక్ష వైసిపి ఎంపి మిథున్‌రెడ్డిపై దాడి, రాయచోటిలో వైసిపి కార్యాలయం ధ్వంసం, కార్లకు నిప్పు, కడప, పులివెందులలో అల్లరి మూకలను చెదరగొట్టేందుకు పోలీ సులు గాలిలో కాల్పులు, లాఠీఛార్జీలు శాంతి భద్రతలను ప్రశ్నిస్తున్నాయి. తిరుపతి, ధర్మవరం, రాజంపేట, కమలాపురం, మైదుకూరు, బద్వేలు, దాచేపల్లి, గురజాల... చాలా చోట్ల అధికారపార్టీ దాష్టీకాలు నడిచాయి. తిరుపతి, కడప, బద్వేలులో వామపక్ష పార్టీ అభ్యర్థుల నామినేషన్లనూ అడ్డుకున్నారు. నామినేషన్ల సందర్భంగా చెలరేగిన హింసాత్మక ఘర్షణలకు కారణం మీరంటే మీరంటూ అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొత్తవేమీ కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగి జగన్ పార్టీని దావుద్ ఇబ్రహీం గ్యాంగ్‌గా, టిడిపిని జగన్ తాలిబాన్లతో పోల్చారు. ఎన్నికల్లో అధికార కూటమి అరాచకాలకు పాల్పడుతోందని, నిలువరించాలని రాష్ట్ర గవర్నర్‌ను, ఎన్నికల కమిషనర్‌ను మాజీ సిఎం జగన్ కలిసి విజ్ఞప్తి చేశారు. రాజ్యం హింసకు పాల్పడుతున్నప్పుడు రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని ప్రతిపక్షాలు కలిసి శాంతి నెలకొల్పాలని అభ్యర్థించవచ్చు. తమ హయాంలో స్థానిక ఎన్నికల్లో పెచ్చరిల్లిన అప్రజాస్వామిక చర్యలను వైసిపి దాటవేయడం సబబు కాదు. వైసిపి జమానాలో స్థానిక ఎన్నికల వేళ ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి గగ్గోలు పెట్టింది. ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలను బాయికాట్ చేసింది. రాష్ట్రపతి పాలన పెట్టాలని, పారామిలటరీని దించాలని కేంద్రాన్ని కోరింది. సేమ్ సీన్ ఇప్పుడు రివర్స్ అయింది. ప్రతిపక్ష టిడిపి ప్రభుత్వ అరాచకాలపై నాడు ప్రతిపక్షంలో ఉండగా టిడిపి ఏ డిమాండ్లయితే చేసిందో ప్రస్తుతం విపక్షంలో ఉన్న వైసిపి వాటినే ఎత్తుకుంది. తాము అధికారంలోకి వస్తే ఎవ్వరినీ వదిలిపెట్టబోమని స్వయంగా జగన్ హెచ్చరించడం ద్వారా తామూ అవే అరాచకాలు కొనసాగిస్తామనడం ఆక్షేపణీయం. కళ్లముందు అరాచకాలు కనబడుతున్నా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిన ఎస్‌ఇసి ఏం చేస్తున్నదనేది సగటు పౌరుడి ప్రశ్న. ఆటంకాలు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్న ఎస్‌ఇసి హెచ్చరికలు మీడియాకే పరిమితమని నామినేషన్ల సందర్భంగా నెలకొన్న హింసతో తెలిసిపోతుంది. పోలీసుల ప్రేక్షకపాత్ర, వాళ్లే అధికార కూటమికి కొమ్ము కాయడం ఆందోళన కలిగిస్తుంది. ఆన్‌లైన్, సిసి కెమెరాల వంటి అధునాతన నిఘా ఉన్నప్పటికీ పోటీ లేకుండా ఎన్నికలు ఏకగ్రీవాలు కావడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. దర్శి, గుత్తిలో ప్రతిపక్ష వైసిపి పోటీలో లేదు. రాయచోటిలో వేరెవ్వరూ నామినేషన్లు వేయనందున ఏకగ్రీవం అయింది. మైదుకూరులో నామినేషన్ పత్రాలు చినిగినందున అక్కడ ఎన్నిక వాయిదా పడింది. పుంగనూరులో తాము పోటీ చేయడంలేదని వైసిపి ప్రకటించింది. నామినేషన్ల పరిశీలన,ఉపసంహరణ నాటికి ఇంకెన్ని ఏకగ్రీవాలవుతాయో తెలీదు. ఇదీ పుర పోరు పరిస్థితి. వరుసనే ఎంపిటిసి, జెడ్‌పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలూ ఉన్నాయి. ఆ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా పూర్తి చేయాల్సిన ఎస్‌ఇసి స్వయం ప్రతిపత్తితో నడుచుకుంటే ప్రజాస్వామ్యానికి అర్థం పరమార్థం.

# రౌడీయిజం చేస్తే అణచివేయండి

**శాంతిభద్రతలతోనే పెట్టుబడులు :** ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని చంద్రబాబు అన్నారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడంలో, నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో, మత కలహాలను అరికట్టడంలో పోలీసులు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని చెప్పారు. భద్రతపై నమ్మకం ఉన్న ప్రాంతాలకే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటై ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అందుకే తాను అధికారంలో ఉన్నప్పుడల్లా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ భద్రతకు భంగం కలిగించే కుట్రలను ఛేదించి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిందని అభినందించారు. పోలీసు విధుల్లో ధైర్యంతోపాటు మానవత్వం కూడా అవసరమని సీఎం సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారని, కొందరు భయంతో, మరికొందరు కన్నీళ్లతో వస్తారని చెప్పారు. వారి సమస్యలను సానుభూతితో విని, గౌరవంగా వ్యవహరించి, సత్వర పరిష్కారం చూపాలని కోరారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిని ఉపేక్షించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీలు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత :** నేరాలకు పాల్పడే పద్ధతులు మారుతున్నందున దర్యాప్తు విధానాల్లోనూ మార్పులు రావాలని చంద్రబాబు అన్నారు. ఒక్క ఫోన్‌కాల్, లింక్, సందేశంతో జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్నవారు సైతం ఈ మోసాలకు బలి అవుతున్నారని అన్నారు. నేరాలను ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, అవి జరగకుండా నివారించడం అత్యుత్తమ పోలిసింగ్ కు నిదర్శనమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను గుర్తించడంతోపాటు, డేటా విశ్లేషణతో వాటి వెనుక ఉన్న వాస్తవాలను వెలికి తీయాలని సూచించారు. డ్రోన్ల వినియోగాన్ని నిఘా సహా వివిధ అవసరాలకు విస్తరించాలని చెప్పారు. ఏఐ లాంటి సాంకేతికతను ఉపయోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ఏపీ పోలీసులే అగ్రగాములనే గుర్తింపు దేశవ్యాప్తంగా రావాలని ఆకాంక్షించారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్య సాధనలో పోలీసుల పాత్ర కీలకమని సీఎం పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ బృందం చేస్తున్న కృషిని అభినందించారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మహిళలకు భద్రత కల్పించ లేకపోతే ప్రయోజనం లేదని అన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే నేరస్థులు భయపడే పరిస్థితి తీసుకురావాలని సూచించారు.

**పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలని చెప్పారు. తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసు అమర వీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పోలీసుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. అమరుల త్యాగాలకు ఘనమైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి వంగల పూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితరులు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. షహీద్ పుస్తక్ టోలీ, అమరులు వారు పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు సంస్మరణ నిధికి సీఎం విరాళం అందించారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ పరికరాలు, ఆక్టోపస్ సహా ఇతర విభాగాల ఆధునిక ఆయుధాల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. నిఘా వ్యవస్థలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

# సుప్రీంకోర్టు తీర్పు మంచి పరిణామం

ప్రెస్ మీట్లో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ "

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కార్పోరేషన్లు, మున్సిపాలిటీల నామినేషన్ల ఉపసంహరణ గడువు ఇవాళ్టితో ముగిసింది. అలాగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ రెండు ఓవర్ ల్యాప్ కావడం గందరగోళానికి దారి తీస్తోంది. ఇది కాకుండా మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా మా అభ్యర్థుల్ని అడ్డుకోవడం, స్క్రూటినీలో అడ్డగోలుగా తిరస్కరించడం, స్క్రూటినీకి మా అభ్యర్థులు రానివ్వకుండా అడ్డుకోవడం చేశారు. అలాగే విత్ డ్రా చేసుకోమనే బెదిరింపులు కూడా కొనసాగాయి. ఆ విధంగా పోలీసుల తప్పుడు కేసులు, వీళ్ల అండతో టీడీపీ నాయకుల బెదిరింపులు కొనసాగాయి. ఈ కారణాల వల్లే మా అభ్యర్థులు కొన్ని చోట్ల విత్ డ్రా చేసుకున్నారు తప్ప డమ్మీగా నిలబడటమో, వైఎస్సార్సీపీ తరఫున నిలబడాలన్న కోరిక వారికి లేకపోవడమూ కాదు. పోలీసులు, అధికారుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల నుంచి నుంచి తప్పించుకునేందుకు, గంజాయి, ఇతర తప్పుడు కేసుల్లో ఇరికిస్తామనే బెదిరింపులు వస్తూనే ఉన్నాయి. ఇవాళ మొదలైన పరిషత్ ఎన్నికల నామినేషన్లలోనూ ఇవన్నీ కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వీటిపై ఫిర్యాదులు చేస్తున్నా ప్రయోజనం ఉండటం లేదు. పోలీసులకు, డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నా ఫలితం లేదని ఎస్ఈసీకి చెప్తే .. ఆయన ఆ ఫిర్యాదుల్ని తిరిగి వారికే పంపడం, అధికారులకు నీతి సూత్రాలు చెప్పడం జరుగుతూనే ఉన్నాయి. ఆచరణలో మాకు పై నుంచి ఒత్తిడి ఉంది, ఏమనుకోకండి, మీరు నామినేషన్లు వేయొద్దని బుజ్జగింపులు, బెదిరింపులు, ఇవేవీ కుదరకపోతే తప్పుడు కేసులు పెడుతున్నారు. వీటిపైనే మేం కింది కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసినా ఫలితం లేక సుప్రీంకోర్టు వరకూ వెళ్లాం.

వీటి మీద సుప్రీంకోర్టు ఒక మంచి తీర్పు ఇచ్చింది. ఇది చాలా సంతోషకరమైన విషయం. మేం ఫిర్యాదు చేసిన మున్సిపాలిటీల్లో నామినేషన్ల తుది జాబితా ఖరారు 25వ తేదీ వరకూ వాయిదా వేయాలని, రేపు సాయంత్రం వరకూ ఫిర్యాదులపై ఓ నిర్ణయం తీసుకోవాలని చెప్పడం, డీజీపీకి సీసీటీవీ కెమెరాలు పెట్టాలని చెప్పడం మంచి పరిణామాలే. ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన అధికారాలు ఉపయోగించి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి చేస్తుందని ఆశిస్తున్నాం. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తో పాటు డీజీపీ కూడా ఇవన్నీ పాటించినట్లు కాంప్లయెన్స్ రిపోర్ట్ 27వ తేదీ కల్లా ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పింది. సీసీటీవీ కెమెరాలు లేవని చెప్తే అదో పెద్ద లోపం అవుతుంది. గతంలో హైకోర్టు, ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా సీసీ కెమెరాలు పెట్టాలని చెప్పాయి. ఇదంతా జరుగుతుండగానే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ పోలీసుల అండతో ఇలాంటి కుట్రల్ని అమలు చేస్తున్నారు. టీడీపీ కన్నుసన్నల్లో నడిచే పోలీసు అధికారులతో, నిష్పాక్షికంగా ఉండాల్సిన ఎన్నికల అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. టీడీపీ చెప్పుచేతల్లో ఉండి వాళ్లు చెప్పినట్లు వింటున్నారు. విజిలెన్స్ కేసుల భయంతోనో, రెడ్ బుక్ వల్ల ఇబ్బందులు వస్తాయనో భయంతోనే, ఈ ప్రభుత్వం వల్ల ప్రయోజనాలు పొందుతున్న వారో ఇలాంటి అధికార దుర్వినియోగం చేస్తున్నారు. 11 జిల్లాల్లో ఇలాంటి 76 దాడులు, నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలు చించేయడం వంటి ఘటనలు జరిగాయి. వైఎస్సార్ జిల్లాలో 22, అన్నమయ్య జిల్లాలో 11, పల్నాడు జిల్లాలో 18, తిరుపతి జిల్లా 11, చిత్తూరు జిల్లా 2, ప్రకాశం జిల్లా 4, కర్నూలు జిల్లా 2, నంద్యాల జిల్లా 2, అనంతపురం జిల్లా 2, సత్యసాయి జిల్లా 1, కాకినాడ జిల్లా ఒకటి కలిపి ఇలాంటి 76 ఘటనలు జరిగాయి. ఇందులో టీడీపీ శ్రేణులు పోలీసుల అండతో దాడులు చేసిన ఘటనలు 11,

పోలీసుల అండతో స్టేషన్లకు తరలింపులు చేసిన ఘటనలు 14, పోలీసుల గృహనిర్బంధ ఘటనలు 12, పోలీసుల అడ్డగింతలు, బెదిరింపులు, ఇతర ఆంక్షలు 14, నామినేషన్ పత్రాలు చించేసిన ఘటనలు 7, నామినేషన పత్రాలు లాక్కొన ఘటనలు 2 ఉన్నాయి. గతంలో చెదురుమదురు ఘటనల మధ్య పోలింగ్ జరిగేది. కానీ ఇప్పుడు నామినేషన్ల నుంచే ఇవన్నీ మొదలుపెట్టేశాడు. ఓటమి భయంతో చంద్రబాబు, ఆయన కుమారుడి దర్శకత్వంలో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. సుప్రీంకోర్టు దృష్టిలో ఉందని తెలిసీ బరితెగించి మరీ ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ తిరిగి సుప్రీంకోర్టు ముందు పెడతాం. ఈ ఘటనలకు కారకులైన అధికారుల్ని బదిలీ చేయాలి, వీఆర్ కు పంపాలని ఎస్ఈసీని ఇప్పటికే కోరాం. ఇప్పుడు సుప్రీంకోర్టు ముందూ ఇదే విజ్ఞప్తిచేస్తాం. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత అయినా ఆయా అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరిస్తారని ఆశిస్తున్నాం.

సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చంద్రబాబు సమీక్ష జరిపి వైఎస్సార్సీపీ కార్యకర్తలు దాడులు చేసి, మేమే కోర్టుకు వెళ్నామని చెప్పుకుంటున్నారు. మేం దాడులు చేస్తున్నట్లు ఎక్కడైనా కనిపిస్తోందా ? గత కొన్ని రోజులుగా ఎవరు దాడులకు దిగుతున్నారో అందరికీ కనిపిస్తూనే ఉంది. ఆధారాలను కూడా సమర్పించాం. నామినేషన్ వేసేందుకు వెళ్లే వాళ్లు ఎక్కడైనా దాడులు చేస్తారా ? ప్రత్యర్థులు నామినేషన్ వేసేందుకు వెళ్తుంటే దాడులు చేస్తారు కానీ నామినేషన్ వేసే వాళ్లు ఎక్కడైనా దాడులు చేసిన ఘటనలు ఉన్నాయా ? పోలీసులే నామినేషన్ కేంద్రాల లోపల వాళ్లు ఉన్నారు, వెళ్లొద్దు అని పోలీసులే చెప్తున్నారు. దాడులు జరిగిన 19 చోట్ల ఎన్నికల ప్రక్రియ నిలుపుదల చేయాలని ఎస్ఈసీ నిర్ణయం తీసుకుంది. ఇది మంచిదే. మరి ఇప్పుడు జరుగుతున్న వాటి పరిస్థితి ఏంటి ? సుప్రీంకోర్టు కదిలిస్తే తప్ప ఎస్ఈసీలో కదలిక రాలేదు. ఎస్ఈసీ స్పందించాల్సి ఉందని సుప్రీంకోర్టు ఇవాళ చెప్పింది. ఇప్పుడు తాజాగా జరిగిన ఘటనల మీద మేం మళ్లీ సుప్రీంకోర్టుకు పోవాలా ? లోపల టీడీపీ వాళ్లు వంద మంది ఉంటారు. లోపలికి వెళ్తే మా అభ్యర్థుల దగ్గర పేపర్లు లాక్కుని చింపేస్తారు. సీసీ కెమెరాలు ఉండవు. ఎస్ఈసీ అనుకుంటే అన్నీ బయటికి వస్తాయి. ఎస్పీలు, కలెక్టర్లు అందరినీ నిలబెట్టి రిపోర్టులు తెప్పించుకునే అధికారం ఎస్ఈసీకి ఉంది. ఎస్ఈసీ ఆ పని చేస్తుందని ఆశిస్తున్నాం.

కడప జడ్పీ దగ్గరే మా పార్టీ ఆఫీసు ఉంటుంది. అక్కడి నుంచి జడ్పీకి వెళ్లేందుకు బయలుదేరగానే పక్కనే ఉన్న ఇరిగేషన్ కాంపౌండ్ నుంచే రాళ్లు విసురుతారు. పోలీసులు వీళ్లకు అండగా ఉంటారు. ఇదీ కడపలో పరిస్థితి. నరసరావుపేటలో లోపల వంద, రెండొందల మంది ఉండి నామినేషన్ పత్రాలు చించేస్తారు. పుంగనూరు, వేలూరు,

సింగరాయకొండ, పెనుగొండ, తొండంగి, మాచర్ల, నరసరావుపేటలో అన్నీ ఇలాంటి ఘటనలే. అభ్యర్థులపై కేసులు పెట్టి వెంటనే తీసుకెళ్లిపోతున్నారు. నాయకుల్ని గృహనిర్బంధాలు చేస్తున్నారు. లేదా మర్డర్ కేసుల్లోనూ, ఇతర కేసుల్లోనో బెదిరించి వేరే ప్రాంతాలకు వెళ్లిపోయేలా చేస్తున్నారు. ఎన్నికలంటే చంద్రబాబు నాయుడు భయపడుతున్నాడు. టీడీపీ వాళ్లు విచ్చలవిడిగా రోడ్లపై కత్తులతో తిరుగుతున్నారు. దాడులకు దిగుతున్నారు. తిరిగి మా వాళ్ల మీదే కేసులు పెడుతున్నారు. సుప్రీంకోర్టు ముందుకు ఇవన్నీ తీసుకెళ్తాం. అంతకంటే ముందే ఎస్ఈసీకి కూడా ఇస్తున్నాం. జరుగుతున్న ఘటనల్ని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్ఈసీ సరి చేస్తుందని, తన అధికారాలు ఉపయోగించి స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహిస్తుందని ఆశిస్తున్నాం. చంద్రబాబు ఆగడాన్ని మేం బయటపెట్టాల్సిన అవసరం లేదు, ఆయనే బయటపడిపోతున్నారు. మాఫియా ముఠాల్లా వ్యవహరిస్తున్న వారు బయట రాష్ట్రాల నుంచి వచ్చిన వారే. బీహార్ నుంచి రోడ్డు పనులకు వచ్చిన వాళ్లకు అదనపు డబ్బులిచ్చి ముఠాల్లా దింపుతున్నారు. లైసెన్సెడ్ రివాల్వర్ ఉన్న సెక్యూరిటీ గార్డులు కాదు అంతర్ రాష్ట్ర నేరస్తులు. వీళ్లు దించిన వాళ్లే అంతర్ రాష్ట్ర నేరస్తులు. ఓ పక్క అధికార బలం, పోలీసుల వస్తాసు, ఇంకో పక్క పక్క రాష్ట్రాల నుంచి తెచ్చిన నేరస్తుల ముఠాల సాయంతో ఇలాంటి హింసాయుత వాతావరణం సృష్టిస్తున్నారు. తిరిగి వైఎస్సార్సీపీ వాళ్లే చేస్తున్నారని ప్రజలకు చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. మా పార్టీ కార్యకర్తలు, నాయకులు సంయమనంతో ఉంటూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోటీ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇది మా బలహీనత కాదు బలం. మేం న్యాయస్థానాల మీద, వ్యవస్థల మీద నమ్మకం పెట్టుకున్నాం. అదే మిమ్మల్ని గెలిపిస్తుందనే నమ్మకంతో ఉన్నామని "సజ్జల ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎరుపెక్కిన ఇంద్రకీలాద్రి

పోటెత్తిన భక్తజన ప్రవాహాన్ని నియంత్రించడంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, నగర పోలీస్ యంత్రాంగం అహర్నిశలు విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నారు. విధుల్లో తీవ్రంగా అలసి సొలసిన సిబ్బందికి దేవస్థానం ఈవో వి.కె. శీనా నాయక్ స్వయంగా బాసటగా నిలుస్తూ, వారికి తగిన సదుపాయాలు కల్పిస్తూ నిరంతరం వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు. సీతమ్మవారి పాదాల నుండి వినాయక ఆలయం వైపు ప్రవాహంలా వస్తున్న భక్తులను, అటు కొండమీద ఓం టర్నింగ్ నుండి చిన్న రాజగోపురం వైపు సాగుతున్న భక్తజనాన్ని నియంత్రించడం సిబ్బందికి అత్యంత కష్టసాధ్యంగా మారినప్పటికీ, దేవస్థానం మరియు పోలీస్ సిబ్బంది వెంటనే సమన్వయంతో స్పందించి పరిస్థితిని వేగంగా అదుపులోకి తీసుకువచ్చారు. అలాగే భక్తుల రద్దీ దృష్ట్యా లడ్డూ ప్రసాదం కౌంటర్ల వద్ద ప్రత్యేక నియంత్రణ చర్యలు చేపట్టి ఎటువంటి తొక్కిసలాట జరగకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్, సభ్యులు శ్రీనివాసరావు నిరంతరం క్యూలైన్లు, ఘాట్ రోడ్డు ప్రాంగణాల్లో విస్తృతంగా పర్యటిస్తూ భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. ఆలయ ఈఈ రమాదేవి, సహాయ కార్యనిర్వహణాధికారులు చంద్రశేఖర్, రమేష్ బాబు, డాక్టర్ కె. గంగాధర్, సుధారాణి, లక్ష్మి ప్రసన్న క్షేత్రస్థాయిలో ఉంటూ అటు పోలీసు విభాగంతో, ఇటు దేవస్థాన సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ అద్భుతమైన టీమ్ వర్క్‌తో దర్శనాలు సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తున్నారు.

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భవానీ ఘాట్‌లో దేవస్థానం షవర్లతో జల్లు స్నానాల ఏర్పాట్లు చేసింది. దేవస్థాన నిధులతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో గత 10 రోజుల్లో రికార్డు స్థాయిలో 31 లక్షల మంచినీటి బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కొండదిగువన ఉన్న అన్నప్రసాద భవనంలో భక్తులందరికీ నిరంతరాయంగా వేడివేడిగా అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది. రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ భక్తులకు విశేష సేవలందిస్తున్నారు.

# సిఫారసు దర్శనాలకు బ్రేక్

ఈ మేరకు ఆలయ ఈవో శీనా నాయక్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసారు. ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నంత వరకు సిఫారసు ఆధారంగా కల్పించే దర్శనాలు పూర్తిగా రద్దు చేయబడ్డాయి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు చేసిన సిఫార్సుల ద్వారా దర్శనంకు అనుమతి లేదని, అయితే, స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ పరిధిలోని వారికి మాత్రమే నిబంధనల ప్రకారం దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు వారి ద్వారా వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆలయయంత్రాంగంతో పూర్తిస్థాయిలో సహకరించాలని ఈవో విజ్ఞప్తి చేసారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేదని, సత్వర దర్శనం అందుబాటులో ఉంటుందని ఈవో పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

అల్పపీడన ద్రోణి ఉత్తరాంధ్ర తీరం వరకు విస్తరించి ఉండటంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్ష ప్రభావం కనిపించనుంది. పోలవరం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, మార్కాపురం జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రైతులు పంటల రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక యంత్రాంగాలు ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సముద్రంలో అలలు ఎగసిపడే అవకాశం ఉన్నందున తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటించాలని సూచించారు. మరోవైపు తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తుండటంతో తీర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రానున్న మూడు రోజుల పాటు తమిళనాడులో భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ద్రోణి ప్రభావంతో చెన్నై నగరంలో కుండపోత వర్షం కురిసింది. మీనంబాకంలో అత్యధికంగా 12 సెంటీమీటర్లు, నుంగంబాకంలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సముద్రం అల్లకల్లోలంగా మారడంతో పాటు ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని విపత్తు నిర్వహణ అధికారులు సూచించారు.

# సూడాన్‌లో డ్రోన్ దాడులు..

మొదటి పేజీ తరువాయి

సూడాన్, దక్షిణ సూడాన్ మధ్య వివాదాస్పద ప్రాంతమైన అబ్యేలోని అమియెట్ మార్కెట్‌పై జరిగిన దాడిలో 153 మంది మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ సమీపంలోని ఇంధన నిల్వ కేంద్రం లక్ష్యంగా దాడి జరిగినట్లు సమాచారం. దాడి అనంతరం మంటలు చెలరేగడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. గాయపడిన వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు స్థానిక వర్గాలు తెలిపాయి. పశ్చిమ కొర్దోఫన్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో మరో 150 మంది మరణించినట్లు సూడాన్ వార్ అబ్జర్వేటరీ పేర్కొంది. అల్-దబాబ్ ప్రాంతంలో వాహనంపై, అల్-ముజ్లాద్ ప్రాంతంలో మార్కెట్‌పై దాడులు జరిగినట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ దాడులకు సూడాన్ సైన్యమే కారణమని దక్షిణ సూడాన్ అధికారులు ఆరోపించారు. దక్షిణ సూడాన్ ప్రభుత్వం ఘటనను ఖండిస్తూ సూడాన్ రాయబారిని పిలిపించింది. 2023 ఏప్రిల్ నుంచి కొనసాగుతున్న అంతర్యుద్ధంతో ఇప్పటికే సంక్షోభంలో ఉన్న సూడాన్‌లో తాజా దాడులు పౌరుల భద్రతపై ఆందోళనలను మరింత పెంచాయి.

# సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలి

మినహా మిగిలిన అన్ని మున్సిపాలిటీస్, కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ యధావిధిగా కొనసాగుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.

**ఎన్నికల ప్రక్రియలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు :** మున్సిపల్ సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్లు సమర్పించే సమయంలో అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాల్సి ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పోలీసు శాఖను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

**ఎన్‌ఓసీ, నో డ్యూ సర్టిఫికెట్లపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టత**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (NOC), నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాలంటూ కొందరు రిటర్నింగ్ అధికారులు (ROs), ఎన్నికల అధికారులు (EOs) నిబంధనలు విధిస్తున్నారని కొన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువచ్చాయి. ఈ అంశంపై స్పష్టతనిస్తూ, అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో తప్పనిసరిగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాలనే నిబంధన ఎన్నికల నియమావళిలో లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా అదనపు నిబంధనలు విధించకుండా, అర్హులైన అభ్యర్థులు నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది.

# నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి : నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జెడ్పీటీసీ నామినేషన్ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని 26 మండలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లను తనిఖీ చేసి, నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా నామినేషన్ కౌంటర్ల వద్ద ఎన్నికల అధికారులు చేపడుతున్న ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.





నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సమాచారం, సూచనలను స్పష్టంగా అందించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ సమయంలో అభ్యర్థుల కు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి కే. శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీహరి తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

గురువారం, అక్టోబర్ 22, 2026



# బందరు కోటలో ఘనంగా దసరా నవరాత్రుల వేడుకలు

### బండి రామకృష్ణకు యాదవ సోదరుల ఘనస్వాగతం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి బందరు కోటలో దసరా నవరాత్రుల చివరి రోజును పురస్కరించుకుని 23వ డివిజన్ ఇంచార్జ్ బచ్చుల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణకు యాదవ సోదరులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా బండి రామకృష్ణ ఉత్సాహంగా కర్రసాము ప్రదర్శనలో పాల్గొనడంతో అక్కడి వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఆయన కర్రసాము ప్రదర్శనను చూసిన జనసేన పార్టీ శ్రేణులు కేరింతలు కొడుతూ హర్షం వ్యక్తం చేశారు. దసరా నవరాత్రుల ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది.యాదవ సోదరులు, జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.



# కానూరు ఎంపీటీసీ అభ్యర్థిగా కాగర భవానీకి మంత్రి కొల్లు రవీంద్ర మద్దతు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం రూరల్ మండలంలోని కానూరు ఎంపీటీసీ అభ్యర్థిగా కాగర భవానీని కూటమి తరపున మంత్రి కొల్లు రవీంద్ర బలపరిచారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమెకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మచిలీపట్నం రూరల్ మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని కాగర భవానీకి అభినందనలు తెలిపారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



### వారి ఆశయాల సాధనే మనందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

### కృష్ణా జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి ప్రజల ధన, మాన, ప్రాణాల పరిరక్షణతో పాటు శాంతి భద్రతల స్థాపన కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, అదనపు ఎస్పీ వి.వి. నాయుడు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

**గౌరవ వందనంతో ప్రారంభం**

పెరేడ్ కమాండర్ ఆర్ఐ పి.వి. అప్పారావు ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. అనంతరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది వివరాలతో కూడిన సంస్మరణ పుస్తకాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్, ఎస్పీ కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు.

**అమరవీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకం**

ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసులు రాత్రింబవళ్లు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వ ర్తిస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమని తెలిపారు.ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. వారికి నిజమైన నివాళి అర్పించాలంటే శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

**అమరవీరుల త్యాగం పోలీస్ శాఖకు శాశ్వత స్ఫూర్తి**

జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీ స్ సిబ్బంది ధైర్యం, కర్తవ్యనిష్ఠ, త్యాగాలను స్మరించుకునే పవిత్ర సందర్భమని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం తమ కుటుం బాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించిన అమరవీరుల సేవలు పోలీస్ శాఖకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని అన్నారు.1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా దళాల దాడిని ఎదుర్కొంటూ ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు.దేశ సరిహద్దులను సైనికులు కాపాడుతుంటే, దేశ అంతర్గత భద్రతను పరిరక్షిస్తూ ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యతను పోలీసులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. నేరస్తులు, అసాంఘిక శక్తులు, తీవ్రవా దుల సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల ప్రాణాలను కాపాడే క్రమంలో అనేక మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. అమరవీరుల కుటుంబాలు ఎదుర్కొంటున్న నష్టాన్ని సమాజం అర్థం చేసుకోవాలని, వారి త్యాగా లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. పోలీస్ శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది ప్రజలకు న్యాయం, భద్రత, నమ్మకం కల్పించేలా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.





**అమరవీరులకు పుష్పాంజలి**

అనంతరం అదనపు ఎస్పీ (అడ్మిన్) దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సిబ్బంది పేర్లను చదివి వినిపించారు. వారి త్యాగాలకు గౌరవ సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజాసే వ కోసం అంకితభావంతో పనిచేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బంది సంకల్పించారు.

**అమరవీరుల కుటుంబాలకు ఎస్పీ భరోసా**

కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఈ ఏడాది కృష్ణా జిల్లా పోలీస్ శాఖలో అమరులైన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, పోలీస్ శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

### నామినేషన్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డి.కె. బాలాజీ అధికారులను ఆదేశించారు. రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు–2026 షెడ్యూల్‌లో భాగంగా బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మోపిదేవి, చల్లపల్లి మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ల స్వీకరణ తీరు, అధికారుల విధుల నిర్వహణను సమీక్షించారు.



**అభ్యర్థులకు సమర్థవంతమైన సేవలందించాలి**

**మోపిదేవి** మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడి హెల్ప్‌డెస్క్ పనితీరును పరిశీలించారు. నామినేషన్ల దాఖలుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సమాచారం, సూచనలు అందించాలని, నామినేషన్ పత్రాల నింపడం, అవసరమైన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనలపై వారి సందేహాలను నివృత్తి చేయాలని సిబ్బందికి సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.అనంతరం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అనుసరిస్తున్న విధానాలను, పత్రాల పరిశీలనకు తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల పేర్లను స్పష్టంగా తెలుగులో, వారి స్వదస్తూరితో నమోదు చేయించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల సంప్రదింపు వివరాలను సేకరించి, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సకాలంలో చేరవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



**ఎన్నికల నిబంధనల అమలులో అప్రమత్తంగా ఉండాలి**

**చల్లపల్లి** మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ, ఎన్నికల మార్గదర్శకాల అమలు తీరుపై అధికారులతో సమీక్షించారు.ఎన్నికల హ్యాండ్‌బుక్‌లో పేర్కొన్న మార్గదర్శకాలు, నిబంధనలు, సూచనలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశ వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని, రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సూచించారు.ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ, ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ ఆదేశించారు.



# వ్యాపార రంగంలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు వేమూరి వెంకటసుబ్బయ్య

### వేమూరి దంపతుల 55వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసి, ఎంతోమందికి ఉపాధి కల్పించడంతో పాటు సేవా భావంతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ వేమూరి వెంకటసుబ్బయ్య అని పలువురు కొనియాడారు.వేమూరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ వేమూరి వెంకటసుబ్బయ్య, శ్రీమతి జగదాంబ దంపతుల 55వ వర్ధంతిని పురస్కరించుకుని మచిలీపట్నంలోని రాజాగారి సెంటర్‌లో ఉన్న వీవీఎస్ గ్రాండ్‌లో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేమూరి దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు వేమూరి రమేష్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు రూ.60 వేల వ్యయంతో షార్క్ నిలయంలోని 60 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పేర్ని కృష్ణమూర్తి నగర్‌లోని మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేశారు. స్థానిక గోశాలలో గోవులకు కూరగాయలు, పండ్లు, పశుగ్రాసం పంపిణీ చేశారు. ఈడేపల్లిలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం అందించారు.





**సమాజానికి తిరిగి అందించినప్పుడే సంపదకు సార్థకత**

ఈ సందర్భంగా వేమూరి సేవా ట్రస్ట్ నిర్వాహకులు వేమూరి రమేష్ మాట్లాడుతూ, స్వర్గీయ వేమూరి వెంకటసుబ్బయ్య గారు గృహలక్ష్మి విలాస్‌ను స్థాపించి ఎంతోమందికి ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. శ్రీమతి జగదాంబ గారు సైతం ఆదర్శప్రాయమైన జీవితం గడిపారని పేర్కొన్నారు. మనిషి చేసిన మంచి పనులే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.డబ్బు సంపా దించడం జీవితంలో ఒక భాగం మాత్రమేనని, సంపాదించిన దానిలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి అందించినప్పుడే ఆ సంపదకు నిజమైన సార్థకత చేకూరుతుందని రమేష్ పేర్కొన్నారు. వేమూరి దంపతుల ఆశయాలను కొనసాగిస్తూ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడం అభినందనీయం**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, స్వర్గీయ వేమూరి వెంకటసుబ్బయ్య భౌతికంగా దూరమై 55 సంవత్సరాలు గడిచినా, నేటికీ ఆయనను స్మరించుకుంటూ ఆయన పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి మేలు చేసే సేవా కార్యక్రమాల ద్వారా మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాటూరి రాజేష్, మాగంటి వెంకట రమణ, శేఖర్, భాస్కర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### జడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా సాధారణ పరిశీలకులు

### నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి: కె.వి.ఎన్. చక్రధర్ బాబు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి : కృష్ణా జిల్లాలో జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా సాధారణ పరిశీలకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు బుధవారం పరిశీలించారు.మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జడ్పీటీసీ నామినేషన్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. జిల్లాలోని 26 మండలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్ల వద్ద అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన నామినేషన్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను నిబంధనలకు అనుగుణంగా స్వీకరించాలని, ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత నిస్తూ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం. నవీన్, సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం. శ్రీహరి తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



## ఏలూరు జనసేనలోకి 150 మంది చేరిక

### 26వ డివిజన్ వంగాయగూడెం,పోలీస్ కాలనీ నుంచి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తల చేరిక



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

నియోజకవర్గంలోని 26వ డివిజన్ వంగాయగూడెం, పోలీస్ కాలనీ ప్రాంతాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు,కార్యకర్తలు సేనాపతి నగేష్ ఆధ్వర్యంలో బుధవారం జనసేన పార్టీలో చేరారు.సుమారు 150 మందికి ఆర్టీసీ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు,ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వీరంకి పండు, రెడ్డి గౌరీశంకర్,సరిది రాజేష్,బోండా రాము నాయుడు,బొత్స మధు జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలూరులో జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం

### ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి ప్రచారం ప్రారంభించిన మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బడేటి చంటి పిలుపునిచ్చారు.ఏలూరు మార్కెట్ యార్డులో నిమ్మకాయల వర్తక సంఘం అధ్యక్షుడు ఉప్పలపాటి చక్రపాణి ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు,వివిధ యూనియన్ల నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా నగర కూటమి మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడుతో కలిసి 2, 3వ డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు అమరావతి అశోక్, నడిపూడి ఈశ్వర్‌రావులను పరిచయం చేశారు.ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని,అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని బడేటి చంటి సూచించారు.మేయర్ అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు నగర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.మేయర్ అభ్యర్థితో పాటు కార్పొరేటర్ అభ్యర్థికి కూడా ఓటు వేయాలని ప్రజలను కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటరత్నం,జనసేన నగర అధ్యక్షుడు వీరంకి పండు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మంచెం మైబాబు, బొద్దాని శ్రీనివాస్, యూనియన్ నాయకులు, హమాలీ కార్మికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైశ్యులకు మంత్రి పార్థసారథి అన్యాయం చేశారన్నది అవాస్తవం

### -టీడీపీకి, వైశ్యులకు మధ్య చిచ్చు పెట్టలేరు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్య సామాజిక వర్గానికి మంత్రి కొలుసు పార్థసారథి అన్యాయం చేశారన్న ప్రచారం అవాస్తవమని నూజివీడు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు మడుపల్లి గోపాల్, ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చలువాది వెంకటరత్నం తెలిపారు. రిజర్వేషన్లు అధికారుల పరిధిలోని అంశమని, మంత్రి తమకు పదవి ఇస్తానని ఎప్పుడూ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం 35 ఏళ్లుగా టీడీపీని నమ్ముకుని కొనసాగుతోందని, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని గోపాల్ పేర్కొన్నారు. మంత్రి చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే వైశ్య వర్గానికి, టీడీపీకి మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. అసత్య ప్రచారాలతో తమ సామాజిక వర్గానికి, పార్టీకి మధ్య దూరం పెంచలేరని స్పష్టం చేశారు. ఈ ప్రకటనలో మడుపల్లి గోపాలకృష్ణ కుమార్, వై. ప్రణీత్, కుందా శ్రీనివాస్, యండూరి నరసింహారావు, పెన్నం ఉదయ్, జూలూరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

### -ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

ఎంపీటీసీ,జెడ్పీటీసీ సహా అన్ని స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు.దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్, జనసేన ఇన్‌చార్జి ఘంటసాల వెంకట లక్ష్మి, జనసేన నాయకులు కొఠారు శ్రీ లక్ష్మి ఆదిశేషు,సహా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన సమన్వయ సమావేశంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం, ఉమ్మడి ప్రచారం,ఎన్నికల వ్యూహాలపై చర్చించారు.టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# ఎంపీటీసీ నామినేషన్లు కోసం ప్రతిష్టమైన ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం

- ప్రశాంత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ జరగాలి.
- జిల్లా ఎస్పీ కె, ప్రతాప్ శివ కిషోర్.

**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా**





ఏలూరు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఎంపీడీవో కార్యాలయాల వద్ద జరుగుతున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాలపై పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం. ఏలూరు జిల్లా వ్యాప్తంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాల వద్ద ఉన్న నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలకు తావులేకుండా అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు అభ్యర్థులు, నాయకులు నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే ఎంపీడీవో కార్యాలయాల వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశాము. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కేంద్రాల చుట్టూ పకడ్బందీ నిఘా ఉంచడం జరిగింది.నామినేషన్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు లోబడి జరిగేలా అధికారులను అప్రమత్తం చేసినారు.నామినేషన్ కేంద్రాల వద్ద అనధికారిక గుంపులు లేదా ఊరేగింపులకు అనుమతి లేదని స్పష్టం చేశాం.నామినేషన్ సెంటర్ వద్ద ఎక్కడైనా చిన్నపాటి ఉద్రిక్తతలు తలెత్తినా, శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అభ్యర్థులు అందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ నామినేషన్లను దాఖలు చేసేలా పూర్తి భరోసా కల్పించాము.రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు మరియు ప్రజలు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించి, పోలీసు శాఖకు సహకరించి నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా పోలీసు అధికారులు విజ్ఞప్తి చేసినారు.

# పెదపాడు మండలంలో అపహాస్యమవుతున్న 'ఎలక్షన్ కోడ్'

- ఎక్కడికక్కడ దర్శనమిస్తున్న రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, బ్యానర్లు
- నిద్రమత్తులో స్థానిక అధికారులు.. బాధ్యత మరిచిన వైనం

**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.**





రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లోకి వచ్చి రోజులు గడుస్తున్నా, పెదపాడు మండలంలో మాత్రం ఆ నిబంధనలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం పూర్తి నిద్రమత్తులో జోగుతుండటంతో, మండలంలో కోడ్ అమలు అపహాస్యపాలవుతోంది. సాధారణంగా ఎన్నికల కోడ్ రాగానే ప్రభుత్వ, రాజకీయ నాయకుల ప్రచార ఆర్భాటాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాల్ రైటింగ్స్‌ను వెంటనే తొలగించాలి. కానీ, పెదపాడు మండలంలో ఎక్కడ చూసినా వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఫ్లెక్సీలు ఇప్పటికీ దర్జాగా దర్శనమిస్తూనే ఉన్నాయి. ప్రధాన రహదారులు, కూడళ్లు, ప్రభుత్వ భవనాల చుట్టూ నాయకుల కటౌట్లు, ఫ్లెక్సీలు గాలిలో ఊగుతున్నా స్థానిక అధికారులకు మాత్రం అవి కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది.

**అధికారుల ఉదాసీనతపై సర్వత్రా విమర్శలు..**

"కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఎన్నికల విధుల్లోని సిబ్బంది కఠినంగా వ్యవహరించాలి, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలుంటాయి" అని ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ, పెదపాడు మండల అధికారుల్లో మాత్రం స్పందన కరవైంది. క్షేత్రస్థాయిలో పర్యటించి కోడ్ అమలును పర్యవేక్షించాల్సిన పంచాయతీ, రెవెన్యూ మరియు పోలీస్ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అధికారుల ఈ మొద్దునిద్ర కారణంగానే అధికార, విపక్ష నాయకులు నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, పెదపాడు మండలంలో కోడ్ అమలును గాలికొదిలేసిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని స్థానికులు, ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

# పాలకొల్లు మండలంలో ఎంపీటీసీలు, సర్పంచ్ ల రిజర్వేషన్లు ఇవే...

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలంలో ఎంపీటీసీలు, సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపీటీసీలు: ఆగరు అన్ రిజర్ జెన్ రల్ , ఆగర్తిపాలెం బీసీ జనరల్, అరట్లకట్ట ఎస్సి ఉమెన్, చింతపరు ఎస్సీ జనరల్, దగ్గులూరు అన్ రిజర్వుఉమెన్, గవరపేట అన్ రిజర్వు ఉమెన్, కాపవరం ఎస్సీ జనరల్, కొత్తపేట బీసీ ఉమెన్, లంకల కోడేరు టు, అన్ రిజర్వ్ ఉమెన్, లంకలకోడేరు 1 అన్ రిజర్వ్ జెన్, ఎస్ సి కాల ఆన్ రిజర్వ జనరల్ సగం చెరువు బీసీ జనరల్, తెల్ల పూడి అన్ రిజర్వు ఉ మెన్, వెలువెల ఎస్సీ ఉమెన్ గా రిజర్వ్ చేయబడ్డాయి.

కాగా జడ్పిటిసి ఎస్సి మహిళ, ఎంపీపీ బీసీ జనరల్ కు కేటాయించి నట్లు ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వర రావు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పిటిసి నామినే షన్ లు ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు సేకరిస్తామని తెలిపారు.

నామినేషన్ పరిశీలన 24వ తేదీ, అభ్యంతరాల స్వీకరణ 25వ తేదీ, అభ్యంతరాల పరిష్కారం 26వ తేదీ, నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన 27వ తేదీ, పోలింగ్ తేదీ నవంబర్ మూడో తేదీ ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని తెలిపారు. అవసరమైతే నవంబర్ 4వ తేదీ రీ పోలింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ఫలితాలు విడుదల ఐదవ తేదీ జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరించారు.

**పాలకొల్లు మండలంలో సర్పంచుల రిజర్వేషన్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలంలో సర్పంచ్ రిజర్వేషన్లు వివరాలు ఇలా ఉన్నాయి. అగర్రు అన్ రిజర్వుడ్ జెనరల్, ఆగర్తి పాలెం అన్ రిజర్వ్ జనరల్, ఆరట్లకట్ట అన్ రిజర్వ్ ఉమెన్, బల్లిపాడు ఎస్సీ జనరల్, చంద్రపర్రు ఎస్సీ ఉమెన్, చింతపర్రు బీసీ ఉమెన్, దగ్గులూరు అండ్ రిజర్వ్ జనరల్, దిగమర్రు బిసి ఉమెన్, గవరపేట అన్ రిజర్వ్ ఉమెన్, గోరింటాడ ఎస్సీ జనరల్, కాపవరం బీసీ జనరల్, కొత్తపేట ఎస్సీ జనరల్, లంకలకోడేరు అన్ రిజర్వుడ్ జనరల్, పాలమూరు అన్ రిజర్వుడ్ ఉమెన్, పెదమామిడిపల్లి బీసీ జనరల్, సగం చెరువు అన్ రిజర్వ్ జనరల్, శివదేవుని చిక్కాల అండ్ రిజర్వ్ ఉమెన్, తిల్లపూడిఅన్ రిజర్వుడ ఉమెన్, వడ్ల వాని పాలెం బీసీ జనరల్, వాలమరు అన్ రిజర్వుడ్ ఉమెన్, వెలివెల ఎస్సీ ఉమెన్, వెంకటాపురం ఎస్సీ ఉమెన్ కురిజర్వేషన్లుకేటాయించబడినట్టు ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు తెలిపారు.

# వైసీపీకి భారీ షాక్.. టీడీపీలోకి పెనుమత్స రామరాజు

- 50 కుటుంబాలతో కలిసి వైసీపీకి రాజీనామా..
- మంత్రి నిమ్మల సమక్షంలో టీడీపీలో చేరిక
- చింతపర్రులో కూటమికి మరింత బలం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**





స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామానికి చెందిన పెనుమత్స రామరాజు , మరో 50 కుటుంబాలతో కలిసి వైసిపి కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. చింతపర్రులో రామరాజు నివాసం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రామరాజు దంపతులను సాలువ కప్పి మంత్రి సత్కరించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు తెలిపారు. ముఖ్యంగా పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మంత్రి నిమ్మల రామానాయుడు చేస్తున్న కృషి, ఆయన పనితీరు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి మంత్రి చేస్తున్న ప్రయత్నాలను గుర్తించి టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

చింతపర్రు గ్రామంలో రాజకీయంగా మంచి పట్టున్న నాయకుడిగా గుర్తింపు పొందిన పెనుమత్స రామరాజు తన అనుచరులు, 50 కుటుంబాలతో కలిసి టీడీపీలో చేరడం స్థానికంగా రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ పరిణామం గ్రామంలో కూటమి బలోపేతానికి దోహదపడుతుందని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, గౌరవం కల్పిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారంతా ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షుడు పాముల రజనీ కుమార్, రామరాజు, కూటమి నాయకులు పెనుమత్స సాయి రాజు, అంగర చిన్న, సవరపు వెంకటేశ్వరరావు, వీరమల్లు శ్రీను, పెనుమత్స శ్రీదేవి, తౌంట సుబ్రహ్మణ్యం, అల్లం బుజ్జి, మల్లికార్జునుడు, మద్యం శెట్టి శివ, తేజ, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు, పార్టీలో చేరిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాదేపల్లిలో కూటమి అభ్యర్థుల భారీ ర్యాలీ

- ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు..
- అఖండ మెజారిటీతో గెలిపిస్తాం:కూటమి నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**





దెందులూరు నియోజకవర్గం,ఏలూరు మండలం మాదేపల్లి, జాలిపూడి గ్రామలలో ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులు భారీ ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు దాఖలు చేశారు.జనసేన పార్టీ బలపరిచిన కూటమి ఉమ్మడి అభ్యర్థి నంద్యాల నాగేంద్ర బాబు (ఎంపీటీసీ-1),తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆకునూరి దుర్గాప్రసాద్ (ఎంపీటీసీ-2),జాలిపూడి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి రామినేని యశోద తమ మద్దతుదారులతో కలిసి ఏలూరు మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,గ్రామ పెద్దలు, అభిమానులు,జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భారీ ర్యాలీతో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో మాదేపల్లిలో ఎన్నికల సందడి నెలకొంది.లంక గ్రామాల్లోనూ కూటమి విజయమే లక్ష్యందెందులూరు నియోజకవర్గ పరిధిలోని మాదేపల్లి, జాలిపూడి గ్రామపంచాయతీలతో పాటు లంక గ్రామాల్లో ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించి,ఆ విజయాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు బహుమతిగా అందిస్తామని కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు,జాలిపూడి సహకార సంఘం అధ్యక్షుడు మోటేపల్లి పవన్ హరిచంద్ర కుమార్,నీటి సంఘం అధ్యక్షుడు చింతపల్లి సల్మాన్ రాజు మాట్లాడుతూ.. లంక గ్రామాల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తారని తెలిపారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాదేపల్లి జనసేన గౌరవ అధ్యక్షుడు కోసూరు సుబ్బారావు,జాలిపూడి టిడిపి నాయకులు నందిగామ రమేష్, రామినేని రవికుమార్,మాజీ ఎంపీటీసీ దాలి నాయుడు, తాడిశెట్టి రామకృష్ణ, మాగంటి బన్ను నవీన్ పంపుల శీను కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దెందులూరు మండలంలో 19 ఎంపీటీసీ స్థానాలకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

కొండలరావుపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అధ్యక్షతన మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దెందులూరు మండలంలోని 19 ఎంపీటీసీ స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన అబ్బయ్య చౌదరి, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరూ ఐక్యంగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించి, ఆ విజయాన్ని పార్టీ నాయకత్వానికి కానుకగా అందించాలని ఆకాంక్షించారు.

## హోరా హోరీగా ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ క్వాలిఫైడ్ పోటీలు
### ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు ఫైనల్ కు చేరిక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

స్థానిక కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న సిహెచ్ బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆలిండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ క్వాలిఫైడ్ పోటీలు బుధవారం హోరా హోరీగా సాగాయి. 45, 55, 65, 70 ప్లస్ లో పాల్గొన్న సింగిల్స్ విభాగంలో ఎన్ని మంది ఫైనల్స్కు చేరినట్లు, డబుల్స్ విభాగంలో 16 మంది టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో గురువారం ఫైనల్స్ మ్యాచ్లు ఆడనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భూన్ రాజు తెలిపారు. ఫైనల్స్ కు అర్హత సాధించిన విజేతలు వివరాలు తెలిపారు.

## ఆగిరిపల్లి మండలంలో నాలుగు నామినేషన్లు దాఖలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల పరిషత్ ఎన్నికలకు సంబంధించి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఈ.బి. విలియమ్స్ తెలిపారు. ఆగిరిపల్లి గ్రామంలోని రెండో సెగ్మెంట్‌కు టీడీపీ అభ్యర్థిగా రాణి మేకల వెంకట నరసమ్మ నామినేషన్ దాఖలు చేయగా, డమ్మీ అభ్యర్థిగా నక్కనబోయిన లక్ష్మీ తిరుపతమ్మ నామినేషన్ వేశారు. అలాగే మండలంలోని చొప్పరమెట్ల గ్రామానికి టీడీపీ అభ్యర్థిగా నిమ్మకూరు కృష్ణకుమారి నామినేషన్ దాఖలు చేయగా, డమ్మీ అభ్యర్థిగా నగుళ్ల రాధారాణి నామినేషన్ సమర్పించినట్లు విలియమ్స్ వెల్లడించారు.

## వేలేరుపాడులో మొదటిరోజు నాలుగు నామినేషన్లు.



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.

వేలేరుపాడులో మొదటి రోజైన బుధవారం నాలుగు ఎంపీటీసీలకు నామినేషన్లు దాఖలు అయ్యాయి. తాటుకూరుగోమ్ము ఎంపీటీసీ స్థానానికి వైసీపీ నుంచి బాడిస వెంకమ్మ, భూదేవిపేట ఎంపీటీసీ స్థానానికి కట్టే ఉదయ్ కిరణ్, రేపాక గుమ్ము ఎంపీటీసీకి గుజ్జ రామలక్ష్మి నామినేషన్లు దాఖలు చేయగా, మేడేపల్లి ఎంపీటీసీ స్థానానికి సిపిఐ ఎంఎల్ ప్రజాపందా కి చెందిన చిచ్చోడి జ్యోతి నామినేషన్లను వేయడం జరిగింది.

# ప్రశాంతంగా మొదలైన నామినేషన్ల స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

బుట్టాయగూడెం మండల ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల ఘట్టంలో మొదటి అడుగుగా నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా ప్రారంభమైంది. స్థానిక మండల పరిధిలో పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏవి. సుబ్బరాయన, ఎంపీడీవో కె.జ్యోతి, తహసిల్దార్ ప్రమెద్వర బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ క్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులుగా ఐదుగురు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా ముగ్గురు



వైసిపి అభ్యర్థిగా ఒక్కరు మొత్తం తొమ్మిది మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. రాజానగరం ఎంపీటీసీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా కొవ్వాసి వరలక్ష్మి, అంతర్వేది గూడెం ఎంపీటీసీ స్థానానికి టిడిపి అభ్యర్థిగా కొమరం మల్లేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా కొవ్వాసి పార్వతి, పులి రాముడు గూడెం ఎంపీటీసీ స్థానానికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులుగా బన్నే పూర్ణిమ, కనుముల గంగారత్నం, దొరమామిడి ఎంపీటీసీ స్థానానికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థిగా బుద్ధుల అరుణ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొమరం సీత, దొర మామిడి -1 తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొమరం రజని, అలివేరి ఎంపిటిసి స్థానానికి సిపిఐ (ఎంఎల్) పార్టీ అభ్యర్థిగా కారం లక్ష్మి నామినేషన్లను అధికారులకు సమర్పించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద స్థానిక ఎస్సై పి.చెన్నారావు తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ప్రక్కిలంక సర్పంచ్ రేసులో డా.జొన్నకూటి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని 11 పంచాయితీల లో ఒకటైన ప్రక్కిలంక పంచాయితీ లో అప్పుడే ఎన్నికల వేడి రాజుకుంది. ఒక ప్రక్క రాజకీయ పార్టీ లు ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల ఏర్పాటుల్లో తలమునకలై ఉండగా ప్రక్కిలంక పంచాయితీ ఇందుకు భిన్నంగా సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టడం విశేషం.

ప్రక్కిలంక పంచాయితీ ఈ దఫా ఎస్ సి జనరల్ కి కేటాయించారు. పంచాయితీ పరిధి లోని పైడిమెట్ట గ్రామానికి చెందిన విద్యావేత్త, మానవతా వాది డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. వీరి తండ్రి జొన్నకూటి ప్రసాదరావు ప్రక్కిలంక పైడిమెట్ట గ్రామాల్లో పోస్ట్ మాన్ గా 36 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. ప్రమోద్ కుమార్ గత 21 సంవత్సరాలుగా తాళ్లపూడి లో ప్రవేట్ గా ఒక విద్యా సంస్థను నిర్వహిస్తూ ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత నైతిక విలువలతో వందల మందిని



విద్యావంతులుగా తీర్చి దిద్దుతూ, పదుల సంఖ్యలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ మెరుగైన సమాజం కోసం తన వంతు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా కవిగా, రచయిత గా, పుస్తక ప్రచురణ కర్త గా, జర్నలిస్ట్ గా, ఉపాధ్యాయునిగా బహుముఖ పాత్రలను పోషిస్తూ నేడు ప్రజా సేవకు రాజకీయ వేదిక ను సిద్ధం చేసుకుంటూ ప్రక్కిలంక ఎస్ సి రిజర్వ్ స్థానం నుండి సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు.

ప్రక్కిలంక పైడిమెట్ట గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వస్తూ, గ్రామ అభివృద్ధి తన అజెండా గా మార్చుకుని ఎన్నికల రణ రంగంలో దిగారు. గ్రామంలో ప్రతి ఇంటి గడపను తట్టి వారి సమస్యలను సానుకూలంగా వింటూ సమస్య పరిష్కారానికి భరోసా కల్పిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. విద్యార్థుల భవిత పై దృష్టి సారిస్తూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ల బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. యువతకు శారీరక వ్యాయామం అవసరత మరియు క్రీడల్లో మన యువకులు రాణించాలానే అభిలాషతో రెండు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకై కృషి చేస్తున్నట్లు తెలియచేస్తున్నారు . యువతను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దాలనే ప్రయత్నంలో రెండు గ్రామాల్లో దాతల సహకారం తో గ్రంథాలయాల ఏర్పాటు, రెండు గ్రామాలలో మురుగు నీటి పారుదల , తాగు నీటి ఏర్పాటుకు చర్యలు, ప్రతి వీధిలో గోదావరి మంచి నీటి టాప్ ఏర్పాటు వంటి హామీలతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

# వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన నాయకులు

### గంగవరం గ్రామానికి చెందిన సైపురెడ్డి బాబ్జి, ఆది శ్రీనుకు పసుపు కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా

ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం గంగవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైపురెడ్డి బాబ్జి, ఆది శ్రీను వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రత్తిపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో



పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు.

## ఎన్నికల వేళ... పార్టీల్లో చేరికలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తాళ్లపూడి మండలంలో రాజకీయ చేరికలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తాళ్లపూడికి చెందిన పలువురు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ సీనియర్ నాయకుడు నామన పరమేష్, మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధా దుర్గారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువకులకు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కొత్తపేట నియోజకవర్గంలో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థుల ఖరారు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు జడ్పీటీసీ అభ్యర్థులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. కొత్తపేట మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా వానపల్లి గ్రామానికి చెందిన బందారు సత్తిరాజు (రాజా), ఆత్రేయపురం మండలం అభ్యర్థిగా ర్యాలి గ్రామానికి చెందిన కప్పల శ్రీధర్, రావులపాలెం మండలం అభ్యర్థిగా ఊబలంక గ్రామానికి చెందిన మల్లిడి లావణ్యలను



ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థులను చిర్ల జగ్గిరెడ్డి అభినందించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులందరూ అభ్యర్థులకు అండగా నిలిచి, క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు కూడగట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# కూటమి అభ్యర్థుల గెలుపునకు టీడీపీ శ్రేణులు కృషి చేయాలి

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. కూటమి నిర్ణయాన్ని ధిక్కరించి రెబల్స్‌గా పోటీలో కొనసాగితే, ఎంతటి సీనియర్లైనా పార్టీ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం టీడీపీ తరఫున పోటీ చేస్తున్న 40 మంది కార్పొరేటర్ అభ్యర్థులకు బడేటి చంటి బి-ఫారాలను



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు కార్పొరేషన్‌లోని 62 డివిజన్లలో పొత్తు ధర్మంలో భాగంగా టీడీపీకి 40, జనసేనకు 18,బీజేపీకి 4 స్థానాలు కేటాయించినట్లు తెలిపారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించి ముందుకు రావాలని రెబల్ అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు,జిల్లా టీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, టీడీపీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్ పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు నిత్యావసర సరకుల పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణానికి చెందిన పేద కార్మికుడు చర్మాని సూర్యనారాయణ ఇటీవల మోటార్ సైకిల్ ప్రమాదానికి గురై ఇంటికే పరిమితం కావడం తో ఆ కుటుంబానికి అదే విధంగా వెన్నెముక వ్యాధితో బాధపడుతున్న పట్టణం లోని రెల్లి వీధికి చెందిన ధనాల ప్రకాష్ కుటుంబానికి 8 వేల రూపాయల విలువైన నిత్యావసర సరుకులను వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు సభ్యులతో కలిసి బుధవారం కొత్త కుళాయి చెరువు వద్ద అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సోమంచి శ్రీనివాసశాస్త్రి, నేలపాటి రమేష్, గుగ్గిలపు ముత్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ నామినేషన్ల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు
### -ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: డీఎస్పీ ప్రసాదు






ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాల యాన్ని నూజివీడు డీఎస్పీ ప్రసాదు పరిశీలించి పోలీసు అధికారులకు తగిన సూచనలు చేశారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాదు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసులు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులకు తావివ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయానికి వంద మీటర్ల దూరంలోనే నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులు, వారికి మద్దతుగా వచ్చిన వారిని నియంత్రించి, నామినేషన్ వేయనున్న అభ్యర్థితో పాటు ప్రతిపాదకులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతించారు. ఆగిరిపల్లి ఎస్సై వి. సురేష్ మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా తన సిబ్బందితో కలిసి కార్యాలయం వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.

## మాధవరం ఎంపీటీసీ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా సోడే బాలరాజు నామినేషన్
### సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో బరిలోకి సీపీఎం అభ్యర్థి
### గిరిజనులు, నిర్వాసితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: పార్టీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు

మాధవరం ఎంపీటీసీ స్థానానికి సీపీఎం అభ్యర్థిగా సోడే బాలరాజు బుధవారం తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సీపీఐ, కాంగ్రెస్ పార్టీల మద్దతుతో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. మాధవరం ప్రాంతంలో గిరిజనులు, నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలవడమే లక్ష్యంగా సోడే బాలరాజు ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పన, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, సీపీఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, కాంగ్రెస్ నాయకులు వడ్డే రఘు, వర్స నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు షేక్ మహబూబ్ పాషా, షేక్ ఖాసిం, షేక్ వలి పాషా, సరియం హరినాథ్, సీపీఐ నాయకులు కురాకుల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
### నామినేషన్లు దాఖలు చేసిన ఎనిమిది మంది అభ్యర్థులు

ప్రజా భూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఎంపీటీసీ పదవుల పోటీ కోసం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై ఉంది. మండలం లో ఎంపీటీసీ కి ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లను రిటర్నింగ్ అధికారి, ఏ డి ఏ మురళీకృష్ణకు అభ్యర్థులు నామినేషన్ లు బుధవారం అందజేశారు. నామినేషన్ దాఖలు చేసిన వారిలో చందపరుకు చెందిన



విల్లూరి రత్నరాజు( వైఎస్ఆర్సిపి), విప్పర్తి గ్రేస్ కుమారి, తెల్లపూడి, (వైఎస్ఆర్సిపి), ర్యాలీ వెంకటసుబ్బారావు, ఎస్ చిక్కాల (వైఎస్ఆర్సిపి), అడిదె లసుధాకర్ ఆగరు( వైఎస్ఆర్సిపి), ఆకుల సోమ సురేష్ లంకల కోడేరు వన్( టిడిపి), గన్నోతి పెద్దిరాజు లంకలకోడేరు వన్( టిడిపి), సాయి లక్ష్మి ఎవన తెల్ల పూడి( జనసేన), వడ్లపాటి సరోజినీ తెలపూడి( వైఎస్ఆర్సిపి) ఉన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వై డి కిషోర్ పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

గురువారం 22 అక్టోబరు 2026

## యల్లనూరు పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ జగదీష్ ..



ప్రజా భూమి యల్లనూరు

స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ జగదీష్ అనంతపురం రూరల్ ఏఎస్పి అశ్విన్ మణిదీప్ మంగళవారం సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో స్థానిక పోలీస్ స్టేషన్ చేరుకొని పలు రికార్డులను పరిశీలించిన అనంతరం సిఐ వంశీకృష్ణ ,ఎస్ఐ రామాంజనేయ రెడ్డి, పుట్లూరు ఎస్ఐ సురేంద్ర బాబు లతో సమావేశమై మండలంలో ఫ్యాక్షన్, లేదా గొడవలు జరిగే గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా చూడాలని పోలీసులను ఆదేశించారు అంతే కాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల నిఘా ఉంటుందని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నంద్యాల మునిసిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థిగా డాక్టర్ బాబన్ ... బీ-ఫామ్ అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



ప్రజాభూమి ప్రతినిధి, నంద్యాల

నంద్యాల మునిసిపల్ చైర్మన్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున అధికారిక అభ్యర్థిగా డాక్టర్ బాబన్ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ డాక్టర్ బాబన్ కు అధికారికంగా 'బీ–ఫామ్' అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే డాక్టర్ బాబన్ అభ్యర్థిత్వాన్ని కూటమి పెద్దలు ఆమోదించారని తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి సమన్వయంతో పనిచేసి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి డాక్టర్ బాబన్ ఘన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమపై నమ్మకంతో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు కూటమి నేతలకు డాక్టర్ బాబన్ కృతజ్ఞతలు తెలియజేశారు. నంద్యాల పట్టణ సమగ్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కొట్టాల శివనాగిరెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి మరియు స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ బాబన్కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## నగరంలోని 58వ డివిజన్లో కూటమి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం ఎంపీ అంబిక



ప్రజా భూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని 58వ డివిజన్లో కూటమి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీమతి దలవాయి రామదేవి, కూటమి మేయర్ అభ్యర్థి కోట్ల ఆజేష్ బాబు, 58వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి దలవాయి నాగరత్నతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొని ప్రజలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థితో పాటు 58వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి, హాస్పిటల్ కమిటీ సభ్యులు శ్రీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని 55వ డివిజన్, 3వ రోడ్డులో డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని 55వ డివిజన్, 3వ రోడ్డులో డివిజన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో బుధవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని, కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర మేయర్ అభ్యర్థి కోట్ల అజేష్ బాబు, 55వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఎం.పీ. ఈశ్వర్ ప్రసాద్ తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకుంటూ, నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర సెల్ కన్వీనర్ కన్నంపల్లి చిరంజీవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దిద్దుకుంట వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఓలేటి రత్నమయ్య, అయ్యన్న, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, శ్రీనాథ్, టీడీపీ ముఖ్య నాయకులు కమలాకర్ గౌడ్, వినయ్, దుర్గ, బాబా, గడ్డం మహేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుందాం... విధుల్లో పునరంకితమవుదాం

## అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు





ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ ఐజిపి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి ప్రసంగం విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నాం. దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. ప్రతి మనిషి తను పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ప్రతి కదలికలో అతనిని కాపాడుటకు పోలీసులు చేయు కృషి, త్యాగం స్పష్టంగా కనబడుతుంది. ఏ దేశమైనా, రాష్ట్రమైన ప్రశాంతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. అభివృద్ధి జరగాలంటే సమాజం ప్రశాంతంగా ఉండాలి. చట్టవ్యతిరేక, అసాంఘిక, అరాచక శక్తులు నుండి మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే తపనిసరిగా పోలీసులకు సహకరించాలి. మన జిల్లాలో కూడా వివిధ కారణాలతో చనిపోయిన 12 మందిలో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు ఉన్నారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నాను. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు దైర్యంగా ముందుకు సాగాలని కోరుతున్నాము. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదాం... జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రసంగం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసు శాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తీ చేశాం. సమాజం కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు చేస్తున్న పోలీసు కుటుంబాల శ్రేయస్సు ముఖ్యం. కారుణ్య నియమకాలు, ఇతర బెన్ఫిట్స్ ...ఇలా ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తాం.. అనంతపురం రేంజ్ ఐజిపి, జిల్లా ఎస్పీలు, ప్రముఖులు, అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైన దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి 154 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రంలో ఒకరు ఉన్నారు. జిల్లాలో కూడా అనారోగ్యం, సహజ మరణం, తదితర కారణాలతో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు చనిపోయారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పించారు. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు దైర్యంగా ముందుకు సాగాలని కోరారు. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదామని ఐజిపి, ఎస్పీలు పిలుపునిచ్చారు. పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది... అధైర్యపడకండి. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి... మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని ఐ.జి.పి, ఎస్పీలు పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా.... ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకు రావాలని ఐజిపి, ఎస్పీలు తెలియజేశారు. అనంతరం...గత ఏడాది సహజ మరణం పొందిన 10 మంది పోలీసు కుటుంబాలకు హోంగార్డుల కుటుంబాలకు, విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు కలిపి మొత్తం రూ 1.50 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయేష్ కుమార్, అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం (పరిపాలన), ఇలియాస్ బాషా (ఏ.ఆర్ ), అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశ్విన్ మణిదీప్, అనంతపురం డీఎస్పీ పి.కరుణాకరరావు, డిపిఓ ఏ.ఓ రవిరాం నాయక్, సి.ఐ లు క్రాంతి కుమార్, వలీ బాషా, మురళీకృష్ణ, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్ , ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, జిల్లి పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్, డిపిఓ బి సూపరింటెండెంట్ ప్రసాద్, పోలీసు అమరవీరుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

# 'రాయలసీమ సాహితీరత్నం విద్వాన్ విశ్వం"



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రముఖ కవి, రచయిత, గొప్ప పాత్రికేయుడు స్వాతంత్ర సమరయోధుడు అయిన విద్వాన్ విశ్వం రాయలసీమ సాహితీ రత్నం అని వక్తలు కొనియాడారు. విద్వాన్ విశ్వం 111వ జయంతి సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని విశాలాంధ్ర బుక్ హౌస్ లో బుధవారం విద్వాన్ విశ్వం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్వాన్ విశ్వం చిత్రపటానికి పుష్ప మాలాలంకరణ తో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన తరిమెల అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్వాన్ విశ్వం జీవితం సాహిత్యం అలాగే తరిమెల నాగిరెడ్డి జీవితం సాహిత్యం నాకు స్ఫూర్తివంతంగా నిలుస్తుంది అన్నారు. ఆ గ్రామంలో జన్మించిన వ్యక్తిగా గర్వపడుతున్నానని తెలియజేశారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు, తులనాత్మక సాహిత్య శాఖలో అకడమిక్ కన్సల్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ నానీల నాగేంద్ర మాట్లాడుతూ, విద్వాన్ విశ్వం జీవితం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని గొప్ప పాత్రికేయుడిగా ఆంధ్రభూమి పత్రికను నడిపి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చిన మహనీయుడని, పెన్నేటి పాట ద్వారా మన అనంతపురం జిల్లా ప్రజల జీవితాన్ని రైతుల జీవితాన్ని తెలుగు సాహిత్య లోకానికి పరిచయం చేసిన మహోన్నత సాహిత్య శిఖరం విద్వాన్ విశ్వం అని కొనియాడారు. తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి ప్రసంగిస్తూ, నేటితరం వారికి విద్వాన్ విశ్వం జీవితాన్ని సాహిత్యాన్ని పరిచయం చేయాలనే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నానని, మనందరం గుర్తుంచుకోవాల్సిన మహోన్నత వ్యక్తి విద్వాన్ విశ్వం అని కొనియాడారు. విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం కన్వీనర్ రాజమోహన్ మాట్లాడుతూ, విద్వాన్ విశ్వం కేంద్రం ద్వారా అనేక సాహితీ కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థులలో సాహితీ చైతన్యానికి తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. విద్వాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం సభ్యుడు ప్రజ్ఞా సురేష్ మాట్లాడుతూ, గూల్యపాలెం హంపన్న ధైర్యసాహసాలను కొనియాడుతూ రాయబడిన కావ్యం "ఒకనాడు" తెలుపు నలుపు శీర్షికలతో సాహితీ క్షేత్రంలో కొనియాడబడ్డ రచయిత అన్నారు. డాక్టర్ పి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ," విరికన్నె" "రాతలు గీతలు" " యుద్ధం మాకొద్దు" " నాగానందం " వంటి గొప్ప రచనలు చేసిన విద్వాన్ విశ్వం అనంతరం జిల్లాకు చెందిన సాహితీ వజ్రం అని కొనియాడారు. డాక్టర్ అంకె రామలింగమయ్య తన స్వీయ గేయాన్ని మధురంగా ఆలపించారు. కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహిత్య సేవ సంస్థ అధ్యక్షుడు టీవీ రెడ్డి, మానవత సంస్థల కన్వీనర్ తరిమెల అమరనాథ్ రెడ్డి, డాక్టర్ నానీల నాగేంద్ర, ప్రజ్ఞ సురేష్, రాజమోహన్, డాక్టర్ జూటూరు షరీఫ్, షేక్ రియాజుద్దీన్ అహ్మద్, డాక్టర్ అంకె రామలింగమయ్య, డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ కల్లూరు ఆనందరావు, కే ఎల్ ఎన్ ప్రసాద్, సత్యం, విజయ భాస్కర్ రెడ్డి, మస్తానయ్య, విశాలాంధ్ర బుక్ హౌస్ పాటిల్ హరీష్, చెట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ మేయర్ అభ్యర్థి రమేష్ విజయానికి కృషి చేద్దాం..సిపిఐ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీ రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అనంతపురం సిపిఐ నేతలు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ, ఎఐటియుసి నాయకులు రమేష్ ను కలిసి ఆయనకు విజయాభినందనలు తెలిపారు. మేయర్ అభ్యర్థి సి రమేష్ కలిసిన వారు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, సిపిఐ నాయకులు నాగేష్ తదితరులు ఉన్నారు. మేయర్ అభ్యర్థిగా సి రమేష్ ను పార్టీ అధిష్టానం ఎంపిక చేయడంతో వైఎస్సార్సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మేయర్ పదవికి ఈసారి ప్రత్యక్ష ఎన్నిక జరగనుండడం వల్ల ప్రజల మద్దతు కీలకమవుతుందని నేతలు అభిప్రాయపడ్డారు. రమేష్ పార్టీకి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ విశేష సేవలు అందించారని, అనంతపురం నగర అభివృద్ధికి అవసరమైన అంశాలపై దృష్టి సారిస్తారని సిపిఐ నేతలు నమ్మకం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ అభ్యర్థికి మద్దతుగా కార్మిక వర్గాలు, ప్రజలందరినీ ఏకమవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి సి రమేష్ మాట్లాడుతూ.. తనపై ప్రజలు, పార్టీ నేతలు, వివిధ వర్గాల నేతలు చూపుతున్న నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం నగర ప్రజల సమస్యల పరిష్కారానికి, సమగ్ర అభివృద్ధికి తాను అంకితమవుతానని ఆయన హామీ ఇచ్చారు.

## రాప్తాడులో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ - జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

### - : ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలి..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జెడ్పిటిసి / ఎంపిటిసి ఎన్నికలు - 2026 కు సంబంధించి




రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకటన, నోటీస్ బోర్డు ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సమస్యలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమయానికి ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను ఎప్పటికప్పుడు నమోదు చేయించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి భద్రత సమస్యలు రాకుండా చూడాలన్నారు. నామినేషన్ల చివరి రోజు చివరి సమయంలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఆర్ఓ, పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎడిఏ మరియు ఎన్నికల అధికారి రవి, తహసీల్దార్ చెన్నెకేశవులు, ఎన్నికల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## హిందూపురంలో టీడీపీకి రెండు ఏకగ్రీవాలు

### -7, 11వ వార్డుల్లో ప్రత్యర్థులు వెనక్కి

### -నామినేషన్ల ఉపసంహరణతో ఇద్దరు టీడీపీ అభ్యర్థులకు లైన్ క్లియర్




ప్రజాశక్తి--హిందూపురం

హిందూపురం పురపాలక ఎన్నికల రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ రెండు వార్డులను ఏకగ్రీవంగా దక్కించుకుంది. 52 వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగా ఏడవ, 11వ వార్డుల్లో ప్రత్యర్థి అభ్యర్థులు పోటీ నుంచి



తప్పుకోవడంతో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మున్సిపల్ ఎన్నికల బరిలో టీడీపీకి రెండు స్థానాలు పోటీ లేకుండానే ఖరారయ్యాయి. బుధవారం ఎంజీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం ఎన్నికల అధికారులు ఈ విషయాన్ని ప్రకటించి, అభ్యర్థులకు డిక్లరేషన్లు అందజేశారు. 11వ వార్డులో టీడీపీ తరపున షేక్ నజియా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున షేక్ షాహిన్, స్వతంత్ర అభ్యర్థిగా నఫీసా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలనలో షేక్ షాహిన్ నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో టీడీపీ, స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుందని భావించారు. అయితే బుధవారం నామినేషన్ల ఉపసంహరణలో నఫీసా తన నామినేషన్ను వెనక్కి తీసుకున్నారు. దీంతో షేక్ నజియా ఒక్కరే బరిలో మిగలడంతో ఆమెను 11వ వార్డు కౌన్సిలర్గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అదే విధంగా ఏడవ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రిహానాబాను తన నామినేషన్ను ఉపసంహరించుకున్నారు. దీంతో టీడీపీ అభ్యర్థి ఈశ్వరమ్మ ఒక్కరే పోటీలో మిగిలారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ధ్రువీకరించి డిక్లరేషన్ అందజేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొన్న నేపథ్యంలో రెండు వార్డులు ఏకగ్రీవం కావడం టీడీపీకి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
గురువారం 22 అక్టోబరు 2026

# పోలీసుల సేవలు అజరామరం, స్ఫూర్తిదాయకం

## - పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్

ప్రజాభూమి, కడప క్రైం

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ కొనియాడారు. ప్రజల ధన,మాన, ప్రాణాల ను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు ఘనంగా నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పెరేడ్ కు జిల్లా ఎస్.పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్.పి పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుం టున్నామని, 1959 , అక్టోబర్ 21 న లడఖ్ లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత



దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్నిగుర్తిస్తూ ఈ రోజు అమరవీరుల దినం రోజు స్మరించుకుంటు న్నామన్నారు. ఎన్నో సంక్షోభ, ఇతరత్రా విపత్కర పరిస్థితులను సమర్ధంగా ఎదుర్కో గలిగామన్నారు. పండుగల సమయాల్లో అందరు ఇళ్లలో ఉంటే పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని, నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా అలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్.పి కోరారు. ఈ ఏడాది కాలంలో జిల్లాలో 8 మంది సి బ్బంది, ప్రాణాలు కోల్పోవడం బాధాకరమ న్నారు. వారు అందించిన సేవలకు పోలీసు శాఖ ఎప్పటికి రుణపడి ఉంటుం దన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా అమ రులైన 154 మంది పోలీసు అధికా రులు, సిబ్బంది పేర్లను చదివి వినిపిం చి వారికి నివాళి అర్పించారు. కార్యక్రమం లో భాగంగా జిల్లా లో ఏడాది కాలంలో విధినిర్వహణలో అమరులైన 8 మంది పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందచేశారు. వారి కుటుంబ యోగక్షేమాలను జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉంటామని, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమం లో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి, టి.భవాని, ఎస్.బి సి. ఐ రెడ్డెప్ప, ఆర్.ఐ లు సోమశేఖర్ నాయక్, పెద్దయ్య, టైటస్, ఎస్.ఐ లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వాసవి మాత గ్రామోత్సవం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, పాలకవర్గం, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా పది రోజుల పాటు ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య వాసవి మాతకు స్నపన తిరుమంజనం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. నెల్లూరుకు చెందిన అలంకారకర్త వి.వి. సత్యనారాయణ అమ్మవారిని వివిధ అవతారాల్లో అలంకరించగా, భక్తులు దర్శించుకున్నారు. విజయదశమిని పురస్కరించుకుని నిర్వహించిన శ్రీ వాసవి మాత గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. పట్టణ పురవీధుల్లో





మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా సాగిన ఊరేగింపులో శ్రీ వాసవి మాత అమ్మవారు శ్రీ విజయలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నెల్లూరుకు చెందిన జై మహాలక్ష్మి ఈవెంట్స్ వారి ప్రత్యేక లైటింగ్, వేషధారణలు, మహారాష్ట్రలోని పూణేకు చెందిన అఘోర వేషధారణలు, అనకాపల్లికి చెందిన కోమలపూడి క్రాకర్స్ బాణసంచా ప్రదర్శన, గుంతకల్లుకు చెందిన భారత్ బ్యాండ్ మంగళవాయిద్యాలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది భక్తులు గ్రామోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బుధవారం అమ్మవారి పాన్పుసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివశంకర్‌రెడ్డి, ఎంపీడీవో కుళాయమ్మ తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు దుశ్శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, అవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం,అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ స్టేట్ బీసీ కార్పొరేషన్ లో లంచం అవతార్ల అవ

ప్రజా భూమి, కడప సిటీ :

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీసీ కార్పో రేషన్ ఆఫీస్ లో కొంతమం ది ఉద్యోగస్తుల లంచాలకు అలవాటు పడి అనేక బీసీ కుటుంబాలకు చెందిన అర్హులైన లబ్ధి దారుల నుం డి బిసి వెల్ఫేర్ నుండి మీకు రావాల్సిన స్కాలర్షిప్స్, విదే శీ విద్యా దీవెన గాని మీకు మీ అకౌంట్లో జమ అవ్వాలి అంటే మాకు పర్సంటేజ్ ఇస్తేనే అవుతుంది అని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితులను బట్టి కొంత మంది వారి యొక్క ఆర్థిక ఇబ్బందులను బట్టి గత్యంతరం లేక లక్షల కొద్ది వారికి మామూలు ఇస్తున్నారు. కోర్టును ఆశ్రయించి వారికి న్యాయబద్ధంగా గవర్నమెం ట్ వారు ఇచ్చే నిధులు ఇవ వలసినదిగా బీసీ కార్పొరేష న్ను కోర్టు వారు ఆదేశిస్తూ ఆర్డర్ జారీ చేసినప్పటికీ ఈ లంచ్ అవతార ఆఫీసర్లు ఎవరైతే ఉన్నారో వారికి ము ట్టవలసిన ముడుపులు ము డితేనే మీపనులుసక్రమంగా జరుగుతాయి. లేని పక్షంలో మీ ఫైల్స్ ఏదో ఒక సాకుచూ పి పెండింగ్లో పెట్టే కార్యక్రమ జరుగుద్ది అని బెదిరిస్తూ విదేశీ విద్యా దీవెన స్కీంకు సంబంధించి అర్హులైన లబ్ధి దారులను అనేక ఇబ్బందు లకు గురి చేస్తూ మానసికం గా ఇబ్బంది పెడుతూ వారి నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈ మ ధ్యకాలంలో కోర్టునుశీడి ఆ ర్డర్ తెచ్చుకున్న కొంతమంది ఆవేదన వెళ్ళబుచుతూ ఏ మి చేయాలో తెలియన స్థితి లో వెళ్లబుచ్చుతున్నారు.

# బస్టాండ్ ను పరిశీలించిన ఈడీ ఆర్.ఆర్.కె. కిషోర్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని కొత్త బస్టాండ్ ను కడప ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.ఆర్.కె. కిషోర్ మంగ ళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే పులివెందుల బస్టాండ్ అత్యుత్తమ సౌకర్యాలతో ఉందని ప్రశంసించారు. బస్టాండ్ ఆవరణ చాలా పరిశుభ్రంగా ఉందని అన్నారు. బస్టాండ్ లోపల సిగరెట్లు, బీడీలు, గుట్కాలు వాడరాదు. వాడితే లిరూ. 200 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్లు, జీపులు, ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా పార్క్ చేయరాదని, కేవలం పార్కింగ్ ప్లేస్ లోనే నిలపాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 200 జరిమానా తప్పదని స్పష్టం చేశారు.అనంతరం ఆయన ఆర్టీసీ డిపో, గ్యారేజ్ లోని అన్ని సెక్షన్లను పరిశీలించారు. ఉద్యోగులు ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.ఏ.ఎన్ చారి, ఆర్.ఎం.ఎస్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సారూ.. నామినేషన్ వేయించండి.. మీ కాళ్లు మొక్కుతా

## రోడ్డుపై బోరున విలపించిన వైకాపా ఎంపీపీ, ఎంపీటీసీ అభ్యర్థులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందా? అనేలా దృశ్యాలు కనిపించాయి. నామినేషన్ వేసేందుకు అనుమతించాలంటూ వైకాపా అభ్యర్థులు పోలీసుల కాళ్లు మొక్కి వేడుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది.పులివెందుల మండల ఎంపీపీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా వైకాపా అభ్యర్థులు స్థానిక గాంధీ సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వాదం చోటుచేసుకుంది. ఎట్టకేలకు ఎంపీడీవో కార్యాలయం వద్దకు చేరుకోగా, అక్కడే కాపు కాసిన టీడీపీ వర్గీయులు వారిని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.నామినేషన్ వేయనివ్వకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురైన అభ్యర్థులుతిరిగి గాంధీ సర్కిల్ వద్దకు చేరుకుని నడిరోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. “పోలీస్ సారూ.. మీ కాళ్లు మొక్కుతాం, మా నామినేషన్లు వేయించండి” అంటూ వేడుకున్నారు. అభ్యర్థుల ఆవేదన ఎన్నికల ముందు గ్రామాల్లో కవాతు నిర్వహించి, స్వచ్ఛందంగా ఓటు వేయండని, మీకు రక్షణ కల్పిస్తామని పోలీసులే చెప్పారు. ఇప్పుడు మేము నామినేషన్ వేయడానికి వస్తే అదే పోలీసులు అడ్డుకుంటున్నా రు. టీడీపీ నేతలు అడ్డుకుంటున్నా చూస్తూ ఊరుకుంటున్నారు.ఇది ప్రజాస్వామ్యమా? అప్రజాస్వామ్యమా?” అంటూ అభ్యర్థులు ప్రశ్నించారు.



# సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

## 24వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన టీడీపీ అభ్యర్థి షేక్ మహబూబ్ జాన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ 24వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ మహబూబ్ జాన్ బుధవారం తన వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తమ కుటుంబం ఈ వార్డులో సేవా కార్యక్రమాలు చేస్తోందన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల చొప్పున ఇంటింటికీ అందిస్తున్నామన్నారు.ఈ ప్రాంతంలో సొంతంగా ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసి తాగునీటి సమస్య లేకుండా చేశామన్నారు.వార్డులో ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, తన అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధవటంలో ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ..

## - మాచుపల్లి స్థానానికి రెండు నామినేషన్లు దాఖలు



ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు సిద్ధవటం మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ప్రారంభమైంది. మొదటి రోజు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని మొత్తం 11ఎంపీటీసీ స్థానాలకు గాను, మాచుపల్లి ఎస్సీ జనరల్ ఎంపీటీసీ స్థానానికి ఇరువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కోటపాటి మధు, కేశపాటి రామయ్య తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అక్టోబర్ 21 నుండి 23 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. నామినేషన్ల ప్రక్రియను రాజంపేట డి.ఎస్.పి వెంకటరామయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని కోరారు. ఎవరైనా గొడవలు సృష్టిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ఎస్సై హారిక మరియు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## భాకరాపేట 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ కె. ఆనందరెడ్డి



ప్రజాభూమి, సిద్దవటం: దేశ రక్షణలో, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని భాకరాపేట 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ కె. ఆనందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం భాకరాపేటలోని 11వ పోలీసు బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమాండెంట్ కె. ఆనందరెడ్డి అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ఈ ఏడాది అమరులైన పోలీసుల పేర్లను చదివి వినిపిస్తూ వారి త్యాగాలను స్మరించుకున్నారు. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ అత్యంత కీలకంగా వ్యవహరిస్తోందని, అసాంఘిక శక్తులను అణచివేసే క్రమంలో పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చైనా దళాలతో పోరాటంలో ప్రాణాలర్పించిన సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరోచిత పోరాటం పోలీసు బలగాలన్నింటికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అమరుల సేవలను భావితరాలకు తెలియజేయడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అండగా నిలవడం తమ ప్రథమ బాధ్యతని కమాండెంట్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అమరవీరుల కుటుంబ సభ్యులకు తమ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. వారికి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదర్శనరెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, అమరవీరుల కుటుంబ సభ్యులు, బెటాలియన్ సిబ్బంది మరియు నూతనంగా నియమితులైన పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# పులివెందులలో అర్ధరాత్రి కలకలం - వైకాపా అభ్యర్థుల ఇళ్లపై వరుస దాడులు

## లారీలు, ద్విచక్ర వాహనాలకు నిప్పు - నామినేషన్ వేశారనే అక్కసుతోనే దాడులని ఆరోపణ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత నామినేషన్లు వేసిన వైకాపా అభ్యర్థులే లక్ష్యంగా అర్ధరాత్రి దాడులు జరగడం సంచలనం రేపుతోంది.మంగళవారం అర్ధరాత్రి దాటాక గుర్తుతెలియని దుండగులు మూడు చోట్ల ఒకేసారి దాడులకు పాల్పడ్డారు.వైకాపా మున్సిపల్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న లారీ, ఐచర్ మినీ లారీపై



పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయి లక్షల్లో నష్టం జరిగింది.,31వ వార్డు వైకాపా అభ్యర్థి ఇంటిపై బీరు సీసాలు, రాళ్లతో దాడి చేశారు. ఇంటి తలుపులు, కిటికీలను ధ్వంసం చేశారు. ఇంటి ముందున్న ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టడంతో అది పూర్తిగా బూడిదైంది. ఇంటి ఆవరణమంతా పగిలిన బీరు సీసాలతో నిండిపోయింది.మరో వైకాపా అభ్యర్థి శ్రీరాములు ఇంటిపై కూడా అదే తరహాలో దాడి జరిగింది. బీరు సీసాలు విసిరి, ఆయన ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టారు.మున్సిపల్ ఎన్నికల్లో ధైర్యంగా నామినేషన్లు వేశారన్న అక్కసుతోనే అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన గూండాలు ఈ దాడులకు పాల్పడ్డారని బాధితులు, వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులను భయపెట్టేందుకే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అంటున్నారు.సమాచారం అందుకున్న వెంటనే పులివెందుల పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని పరిశీలించారు. కాలిపోయిన వాహనాలను పంచనామా చేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి, దుండగుల కోసం గాలింపు చేపట్టారు.ఎన్నికల వేళ పులివెందులలో ఇలాంటి హింసాత్మక ఘటనలు జరగడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అమరవీరుల దినోత్సవం**




ప్రజా భూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారువిధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకుని నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజల రక్షణ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. సమాజంలో శాంతి, భద్రతలను కాపాడటమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆటోవాలాలు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## తిరుపతి ప్రధాన తపాలా కార్యాలయం పరిధిలో 22 నుంచి 25 వరకు పి ఎల్ ఐ , ఆర్ పి ఎల్ ఐ సేవలు తాత్కాలిక నిలిపివేత

### డివిజన్ సీనియర్ సూపర్ డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసర్స్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తపాలా శాఖలో నూతన ఇన్సూరెన్స్ మేనేజ్మెంట్ సిస్టం అమల్లో భాగంగా తిరుపతి ప్రధాన అపాలా కార్యాలయం పరిధిలోని అన్ని తపాలా కార్యాలయంలో తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత బీమా సంబంధిత ఆఫ్లైన్ , ఆన్లైన్ లావాదేవీలు 22 నుంచి 25వ తేదీ వరకు తాత్కాలికంగా నిలిపివేయబడుతున్నట్లు తిరుపతి డివిజన్ సీనియర్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై తేదీలలో పి ఎల్ ఐ ,/ఆర్ పి ఎల్ ఐ ప్రీమియం చెల్లింపులు , నూతన బీమా ప్రతిపాదనలు స్వీకరణ, పాలసీలకు సంబంధించిన సేవ అభ్యర్థనలు ఇతర బీమా సంబంధిత లావాదేవీలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు 26 నుంచి నూతన ఐఎంఎస్ వ్యవస్థ ద్వారా పిఎల్ఐ, ఆర్ పిఎల్ఐ లావాదేవీలు సంబంధిత సేవలు యధావిధిగా పునః ప్రారంభామవుతాయని స్పష్టం చేశారు తిరుపతి డివిజన్ పరిధిలోని పిఎల్ఐ , అర్ పి ఎల్ ఐ పాలసీదారులు, భీమా ఏజెంట్లు మరియు ప్రజలు ఈ తాత్కాలిక అంతరాయాన్ని గమనించి తమ భీమా సంబంధిత లావాదేవీలను అందుకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని ఎస్ ఎస్ పి ఓ ఎస్ సూచించారు నూతన ఐఎంఎస్ భీమా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తపాలా శాఖ కృషి చేస్తుందన్నారు సాంకేతిక పరివర్తన సమయంలో కలిగే తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకొని పాలసీదారులు ఏజెంట్లు మరియు ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు

## వైభవంగా మంత్ర మహేశ్వరికి శ్రీ మాతాజీకి 500 కేజీల పుష్పాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి,
రామచంద్రపురం





రామచంద్రపురం మండలం రాయుల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు మంగళవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, పదోవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహా స్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగు తున్నాయి. శ్రీ మరకత శక్తి కాళీ దేవికి విశేష పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. పరమహంస పరివ్రాజకాచార్యులు, జగద్గురువులు, కుర్తాళం పీఠాధీశ్వరులు, శ్రీ శక్తిపీఠ వ్యవస్థాపకవర్యులు శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామివారిలి కరకమల సంజాత లిమంత్ర మహేశ్వరి, శ్రీ శక్తిపీఠాధీశ్వరి, శక్తి గురు మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామిని వారికిలి శ్రీ శక్తి పూజ 500 కేజీల పుష్పాలతో మహా పుష్పాభిషేకం నిర్వహించారు. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## మహా పూర్ణాహుతితో ముగిసిన శ్రీ దశమహా దేవతల దినోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం రాయల చెరువు శ్రీ శక్తి పీఠంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ దశమహా దేవతల దినోత్సవాలు బుధవారం ముగిసాయి. ఆలయ ప్రాంగణంలో 108 రకాల విశిష్ట సుగంధ ద్రవ్యములతో మహా పూర్ణాహుతి కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్తాళం పీఠాధిపతి వారు మాట్లాడుతూ అమ్మవారు మహిమాన్వితమైన దేవత అని అమ్మవారిని పూజిస్తే మన కష్టాలు తొలగి కోరిన కోరికలు నెరవేరుతాయి అన్నారు. ఈ కార్యక్రమం లో దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలను అధికారులు ఖచ్చితంగా పాటించాలి

**-జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ**





ప్రజాభూమి ప్రతినిధి శ్రీనివాస్,తిరుపతి, మున్సిపల్ సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మరియు మున్సిపల్ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణ, బ్యాలెట్ బాక్సుల వినియోగంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి బుధవారం తిరుపతిలోని కచ్ఛపి ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ సిబ్బంది తమ విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా పి.ఓ. డైరీని వినియోగించాలని, ఎన్నికల విధులకు సంబంధించిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి అందులోని నిబంధనలు, విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల విధులు, ఎన్నికల నియమావళి అమలు, ఓటర్లకు అవసరమైన సౌకర్యాల కల్పన, ఎన్నికల సామగ్రి నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సుల వినియోగం, పోలింగ్ ప్రారంభానికి ముందు నిర్వహించాల్సిన తనిఖీలు, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ ప్రక్రియ, వాటి భద్రత, రవాణా, పోలింగ్ ముగిసిన అనంతరం బాక్సులను సంబంధిత అధికారులకు అప్పగించే విధానాలను వివరించారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన ప్రతి విధానాన్ని నిబంధనల ప్రకారం అమలు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా దసరా మహోత్సవాలు

**వైభవంగా శ్రీ కాళీమాత -- శ్రీ కాలభైరవుల కల్యాణ మహోత్సవం**



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

లోకకల్యాణం, ధర్మ పరిరక్షణే లక్ష్యంగా పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారి పర్యవేక్షణలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు తిరుపతి జిల్లా సికేపల్లి పంచాయతీ లో సురవారిపల్లిలోని శ్రీ ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పదవ రోజు శ్రీ కాళీమాత – శ్రీ కాలభైరవుల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఉగ్రశక్తి, కరుణామయ స్వరూపం, కాలభైరవుని ధర్మరక్షణా తత్వాన్ని స్మరిస్తూ నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. విశ్వంలో ధర్మం నిలవాలని, అధర్మం నశించాలని, సమస్త జీవరాశికి శాంతి, సౌభాగ్యాలు కలగాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. శ్రీ కాళీమాత శక్తికి, దుష్టశక్తుల సంహారానికి, భక్తుల రక్షణకు ప్రతీకగా నిలుస్తుండగా, శ్రీ కాలభైరవుడు కాలతత్వానికి, ధర్మపరిరక్షణకు, క్షేత్రపాలక స్వరూపానికి ప్రతీకగా పూజలందుకుంటారు. ఈ దివ్య స్వరూపాల కల్యాణ మహోత్సవం ద్వారా లోకంలో శాంతి, ధర్మం, సద్భావన వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు. పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో భక్తులు భక్తిపారవశ్యంతో పాల్గొని అమ్మవారి, స్వామివారి దివ్య ఆశీస్సులను పొందారు. లోకకల్యాణం, విశ్వశాంతి, ప్రకృతి పరిరక్షణ, సకల జీవుల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శ్రీ ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు గోసంరక్షణ, అన్నదానం, నారాయణ సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాల ద్వారా ధర్మం, దయ, మానవత్వం, జీవకారుణ్య విలువలను సమాజంలో పెంపొందించేందుకు కృషి చేస్తోంది. దసరా మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ కాళీమాత – శ్రీ కాలభైరవుల కల్యాణం భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించడంతో పాటు, ధర్మమార్గంలో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం సేవ చేయాలనే సందేశాన్ని చాటి చెప్పింది. అమ్మవారి కృపాకటాక్షాలు సర్వజనులపై ప్రసరించి, లోకమంతా సుఖశాంతులతో, సుభిక్షంతో వర్ధిల్లాలని పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ వారు ఆకాంక్షించారు.

## పోలీసులు పక్షపాతం లేకుండా వ్యవహరించాలి-వైసీపీ

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట..

పోలీసులు పక్షపాతం లేకుండా వ్యవహరించాలని నియోజకవర్గ వైసిపి కన్వీనర్,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.నాయుడుపేటలో ఎంపీటీసీ,జడ్పీటీసీ నామినేషన్ల కేంద్రంగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయం పరిసరాల్లో జనసమూహాలు ఉండకూడదన్న కారణంతో నాయుడుపేట ఎస్ఐ-2 సుబ్రహ్మణ్యం వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్దకు చేరుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.ఎంపీడీఓ కార్యాలయానికి దూరంగా ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉండగా,అక్కడ గుంపులుగా ఉండకూడదంటూ వారిని పంపించేందుకు ఎస్ఐ-2 ప్రయత్నించినట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.ఈ క్రమంలో అక్కడే ఉన్న సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులు కిలివేటి సంజీవయ్య పోలీసుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు.నామినేషన్ల కేంద్రానికి దూరంగా పార్టీ కార్యాలయం వద్ద ఉన్న తమను ఎందుకు పంపించాలనుకుంటున్నారని ప్రశ్నించారు.పార్టీ కార్యాలయం వద్ద ఉండటానికి అభ్యంతరం ఏమిటని ఆయన పోలీసులను నిలదీసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేయడంతో పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగినట్లు వైఎస్సార్‌సీపీ వర్గాలు తెలిపాయి.



**పోలీసుల వ్యవహారశైలిపై వైఎస్సార్‌సీపీ అభ్యంతరం**

ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల బాధ్యతేనని,అయితే ఆ బాధ్యతను నిర్వర్తించే క్రమంలో అన్ని రాజకీయ పార్టీల పట్ల సమానంగా వ్యవహరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు.నామినేషన్ల కేంద్రం వద్ద జనసమూహాల నియంత్రణ అవసరమైతే,ఆ నిబంధనలు అందరికీ ఒకే విధంగా అమలు చేయాలని కోరారు.ఒక రాజకీయ పార్టీ కార్యాలయం వద్ద ఉన్న నాయకులు, కార్యకర్తల విషయంలో ప్రత్యేకంగా వ్యవహరించడం సరికాదని వైఎస్సార్‌సీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. పోలీసుల చర్యలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండాలని,ఎన్నికల సమయంలో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా విధులు నిర్వహించాలని డిమాండ్ చేసింది.ప్రజాస్వామ్యబద్ధంగా రాజకీయ కార్యకలాపాలు నిర్వహించుకునే హక్కును గౌరవిస్తూనే, ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు.ఎన్నికల నిర్వహణలో పోలీసుల వ్యవహారశైలి అన్ని పార్టీలకు సమానంగా ఉండాలని, ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టేలా అధికారులు వ్యవహరించాలని వారు స్పష్టం చేశారు.

## వైఎస్సార్‌సీపీ నేతల హౌస్ అరెస్ట్!

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం:మండలంలో స్థానిక సంస్థల, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, నామినేషన్ల ప్రక్రియ ఊపందుకోవడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నామినేషన్ల పర్వంలో భాగంగా పలువురు వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలను, కార్యకర్తలను బుధవారం పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు.నామినేషన్లు వేసేందుకు నేతలు సిద్ధమవుతున్న తరుణంలో, బుధవారం తెల్లవారుజాము నుంచే పోలీసులు నేతల నివాసాల వద్ద మోహరించారు. నాయకులు భాను కుమార్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, యోగానంద రెడ్డి, లతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నేతలను ఇళ్ల నుంచి బయటకు రాకుండా నిర్బంధించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభ్యర్థులు నామినేషన్ల కేంద్రానికి చేరుకోకుండా అడ్డుకోవడానికే ఈ అరెస్టులు చేశారని స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్లు వేసే హక్కును కూడా కాలరాస్తున్నారు. పోలీసు శాఖ పూర్తిగా అధికార పక్షానికి వంతపాడుతూ ప్రతిపక్ష నేతలను అక్రమంగా నిర్బంధిస్తోంది మండల ప్రజల ఆరోపిస్తున్నారు.నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు ఎలాంటి శాంతిభద్రతల విఘాతం కలగకుండా నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు మండిపడుతుండటంతో మండలంలో రాజకీయ వేడి గరిష్ఠ స్థాయికి చేరింది.



## ఆర్ సి పురంలో ప్రశాంతంగా నామినేషన్లు

**మొదటిరోజు 10 నామినేషన్లు**




ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

మండలంలో స్థానిక ఎన్నికల్లో మొదటిరోజు బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగాయని ఎన్నికల అధికారిణి వసంతాభాయ్ తెలిపారు. మండలంలో 9 ఎంపీటీసీ స్థానాలకు 10 అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారిణి వసంతాభాయ్ తెలిపారు. 8 ఎంపీటీసీ స్థానాలకు ఒక్కొక్క అభ్యర్థి నామినేషన్ లు వేశారని, సొరకాయల పాలెం ఎంపీటీసీ స్థానానికి రెండు నామినేషన్లు వేశారని ఆమె తెలిపారు. ఎంపీటీసీల నామినేషన్ల సందర్భంగా చంద్రగిరి డిఎస్పి జగదీష్ నాయక్, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీఐ సురేష్ కుమార్, ఎస్సై భక్తవత్సలం ల ఆధ్వర్యంలో నామినేషన్ కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి, గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మొదటి రోజు నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని డి.ఎస్.పి జగదీష్ నాయక్ తెలిపారు.

ప్రజాభూమి



# మున్సిపోల్స్‌లో హోరాహోరీ...!!

## -వాల్మీకి, మైనార్టీ ఓట్లపైనే ప్రధాన పార్టీల ఆశలు -మైనార్టీల ఐక్యతపై సందేహాలు.. -ముద్దిరెడ్డిపల్లి ఓటర్లు ఎటు వైపో...

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు అధికార తెలుగుదేశం పార్టీ, ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య పోటీ రసవత్తరంగా మారుతోంది. టీడీపీ అభ్యర్థిగా ముద్దిరెడ్డిపల్లికి చెందిన పురిడి మంజునాథ్ బరిలో ఉండగా, వైసీపీ తరపున ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన షాజియా పోటీ చేస్తున్నారు. ప్రధానంగా ఈ రెండు పార్టీల మధ్యే పోటీ నెలకొన్న నేపథ్యంలో సామాజిక సమీకరణాలు, ఓటర్ల మద్దతు, స్థానిక రాజకీయ పరిణామాలు గెలుపోటములపై ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ, వాల్మీకి సామాజిక వర్గాల ఓట్లు ఎటువైపు మొగ్గుచూపుతాయన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అభ్యర్థి పురిడి మంజునాథ్ తొగట సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కావడంతో ఆ సామాజిక వర్గం మద్దతుతో పాటు ఇతర వర్గాల ఓట్లపైనా ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు వైసీపీ అభ్యర్థి షాజియా ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో మైనార్టీ ఓటర్లు ఏకతాటిపైకి వచ్చి ఆమెకు మద్దతు ఇస్తే పోటీపై ప్రభావం చూపే అవకాశం ఉందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే మైనార్టీ ఓటర్లందరూ ఒకే అభ్యర్థికి మద్దతు ఇస్తారా... లేక రాజకీయ అభిమానం, స్థానిక సంబంధాలు, ఇతర అంశాల ఆధారంగా ఓట్లు చీలుతాయా... అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. హిందూపురం పట్టణంలో ముస్లిం మైనార్టీ ఓటర్లు




గెలుపోటములపై ప్రభావం చూపగలరన్న అంచనాల నేపథ్యంలో వైసీపీ మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించాల్సి ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒక సామాజిక వర్గానికి చెందిన ఓటర్లంతా ఒకే పార్టీకి మద్దతు ఇస్తారనే అంచనాకు రావడం కష్టమే. అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, ఆయా వార్డుల్లో పార్టీ బలం, స్థానిక నాయకుల ప్రభావం, ఓటర్లలో ఉన్న రాజకీయ అభిప్రాయాలు కూడా కీలకంగా మారనున్నాయి. మైనార్టీ ఓట్లు ఏ మేరకు ఏకీకృతమవుతాయన్నదే వైసీపీ అభ్యర్థి షాజియా రాజకీయ అంచనాల్లో ముఖ్యమైన అంశంగా కనిపిస్తోంది. మరోవైపు వాల్మీకి సామాజిక వర్గం మద్దతు కూడా చైర్మన్ ఎన్నికలో ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఈ వర్గం ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతారన్నది రెండు ప్రధాన పార్టీలకు కీలకంగా మారనుంది. మైనార్టీ ఓట్లు ఒకవైపు, వాల్మీకి ఓట్లు మరోవైపు ఏ విధంగా సమీకృతమవుతాయన్న దానిపై రాజకీయ వర్గాలు లెక్కలు వేసుకుంటున్నాయి. ఈ రెండు సామాజిక వర్గాల మద్దతు ఒకే అభ్యర్థికి లభిస్తే ఆయనకు రాజకీయంగా ప్రయోజనం కలగవచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇతర సామాజిక వర్గాల ఓట్లు, వార్డులవారీగా పార్టీల బలం కూడా ఫలితాన్ని ప్రభావితం చేయనున్నాయి. ఇదిలా ఉండగా ముద్దిరెడ్డిపల్లిలో తొగట వీర, పద్మశాలి సామాజిక వర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ స్థానిక పరిణామాలు మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఎంత వరకు ప్రభావం చూపుతాయన్నది చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా ఉన్న సామాజిక సంబంధాలు, నాయకుల మధ్య సమీకరణాలు, ఓటర్ల నిర్ణయాలు మంజునాథ్‌కు అనుకూలంగా మారుతాయా లేక ప్రత్యర్థి పార్టీకి అవకాశాన్ని కల్పిస్తాయా... అన్నది వేచి చూడాల్సిందే. అయితే ముద్దిరెడ్డిపల్లిలోని పరిస్థితుల ఆధారంగా పట్టణ వ్యాప్తంగా ఓటర్ల నిర్ణయాలను ముందుగానే అంచనా వేయడం సాధ్యం కాదన్న అభిప్రాయాలూ ఉన్నాయి. చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలంటే కేవలం తమ సామాజిక వర్గం ఓట్లపైనే ఆధారపడకుండా ఇతర వర్గాల మద్దతును కూడా కూడగట్టుకోవడం రెండు పార్టీలకు అవసరం. టీడీపీ అధికారంలో ఉండటం, స్థానిక నాయకత్వం, అభ్యర్థి బలం మంజునాథ్‌కు ఏ మేరకు కలిసొస్తాయన్నది ఒక అంశమైతే, వైసీపీ అభ్యర్థి షాజియా మైనార్టీ ఓట్లను ఎంతవరకు సమీకరించగలరన్నది మరో అంశంగా మారింది. ఈ నేపథ్యంలో వాల్మీకి, మైనార్టీ సామాజిక వర్గాల ఓటింగ్ సరళిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మొత్తంగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ పోరు రెండు పార్టీల మధ్య ప్రత్యక్ష పోటీగా కనిపిస్తున్నప్పటికీ, తెరవెనుక సామాజిక సమీకరణాలు, స్థానిక ఆధిపత్య పోరు, అభ్యర్థుల వ్యక్తిగత బలం, పార్టీ నాయకుల సమన్వయం కీలక పాత్ర పోషించనున్నాయి. వాల్మీకి, మైనార్టీ ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారు, మైనార్టీ ఓట్లు ఏకీకృతమవుతాయా, ముద్దిరెడ్డిపల్లిలోని స్థానిక సమీకరణాలు ఫలితంపై ప్రభావం చూపుతాయా అన్న ప్రశ్నలకు ఎన్నికల ఫలితాలే సమాధానం చెప్పనున్నాయి.

# గెలుపే లక్ష్యంగా టీడీపీ అభ్యర్థి మంజునాథ్ అడుగులు

## --సమిష్టి కృషితో పురపాలక సంఘంపై టీడీపీ జెండా ఎగరేద్దాం -ప్రతి వార్డులో పర్యటించి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమిష్టిగా కృషి చేయాలని ఆ పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురిడి మంజునాథ్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్ అభ్యర్థులందరితో కలిసి ఎన్నికల అధికారులకు పార్టీ బి.ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో మాట్లాడిన ఆయన, ప్రతి వార్డులోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పురపాలక సంఘంలో టీడీపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మంజునాథ్ అన్నారు. ఎన్నికల్లో వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా పార్టీ




అభ్యర్థులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. తాను ప్రతి వార్డులో పర్యటించి కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. హిందూపురం పురపాలక సంఘం లోని 52 వార్డుల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమష్టి కార్యాచరణతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ అభ్యర్థిగా తాను, కౌన్సిలర్ అభ్యర్థులంతా కలిసి ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బి ఫారాల సమర్పణతో నామినేషన్ల ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తికాగా, ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారంపై దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అభ్యర్థులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని మంజునాథ్ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# చంద్రగిరిలో 10 సెగ్మెంట్లకు 17 నామినేషన్లు..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి!

చంద్రగిరి మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు మొదటిరోజు బుధవారం పది సెగ్మెంట్లకు 17 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ దాఖలా విషయంలో పోలీసులు మండల పరిషత్ కార్యాలయానికి 100 మీటర్ల లో వలయం ఏర్పాటు చేసి నామినేషన్ వేసే అభ్యర్థులను, నామినీలను మాత్రమే కార్యాలయంలోనికి అనుమతించారు. ఉదయం ప్రారంభ దశలో టిడిపి వైసిపి శ్రేణుల మధ్య తలెత్తిన ఘర్షణ వాతావరణంలో ఇద్దరూ రక్త గాయాలకు గురయ్యారు. దీంతో పోలీసులు భద్రత మరింత కట్టడి చేయడంతో సాయంత్రం వరకు నామినేషన్ ప్రశాంతంగా జరిగింది. మొదటిరోజు వైసిపి నుండి ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. చంద్రగిరి-4 నుండి ఎస్. ధనంజయ రెడ్డి, బి. ముని దివ్య రెడ్డితన నామినేషన్లు దాఖలు చేశారు. శానంబట్ల సెగ్మెంట్





నుండి పాత శానంబట్ల కుచెందిన ధర్మయ్య గారి దేవేంద్ర రెడ్డి, కొత్త శానంబట్లకు చెందిన ఎం. ధన శేఖర్ తమ నామినేషన్లు దాఖలు చేశారు. తొండవాడ సెగ్మెంట్ కు కే. భువనేశ్వరి, దోర్నకంబాల సెగ్మెంట్ కు పి. రాజేష్, పి. చంగల్ రాయులు, చంద్రగిరి-5 షేక్ సబిరా, చంద్రగిరి-1 యు.లలిత, యు. గురునాథం రెడ్డి, చంద్రగిరి-2 దూదిపేట నాగలక్ష్మి, జి.అనిత, చంద్రగిరి -3 కే.సునీల్, రంగంపేట కె.రామకృష్ణ, కేసరం ప్రతాప్, చిన్న రామాపురం బొబ్బ వినీల, వి. వసుమతి తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల పరిశీలకులు ఎం.వరప్రసాద్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. రిటర్నింగ్ అధికారి శైలజ మాట్లాడుతూ 10 సెగ్మెంట్లకు 17 నామినేషన్లు దాఖలైనట్టు తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఏ ఆర్ ఓ లు దుద్దెల అమరేశ్వరి, వెంకటరత్నం పాల్గొన్నారు. పులివర్తి నాని పోలీసు లు ఏర్పాటు చేసిన భారీ కేట్ల పరిధి వరకు వచ్చి నామినేషన్ల దాఖలు సరళి ని పరిశీలించి వెళ్లారు.

# ప్రజాహిత నాయకుడు, మాజీ ఎంపీ పాటూరి రాజగోపాల్ నాయుడు

ప్రజాభూమి, - రేణిగుంట

ప్రజాసేవకు అంకితమైన నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ పాటూరి రాజగోపాల్ నాయుడు 29వ వర్ధంతి సందర్భంగా చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువ మాఘం గ్రామంలో స్మారక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు , మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి , అమర హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. గౌరినేని రమాదేవి రాజన్న మెమోరియల్ పార్క్‌లోని స్వర్గీయ రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గల్లా రామచంద్ర



నాయుడు మాట్లాడుతూ, "రాజగోపాల్ నాయుడు ప్రజలకు ఎంతో ఆత్మీయంగా ఉండేవారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని పేర్కొన్నారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ, "రాజగోపాల్ నాయుడు ప్రజల మనిషిగా అందరి హృదయాల్లో నిలిచిపోయారు. ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం, సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధత ఎంతో గొప్పవి. ఆయన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవడం ఆయనకు మనం అందించే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, మాజీ సర్పంచులు కుమార్ నాయుడు, మహేష్ కుమార్, గోపి, పరంధామ నాయుడు, బంగారుపాళ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు భజనలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించి స్వర్గీయ రాజగోపాల్ నాయుడు కి నివాళులర్పించారు. గ్రామస్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన ప్రజాసేవలను స్మరించుకున్నారు.

# ఎంపీటీసీ బరిలో టీడీపీ అభ్యర్థులు

## ఇప్పట్ల, కామసముద్రం స్థానాలకు నామినేషన్లు దాఖలు

ప్రజాభూమి,లింగాల,

మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. నవంబర్ 3న జరగనున్న ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి బుధవారం రెండు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఇప్పట్ల ఎంపీటీసీ స్థానానికి పందిళ్లపల్లి మనోహర్‌రెడ్డి, కామసముద్రం ఎంపీటీసీ స్థానానికి దొండ్లవాగుకు చెందిన దేవిరెడ్డి సంజీవరెడ్డి నామినేషన్లు దాఖలు చేసినట్లు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుహాసిని వెల్లడించారు. మండలంలోని తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.

# పోలీసుల అండతోనే మా అభ్యర్థులపై దాడులు

## - ఎంపీ అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందులలో వైకాపా అభ్యర్థులపై జరుగుతున్న దాడుల వెనుక పోలీసుల హస్తం ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు.బుధవారం రాత్రి దాడుల్లో నష్టపోయిన బాధితులను ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డిలు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.గత వారం రోజులుగా టీడీపీ నేతలు వైకాపా అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు.నామినేషన్ వేయాలంటే యుద్ధం చేయాల్సిన పరిస్థితి పులివెందులలో ఉంది.గతంలో చికెన్ దుకాణం వద్ద పెట్రోల్ పోసి చెరుకు రసం యంత్రాలు, ద్విచక్ర వాహనాలు తగలబెట్టిన ఘటనలో వీడియో ఆధారాలు ఉన్నా పోలీసులు నిందితులను పట్టుకోలేదు. అభ్యర్థి నిరంజన్‌రెడ్డి లారీలు, 31వ వార్డు అభ్యర్థి అంజనప్ప, మరో అభ్యర్థి శ్రీరాములు ద్విచక్ర వాహనాలను తగలబెట్టారు.నామినేషన్ వేయడానికి వస్తున్న అభ్యర్థులపై పోలీసులు లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగించి 900 మంది వైకాపా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు.ఇతర మండలాల ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను కూడా అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నిక కాదని అన్నారు. అక్రమాలకు పాల్పడిన పోలీసు అధికారులపై భవిష్యత్తులోచర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు.

# అవినాష్ రెడ్డి ఎక్కడ అడుగు పెడితే అక్కడ వినాశనమే - బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో లారీలు దగ్ధమైన ఘటనపై టీడీపీ నేత బీటెక్ రవి సంచలన ఆరోపణలు చేశారు.వైసీపీ నేతలు పాడుబడిన డొక్కు లారీలను ఇన్సూరెన్స్ డబ్బుల కోసం, ప్రజల్లో సానుభూతి పొంది తమపై బురద చల్లేందుకే స్వయంగా తగలబెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయి విచారణ జరపాలని, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిజమైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పులివెందులలో జరిగిన ఫైరింగ్ కు, కడపలో జరిగిన రాళ్ల దాడికి అవినాష్ రెడ్డే కారణం. ఆయన ఎక్కడ అడుగు పెడితే అక్కడ వినాశనమే" అని బీటెక్ రవి విమర్శించారు.ఇటీవల జరిగిన అల్లర్లు, ఫైరింగ్ కేసుల్లో అవినాష్ రెడ్డి స్వయంగా నాయకత్వం వహించి ముద్దాయిగా ఉన్నారని, కాబట్టి ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు.

# రేణిగుంటలో మొదలైన నామినేషన్ల పర్వం!



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద కూటమి నేతల సందడి.. పోలీసుల పటిష్ట భద్రత స్థానిక ఎన్నికల నేపథ్యంలో రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. తొలిరోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సాయంత్రానికి తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు తరలివచ్చారు. దీంతో ఎంపీడీవో కార్యాలయం వద్ద టీడీపీ నేతలు,కార్యకర్తల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.రేణిగుంట మండలములో ఎంపీటీసీ ఎన్నిక కోసం నామినేషన్ దాఖలు చేసిన వారి వివరములు 21 ఎంపీటీసీ స్థానాలకు సమయం ముగిసే సమయానికి రెండు నామినేషన్ వేశారు.

# పల్లకి సేవలో అయ్యప్ప భక్తులు

ప్రజాభూమి, పులివెందుల

మిట్టమల్లే స్వామి ఆలయంలోనీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారము అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో ఉంచి అయ్యప్ప భక్తులు ఊరేగించారు. శ్రీపతి చిన్న బాలుడు కుమారుడు శ్రీపతి చక్రవర్తి ఆధ్వర్యంలో నూతనంగా అయ్యప్ప స్వామివారికి పల్లకిని చేయించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజ నిర్వహించి సాయంత్రము పల్లకి సేవను ప్రారంభించారు. అయ్యప్ప భక్తులు పల్లకిని పట్టుకొని స్వామియే శరణమయ్యప్ప అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. భక్తులకు అల్పాహార భిక్ష ఏర్పాటు చేశారు.



ప్రజాభూమి



# ఒక్కో కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలి

### మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదిగేలా ప్రోత్సహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు, విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచించారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా--2026 లో భాగంగా, ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ఎస్సెలేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఎంటర్ప్రైజ్ డెవలప్‌మెంట్ స్టాల్ (బయ్యర్--సెల్లర్ మీట్ గ్యాలరీ) లో బుధవారం మెప్మా, సెర్ప్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళా పారిశ్రామికవేత్తలు, చేతివృత్తుల కళాకారులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఆసక్తిగా పరిశీలించి, వాటి తయారీ విధానం, నాణ్యత, మార్కెటింగ్ అవకాశాలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.




మహిళలు తయారు చేసిన బ్యాగులు, చెక్క బొమ్మలు, చెక్కతో రూపొందించిన వీణలు తదితర హస్తకళా ఉత్పత్తులను పరిశీలించిన కలెక్టర్, కళాకారుల నైపుణ్యాన్ని, ఉత్పత్తుల నాణ్యతను అభినందించారు. వినూత్నమైన ఉత్పత్తులను రూపొందిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్న మహిళలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలను వ్యాపార రంగం వైపు మరింతగా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, కొనుగోలుదారులతో నేరుగా వ్యాపార సంబంధాలు ఏర్పడేలా చూడడం, వారి వ్యాపారాలను విస్తరించేందుకు అవసరమైన సహకారం అందించడం కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సరస్ మేళా నాటికి ప్రస్తుత సంఖ్యకు రెట్టింపు స్థాయిలో మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణ, ఉత్పత్తుల నాణ్యత పెంపు, మార్కెటింగ్ వంటి అంశాల్లో తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, తద్వారా సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ సరస్ మేళా వంటి వేదికలు మహిళా సంఘాల ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడంతో పాటు, వారి వ్యాపారాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్డీఓ వి. శ్రీనివాసరావు రావు, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (రావీజు) ఏపీ డైరెక్టర్లు షీలా శ్రీనివాస్, భవ్య శర్మ, సెర్ప్ అదనపు సీఈఓ ఆర్. శ్రీరాములు నాయుడు, ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సరస్ మేళాను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

- వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి అభిప్రాయాల సేకరణ
- సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎంల పనితీరు పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: విజయవాడలోని పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. మేళా ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను సందర్శించి, దేశవ్యాప్తంగా వచ్చిన స్వయం సహాయక సంఘాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, నాణ్యత, ధరలు, విక్రయాల వివరాలను స్టాళ్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి నిర్వహించి, ఉత్పత్తుల నాణ్యత, ధరలు, విక్రయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మేళాలో పాల్గొన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు తగిన వ్యాపార అవకాశాలు లభిస్తున్నాయా, విక్రయాలు ఏ




విధంగా సాగుతున్నాయి అనే అంశాలపై ఆరా తీశారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు, వారి నైపుణ్యానికి తగిన గుర్తింపు, ఆర్థిక స్వావలంబన లభించేందుకు జాతీయ సరస్ మేళా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

**మొబైల్ ఏటీఎంల పరిశీలన**

మేళాకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న సందర్శకులకు నగదు లావాదేవీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎం వాహనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి పనితీరును సమీక్షించి, సందర్శకులకు నిరంతర సేవలు అందేలా చూడాలని, నగదు ఉపసంహరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత బ్యాంకు అధికారులకు సూచించారు.

సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి మేళా ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు తయారు చేస్తున్న ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో జాతీయ సరస్ మేళాను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మహిళా సంఘాలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ పరిశీలనలో ఎన్టీఆర్ జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు, సెర్ప్ (అడ్మిన్) డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఎన్నికల వ్యయ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### పరిమితి దాటితే చట్టపరమైన చర్యలు తప్పవు- జిల్లా వ్యయ పరిశీలకులు ఎం. శివ ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన వ్యయ పరిమితులను కచ్చితంగా పాటించాలని జిల్లా వ్యయ పరిశీలకులు ఎం.శివ ప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ కలెక్టరేట్ ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, జగ్గయ్యపేట, నందిగామ, కొండపల్లి, తిరువూరు ప్రాంతాల సహాయ వ్యయ పరిశీలకులు, వ్యయ పర్యవేక్షణ అకౌంటింగ్ బృందాలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యయ పరిశీలకులు ఎం.శివ ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థికి గరిష్ఠంగా రూ. 25 లక్షలు, కార్పొరేటర్ (వార్డు సభ్యుల) అభ్యర్థులకు రూ.10 లక్షలు. మున్సిపాలిటీలు నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, కొండపల్లి చైర్‌పర్సన్



అభ్యర్థికి రూ. 20 లక్షలు, వార్డు సభ్యులకు రూ.7.50 లక్షలు. నగర పంచాయతీలు చైర్‌పర్సన్ అభ్యర్థికి రూ. 10 లక్షలు, వార్డు సభ్యులకు రూ. 5 లక్షలు వ్యయ పరిమితులు ఉన్నాయని వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ చట్టం, 1955లోని సెక్షన్ 617-బి(1) మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నామినేషన్ వేసిన నాటి నుంచి తుది ఫలితాలు వచ్చే వరకు ప్రతిరోజూ ఖర్చులను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. వాహనాలు, ర్యాలీలు, మైకులు, ప్రచార సామగ్రి (జెండాలు, టోపీలు), వార్తాపత్రిక ప్రకటనలు తదితర వ్యయాలను ప్రొఫార్మా- పొందుపరచాలన్నారు. అభ్యర్థి మాత్రమే కాకుండా ఎన్నికల ఏజెంట్, పార్టీ లేదా ఇతరులు అభ్యర్థి తరఫున చేసిన ఖర్చులన్నీ అభ్యర్థి ఖాతాలోనే చేర్చబడతాయని స్పష్టం చేశారు. ఫలితాల ప్రకటనకు ముందే అభ్యర్థుల వ్యయ రిజిస్టర్లను వ్యయ పరిశీలకుల బృందం కనీసం మూడు పర్యాయాలు క్షుణ్ణంగా తనిఖీ చేస్తుందన్నారు. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు బిల్లులు, వోచర్లతో సహా సంబంధిత కమిషనర్ కార్యాలయంలో హాజరుకావాలన్నారు. తనిఖీల్లో లోపాలు బయటపడి నోటీసులు జారీ చేస్తే గడువులోగా వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఫలితాలు వెలువడిన 45 రోజుల్లోగా, అంటే డిసెంబర్ 13, 2026 లోపు సహాయ వ్యయ పరిశీలకులకు తుది ఎన్నికల వ్యయ ఖాతాలను సమర్పించాలన్నారు. ఎన్నికల వ్యయ పరిమితులను ఉల్లంఘించినా లేదా నిర్దేశిత గడువులోగా తుది వ్యయ లెక్కలను సమర్పించకపోయినా అభ్యర్థులపై చట్టప్రకారం మూడేళ్లపాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా అనర్హత వేటు వేయడం జరుగుతుందని జిల్లా వ్యయ పరిశీలకులు ఎం. శివ ప్రసాద్ హెచ్చరించారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో సహాయ వ్యయ పరిశీలకులు, వ్యయ పర్యవేక్షణ అకౌంటింగ్ బృందాల పాత్ర కీలకమన్నారు. వ్యయం లెక్కింపులో నిబంధనల మేరకు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఖర్చులు వివరాలను సంబంధిత రిజిస్టర్ ల నందు నమోదు చేసేలా పర్యవేక్షించాలన్నారు.

# జిల్లా పరిషత్ లో జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### - నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ

### -జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని చోట్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది..- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని చోట్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ పేర్కొన్నారు. చిత్తూరు నగరంలో జిల్లా ప్రజా పరిషత్ లో జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ ఈరోజు బుధవారం నుంచి ప్రారంభం కాగా, నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా ఎస్పీ తుషార్ డూడి పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పిలోని ఆయా డివిజన్ లలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి ఎన్నికల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ మరియు రూరల్ లోకల్ బాడీ ఎన్నికల్లో భాగంగా, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గత 3 నుండి 4 రోజుల్లో పూర్తిగా ముగిసిందని, దీనికి సంబంధించిన స్క్రూటిని (పరిశీలన) కూడా గత రెండు రోజుల క్రితమే విజయవంతంగా పూర్తయిందన్నారు. ఈరోజు మున్సిపాలిటీలకు



సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఉపసంహరణలు ముగిసిన తర్వాత, బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ఆధారంగా చేసుకుని ఈరోజు నుంచే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ కార్యకలాపాలు ప్రారంభించబడతాయన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందన్నారు.
– లిమున్సిపల్ ఎన్నికలతో పాటు తదుపరి జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి కూడా నోటిఫికేషన్ వెలువడిందని, నేటి నుంచి ఆయా నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం అయిందని, జిల్లా పరిషత్‌లో జడ్పిటిసి నామినేషన్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని చోట్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. నామినేషన్ల ప్రత్యేక కోసం కట్టుదిట్టమైన నిఘా మరియు భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి మండలం హెడ్‌క్వార్టర్స్‌లో ఎంపీడీవో ఆధ్వర్యంలో 4 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వెండర్ ద్వారా మరో 3 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని పోలీస్ కంట్రోల్ రూమ్, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ మరియు స్టేట్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించడం జరిగిందన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అనంతరం జీడీ నెల్లూరు, నగరి నియోజకవర్గాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , జిల్లా ఎస్పీ తుషార్ డూడి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసి, ఎన్నికల నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఎన్నికల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# వాకాడులో టీడీపీ జోరు.. 11 ఎంపీటీసీ స్థానాలకు 10 చోట్ల నామినేషన్లు!

### తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి

ప్రజా భూమి ప్రతినిధి, వాకాడు




తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సందడి నెలకొంది.ఈరోజు మండలంలోని మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు గాను తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 10 స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం.వాకాడు, కొండాపురం, బాలిరెడ్డిపాలెం, జమీన్ కొత్తపాలెం, నెల్లిపూడి, కల్లూరు, దుగరాజపట్నం, పూడిరాయదొరువు, నిడుగుర్తి, తిరుమూరు గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది.మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాల్లో 10 స్థానాలకు నామినేషన్లు దాఖలు కావడంతో స్థానిక రాజకీయాల్లో ఎన్నికల వేడి మొదలైంది. మిగిలిన స్థానానికి సంబంధించిన నామినేషన్ వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్నికల వేళ పోలీసుల ముందస్తు చర్యలు.. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి హౌస్ అరెస్ట్!

### వెంకటగిరిలో నివాసం వద్దకు చేరుకుని నోటీసులు జారీ చేసిన పోలీసులు?

ప్రజా భూమి ప్రతినిధి, వాకాడు



వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని బుధవారం వెంకటగిరిలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేసినట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.పోలీసులు రాంకుమార్ రెడ్డి నివాసానికి చేరుకుని నోటీసులు అందజేసిన అనంతరం హౌస్ అరెస్ట్ చేసినట్లు స్థానికుల సమాచారం.

# ఎన్నికల ప్రక్రియలో పీవో, ఏపీవోల పాత్ర కీలకం

- ఎస్ఈసీ నిర్దేశించిన ప్రమాణాలతో విధులు నిర్వర్తించాలి
- శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: ఎన్నికల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారులు (పీవోలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీవోలు) కీలక పాత్ర పోషిస్తారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా బుధవారం తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వీఎంసీ ఎన్నికల పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ సమయంలో, ఆ తర్వాత నిర్వర్తించాల్సిన విధుల్లోని ప్రతి అంశంపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో వివరించిన విధివిధానాలపై క్షుణ్ణంగా అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. పోలింగ్ బృందం సభ్యుల మధ్య పటిష్ట సమన్వయం ద్వారా ప్రక్రియను విజయవంతంగా ముగించవచ్చని పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా బ్యాలెట్ బాక్సు, బ్యాలెట్ పేపర్, పోలింగ్ మెటీరియల్, ఓటింగ్ ప్రక్రియ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల చట్టాల అమలుతో పాటు నిర్వహించాల్సిన రిజిస్టర్లు, అందించాల్సిన నివేదికలపైనా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణ్ణంగా వివరించారు. శిక్షణ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి డా. డి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి

### పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,నందిగామ:



మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. నందిగామ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత నందిగామ జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన కలెక్టర్, ఓటర్లు తమ పోలింగ్ బూత్‌లను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నందిగామ కె.వి.ఆర్. కళాశాలలో సిద్ధం చేస్తున్న స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, స్ట్రాంగ్ రూముల్లోని కిటికీలను చెక్కలతో కాకుండా పూర్తిగా ఇటుకలతో మూసివేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ప్రజలకు, సిబ్బందికి వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన సూచిక బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలని ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు నియమావళిపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో జి.అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, నందిగామ, చందర్లపాడు ఎంపీడీవోలు, నందిగామ రూరల్ సీఐ, సర్వే శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియలకు పగడ్బందీ ఏర్పాట్లు

## పోలవరం జిల్లా కలెక్టర్ కె దినేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం
జడ్పీటీసీల ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ప్రశాం త మైన వాతావరణం లో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వ హిం చాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంకాలం స్థానిక రంపచోడవరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జడ్పిటిసిల నామినేషన్ ప్రక్రియను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీ లించి, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ,ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాం తంగా, పారదర్శకంగా నిర్వహించేందు కు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రంపచోడవరం సబ్ కలెక్టర్ డి. పృథ్వి రాజ్ కుమార్, జడ్పీ సి ఈ ఓ పురుషోత్తం ,డి అర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రత్నాకర రావు,డ్వామా పి డి రామ్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి
రంపచోడవరం



రంపచోడవరం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరుగుతున్న ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, ప్రక్రియ నిర్వహణ తీరును సమీక్షించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

రంపచోడవరం మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. వీటిలో ఐదు ఎస్టీ జనరల్, నాలుగు ఎస్టీ మహిళలు, ఒకటి అన్‌రిజర్వ్‌డ్ జనరల్, మరొకటి అన్‌రిజర్వ్‌డ్ మహిళకు కేటాయించినట్లు వివరించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమకు కేటాయించిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, పరిశీలన సమయంలో ఎన్ని కల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు ఎదురైతే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం కలెక్టరేట్ టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 4225, జిల్లా పరిషత్ కార్యాలయ నంబర్ 94411 23704, రంపచోడవరం మండల కంట్రోల్ రూమ్ నంబర్లు 63006 11241, 63051 80978 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి షేక్ అహ్మద్ షరీఫ్, సహాయ రిటర్నింగ్ అధికారులు పి.వి.వి.ఎస్. ప్రసాద్, సి.హెచ్. బాలాజీ తదితరులు పాల్గొన్నారు .

# కూటమి అభ్యర్థిగా తొలి నామినేషన్ దాఖలు

### కూనవరం ఎంపీటీసీ (1) అభ్యర్థిగా కొయ్యల కనక లక్ష్మి ప్రసన్న





ప్రజాభూమి ప్రతినిధి కూనవరం
మండలంలోని నేచర్ గ్రామపంచాయతీ పరిధిలో మొదటి ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి అభ్య ర్థిగా కొయ్యల కనక లక్ష్మి ప్రసన్న తొలి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, కూటమి నాయకులు తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుం టానని తెలిపారు కుటమి, అభివృద్ధి, సంక్షేమ పథకాలే తన విజయానికి బాటలు వేస్తాయని తెలి పారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, గ్రామ అభి వృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ మండల అధ్య క్షులు ఎడవల్లి భాస్కరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు రవి, టీడీపీ సీనియర్ నాయకులు ప్రకాష్ రావు, సో మక సత్యనారాయణ, రసూల్, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, మాజీ సర్పంచ్ హే మంత్ గాంధీ, పండు, ఎలాజీ, గంపల ప్రశాంత్, మేడిది నాగార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక బరి లో సిపిఐ సింగిల్ ఫైట్



ప్రజా భూమి ప్రతినిధి కూనవరం
స్థానిక ఎన్నికల బరిలో కూనవరం మండలంలో సిపిఐ పార్టీ సింగిల్ గా పోటీ చేస్తుందని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు ప్రకటించారు. కొండ్రా జు పేటలో మంగళవారం ఈ మేరకు పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జడ్పిటిసి స్థానానికి, టేకులబోరు, కోండ్రాజుపేట ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తామని ప్రకటించారు. ఏ పార్టీతో పొత్తు లేకుండా ప్రజల వద్దకు వెళ్తామని, పాలకపక్షం, ప్రతిపక్ష పార్టీలు ముంపు మండలాల నిర్వాసితులను చేస్తున్న మోసాలను వివరిస్తామని అన్నారు. పెరిగిన నిరుద్యోగం, నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ విద్యుత్ ధరలు, అభివృద్ధికి నోచుకోని గ్రామాలు, అధ్వానంగా ఉన్న రహదారులు, ప్రభుత్వ కార్యాలయాలలో పెరిగిపోయిన అవినీతి ఇలా ప్రతి విషయంలో ప్రజలు అసహనంతో ఉన్నారని వారంతా సిపిఐ కి తోడుగా నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పోరాటంలో సిపిఐ తో కలిసివచ్చే వారిని కలుపుకు పోతామని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో లంబు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జుట్టుక సూర్యచంద్రరావు, సోడే కన్నారావు, సోడే దివాకర్, కురసం సునీత, సోడే విజయ, బుడుపుడి వెంకటేశ్వర్లు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



100 మీటర్ల దూరంలోనే బారికేడ్లు.. అభ్యర్థితో పాటు మరొకరికే అనుమతి

# నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల
నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు పోలీసు లు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ కేంద్రం వద్ద భద్ర తా ఏర్పాట్లను సీఐ ఎం. గజేంద్ర కుమార్ పరిశీలించి, బందో బస్తు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలను కచ్చి తంగా పాటించాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నామినేషన్ కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ర్యాలీగా వచ్చినా బారికేడ్ల వద్దే నిలిపివేస్తామని, నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థితో పాటు మరొకరికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని పోలీసులు తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సీఐ సూచించారు.నామినేషన్ కేంద్రం వద్ద అడ్డతీగల ఎస్సై బి. వినోద్, దుచ్చెర్తి ఎస్సై పార్థసారథి సిబ్బందితో బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

# తుంగమడుగులలో ఘనంగా శరన్నవరాత్రుల ముగింపు వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల



వెయ్యి మందికి పైగా భక్తులకు మహా అన్నదానం



అడ్డతీగల మండలం తుంగమడుగుల గ్రామంలో శరన్నవరాత్రుల ముగింపు వేడుక లు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.కోటి సత్యనారాయణ, కోటి తదితర దాతలు, గ్రామస్తుల సహకారంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి తీర్థప్రసాదంగా భావించి భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరిస్తూ, అన్నదానానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. గ్రామస్తుల ఐక్యత, దాతల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# అనుమతులు లేకుండా మారుజాతి కలప తరలింపు.. వ్యాన్ పట్టివేత





రూ.88 వేల విలువైన కలప స్వాధీనం.. కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల
అనుమతులు లేకుండా మారుజాతి కలపను తరలిస్తున్న ఐసర్ వ్యాన్‌ను అటవీశాఖ అధికారులు పట్టుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ తనిఖీల్లో రూ.88 వేల విలువైన కలపను స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. రాయపల్లి సమీప ప్రాంతం నుంచి ఏపీ 16 టీజీ 3843 నంబరు గల ఐసర్ వ్యాన్‌లో మారుజాతి కలపను తరలిస్తున్నట్లు సబ్ డీఎఫ్ఓ సుబ్బారెడ్డికి సమా చా రం అందింది. దీంతో ఆయన రేంజర్ శ్రీనివాసరావుకు సమాచారం అందించగా, ఆయన ఆదేశాల మేరకు డీఆర్ఓ యోగేంద్ర తన సిబ్బందితో కలిసి కలపను తరలిస్తున్న వ్యాన్‌ను వెంబడించి పట్టు కున్నారు.వ్యాన్‌తో పాటు కలపను స్వాధీనం చేసుకుని అడ్డతీగల అటవీశాఖ కార్యాలయానికి తరలిం చారు. పట్టా భూమిలోని మారుజాతి కలపను అవసరమైన అనుమతి పత్రాలు లేకుండా రవాణా చేస్తున్న కారణంగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు డీఆర్ఓ యోగేంద్ర తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధికి భవానీలు



గొరగుమ్మి నుంచి గురుభవాని కోసూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భవానీల పయనం

ప్రజాభూమి ప్రతినిధి, గంగవరం :
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గొరగుమ్మి గ్రామంలో భవానీ మాలలు ధరించి దీక్ష చేపట్టిన భక్తులు మంగళవారం భక్తిశ్రద్ధలతో విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దర్శనానికి బయలుదేరారు గురుభవాని కోసూరి వెంకటరెడ్డి అధ్యక్షతన భవానీల బృందం అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణంలో యాత్రను ప్రారంభించింది దీక్షలో భాగంగా గ్రామంలోని వివిధ ఆలయాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకునేందుకు భవానీలు ప్రయాణమయ్యారు అమ్మవారి ఆశీస్సులతో దీక్షను విజయవంతంగా ముగించుకోవాలనే సంకల్పంతో భక్తులు ఈ యాత్ర చేపట్టారు భవానీ మాలధారణతో నియమ నిష్ఠలు పాటిస్తూ అమ్మవారిపై అపారమైన భక్తి విశ్వాసాలతో సాగుతున్న ఈ ఆధ్యాత్మిక యాత్ర గ్రామంలో భక్తిభావాన్ని నింపింది.

# జనసేన పార్టీని వీడలేదు.. తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు: సిద్ధు కింతాడ

బీజేపీలో చేరినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు.. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధం



ప్రజాభూమి ప్రతినిధి గోకవరం
తాను జనసేన పార్టీని వీడి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని జనసేన నాయకుడు కింతాడ సింధురాజు (సిద్ధు) స్పష్టం చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేట నియోజకవర్గం, గోకవరం మండ లం, కామరాజుపేట పంచాయతీ పరిధిలోని కామరాజు పేట–2 ప్రాంతానికి చెందిన తాను జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల విశ్వాసంతో పార్టీలో కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. 2019లో జనసేన పార్టీ తరపున ఎంపీటీసీ–2 స్థానానికి పోటీ చేసినట్లు గుర్తుచేశారు.ఇటీవల తాను బీజేపీలో చేరినట్లు, ఆ పార్టీలో బూత్ లెవల్ ఆఫీసర్ (BLO)గా బాధ్యతలు చేపట్టినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

ఈ ప్రచారంలో వాస్త వం లేదని, నిర్ధారణ లేని సమాచారంతో తన రాజకీయ ప్రస్థానంపై అపోహలు సృష్టించడం బాధాకరమని పేర్కొన్నారు.తన రాజకీయ అనుబంధంపై వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచారాలను నమ్మవద్దని, ఇతరులకు వ్యాప్తి చేయవద్దని జనసేన శ్రేణులను కోరారు. తన వ్యక్తిగత రాజకీయ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు భావిస్తున్న వ్యక్తుల వివరాలను సేకరించి, సంబంధిత ఆధారాలతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిద్ధు కింతాడ వెల్లడించారు. తన రాజకీయ అనుబంధంపై సందేహాలుంటే నేరుగా తనను

# పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీఐ గజేంద్రకుమార్

## అడ్డతీగల మండలంలో 42 పోలింగ్ కేంద్రాలు.. నాలుగు సెన్సిటివ్ కేంద్రాలు



ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల
అడ్డతీగల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను సీఐ ఎం. గజేంద్రకుమార్, ఎస్ఐ బి. వినోద్ తనిఖీ చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ గజేంద్రకుమార్ మాట్లాడుతూ.. అడ్డతీగల మండలంలో మొత్తం 42 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వాటిలో నాలుగు సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని, ఎలాంటి రాగద్వేషాలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.



# కృష్ణునిపాలెం వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థిగా గెడ్డం అనిల్ ఖరారు!

ప్రజాభూమి ప్రతినిధి గోకవరం
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కృష్ణునిపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా గెడ్డం అనిల్ ఖరారయ్యారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ, కృష్ణునిపాలెం ప్రాంతాలకు చెందిన వైసీపీ ముఖ్య నాయకులు, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమావేశమై చర్చించిన అనంతరం అనిల్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఈ సమావేశం నిర్వహించారు. యువకుడిగా, ఉత్సాహవంతుడిగా, పార్టీ పట్ల నిబద్ధత కలిగి ఉండటంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా గెడ్డం అనిల్‌ను గుర్తించి ఎంపీటీసీ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు నాయకులు తెలిపారు. అనంతరం దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకుల సమక్షంలో గెడ్డం అనిల్‌కు నామినేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా గెడ్డం అనిల్ మాట్లా డుతూ. తనపై నమ్మకం ఉంచి ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన మండల, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమా నులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను చిన్నవాడినైనా తనను గుర్తించి ఎన్నికల బరిలో నిలిపినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తన సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గంగవరం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

## విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన పోలీసు సిబ్బంది



ప్రజాభూమి ప్రతినిధి గంగవరం:
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయుధ పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఎస్సై వెంకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పోలీసు శాఖలో విధులు నిర్వహించేందుకు ఉపయోగించే ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గాదేవిని ఆరాధించారు ఈ సందర్భంగా పురోహితులు శాస్త్రోక్తంగా దుర్గాదేవి పూజ,ఆయుధ పూజ కార్యక్రమాలను నిర్వహించారు విజయదశమి పర్వదినం సందర్భంగా ఆయుధాలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందని,విధి నిర్వహణలో ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా సిబ్బంది సంకల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వీరాజు రైటర్ హెచ్ సి పుందరి నాథ్ పీసీ ప్రభ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి



# స్థానిక సంస్థల ఎన్నికలకు కృష్ణా జిల్లా యంత్రాంగం సన్నద్ధం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**
**26 జడ్పీటీసీ, 352 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు.. నవంబర్ 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు**
**పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడుతో కలిసి వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణా జిల్లాలో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టామని వెల్లడించారు.బుధవారం సాయంత్రం మచిలీపట్నంలోని కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి, ఇతర ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కృష్ణా జిల్లాలో 26 జడ్పీటీసీ, 352 ఎంపీటీసీ స్థానాలకు అక్టోబర్ 21న నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, అక్టోబర్ 24న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అప్పీల్ దాఖలు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపీటీసీ నామినేషన్లకు ఆర్డీఓలు, జడ్పీటీసీ నామినేషన్లకు జిల్లా కలెక్టర్ అప్పీలేట్ అథారిటీలుగా వ్యవహరిస్తారని, అప్పీళ్ల పరిష్కారానికి అక్టోబర్ 26వ తేదీ వరకు గడువు ఉంటుందని వివరించారు. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 27వ తేదీ వరకు అవకాశం ఉందని, నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన నామినేషన్లను మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన నామినేషన్లను ఆయా మండల స్థాయిలో స్వీకరించేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభమైందని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 1,266 పోలింగ్ కేంద్రాలను 754 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను చేపట్టామని, సుమారు 9,115 మంది పోలింగ్ సిబ్బంది అవసరమవుతారని అంచనా వేసి వారి జాబితాను సిద్ధం చేశామని కలెక్టర్ వివరించారు. ఒకటి రెండు రోజుల్లో సిబ్బందికి విధుల కేటాయింపు చేపడతామన్నారు.ఎన్నికల నిర్వహణకు 2,786 బ్యాలెట్ బాక్సులు అవసరమవుతాయని అంచనా వేయగా, సుమారు 3,000 బ్యాలెట్ బాక్సులను ఇప్పటికే సమకూర్చుకున్నామని తెలిపారు. ఇతర పోలింగ్ సామగ్రి సేకరణ ప్రక్రియ కూడా తుది దశలో ఉందన్నారు. ఎన్నికల పర్యవేక్షణకు సుమారు 100 మంది జోనల్ అధికారులు, 170 మంది రూట్ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు 27 బృందాలు, 27 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, 27 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 27 వీడియో సర్వైలెన్స్ బృందాలను ఇప్పటికే నియమించి విధుల్లోకి పంపినట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక వ్యయ పరిశీలకుడిని, ఒక సాధారణ పరిశీలకుడిని నియమించిందని వెల్లడించారు.జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, సులభంగా చేరుకునేందుకు అనువైన మార్గం, తాగునీరు, విద్యుత్, అవసరమైన ఫర్నిచర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

### ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు

జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ, మచిలీపట్నం నగరపాలక సంస్థతో పాటు పెడన, ఉయ్యూరు మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు పోలీసు బలగాలను సిద్ధం చేశామని తెలిపారు. సుమారు 100 పోలింగ్ స్టేషన్ ప్రాంతాల్లోని 120 డివిజన్లు, వార్డులకు సంబంధించి మొత్తం 241 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేశామని, తగినంత పోలీసు బలగాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. రూట్ కంట్రోల్ పార్టీలను ఏర్పాటు చేశామని, మొబైల్ పోలీసు బృందాల కదలికలను కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. డ్రోన్లు, బాడీ వార్న్ కెమెరాలను వినియోగించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో వీడియో చిత్రీకరణ చేపడతామని వివరించారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఒకే దశలో నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని 1,266 పోలింగ్ కేంద్రాలను 754 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. వీటిలో 73 ప్రాంతాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 170 ప్రాంతాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామని వివరించారు. మిగిలిన 505 ప్రాంతాలను సాధారణ విభాగంలో వర్గీకరించినట్లు పేర్కొన్నారు. అవనిగడ్డ ప్రాంతంలో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న ఆరు ప్రాంతాల్లోనూ తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో గుడివాడ, ఉయ్యూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో నిర్వహించేందుకు భద్రతా ప్రణాళిక సిద్ధం చేశామని, సుమారు 1,400 వార్డులకు సంబంధించి అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ రోజు నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాల వరకు నిరంతర భద్రత కల్పించేలా జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేపట్టామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు ప్రజల దైనందిన అవసరాలు, స్థానిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకుని సమర్థులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని కోరారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రశాంతంగా ఎన్నికల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఎవరైనా కావాలని అలజడి సృష్టించేందుకు ప్రయత్నించినా, పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, నిరాధార వార్తలు, ప్రజలను తప్పుదోవ పట్టించే పోస్టులు చేయవద్దని సూచించారు. ఏదైనా సంఘటనకు సంబంధించిన సమాచారం ప్రచురించే ముందు వాస్తవాలను నిర్ధారించుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని కోరారు. తప్పుడు సమాచారం ద్వారా శాంతిభద్రతల సమస్యలు సృష్టించే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియాలో అనామకంగా పోస్టులు చేసినా బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతమయ్యేలా సహకరించాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా విజయ దశమి వేడుకలు

**రాజరాజేశ్వరి, విజయలక్ష్మి దేవి అలంకారాల్లో అమ్మవారి దర్శనం**



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మచిలీపట్నంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అలంకరణలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు రాజరాజేశ్వరి దేవి, విజయలక్ష్మి దేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.విజయదశమి సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారిణులు, చిన్నారులు తమ నృత్యాభినయంతో ప్రేక్షకులను అలరించారు.అమ్మవారి ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కన్యకా పరమేశ్వరి ఆలయంలో విజయదశమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ యాజమాన్యం భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసింది.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి మచిలీపట్నం, ప్రతినిధి :





రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను జిల్లా పౌరసరఫరాల అధికారులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో సీఎస్ డీటీలతో పాటు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యక్షులతో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తాటి శివ రామప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచడం, రేషన్ దుకాణాల పనితీరును సమర్థవంతంగా నిర్వహించడం, ఈ-పాస్ యంత్రాల వినియోగం, రేషన్ కార్డుదారుల మొబైల్ నంబర్ల నమోదు వంటి అంశాలపై చర్చించారు.రేషన్ డీలర్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, వారికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులు సూచించారు. రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణ దరఖాస్తులు, అవసరమైన చెల్లింపులు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేషన్ డీలర్ల మొబైల్ నంబర్లను సంబంధిత సాంకేతిక వ్యవస్థలో నమోదు చేసి, వారికి అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించాలని ఆదేశించారు.రైతు బజార్లలో ధాన్యం కొనుగోలు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులు సూచించారు. ప్రస్తుతం బియ్యం మార్కెట్లో బియ్యం ధరలు అధికంగా ఉన్న నేపథ్యంలో రేషన్ కార్డుదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బీపీఎల్ కార్డుదారులకు కిలో బియ్యాన్ని రూ. 49 చొప్పున, కేఎన్ఎం రకం బియ్యాన్ని కిలో రూ.50 చొప్పున అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం విక్రయాలు చేపట్టాలని సూచించారు. బియ్యం కొనుగోలు, నిల్వలు, పంపిణీ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని, రేషన్ డీలర్లకు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర సేవలపై అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించేందుకు సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మొదటి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

**రిటర్నింగ్ అధికారి చంద్రశేఖర్**

ప్రజా భూమి ప్రతినిధి కూనవరం
మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా మండలంలో 8 ఎంపీటీసీలకు గాను మొదటి రోజు నాలుగు నామినేషన్ దాఖలు అయినట్టు అందులో మూడు ప్రదేశాల నుండి మొదటిది కూనవరం ఒకటి సోడే మహేంద్ర కుమార్ వైసిపి, కూనవరం రెండు కొయ్యల కనక లక్ష్మీ ప్రసన్న టిడిపి, వెంకటాయపాలెం నుండి దన్నూరి రమాదేవి టిడిపి, ఆర్కూర్ నుండి సోమక సత్యనారాయణ టిడిపి, మూడు ప్రదేశాల నుండి నాలుగు నామినేషన్లు వచ్చాయి అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి చంద్రశేఖర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధర్మేందర్ ఎంపీడీవో జగన్నాథ రావు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.




# పోలీసుల త్యాగాలు, అంకితభావం చిరస్మరణీయం

ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం





విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ పోలీసులు చూపుతున్న అంకిత భావం అభినందనీయమన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం ప్రజలకు పోలీసు సేవలు అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో రవాణా, భౌగోళిక పరిస్థితులు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ పోలీసు వ్యవస్థను విస్తరిస్తున్నామని, గుర్తేడు వంటి మారుమూల ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ఎదురైన పరిస్థితులు ఇందుకు ఉదాహరణగా నిలుస్తాయని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల పాత్ర కీలకమని, వారి సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1960 నుంచి ఈ సంస్మరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు.
దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది త్యాగాలను స్మరించుకోవడంతోపాటు, వారి కుటుంబాలకు సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ జావళి, డీఎస్పీలు అష్రఫ్ అలీ, సీతారామ్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు.

# పోలవరం జిల్లాలో తొలి రోజు 29 ఎంపీటీసీ నామినేషన్లు

**జడ్పీటీసీ స్థానాలకు తెరుచుకోని నామినేషన్ల ఖాతా**



PROFORMA - I (a) - REPORT ON FILI[NG]
To be sent everyday from the date fixed for receipt of Nominati[ons]

| Sl.No. | Name of the District | Name of the Mandal | No of MPTCs going to Poll | No of Nominations Filed today (21.10.2026) | Cumulative Total No. of Nominations | AA |
|---|---|---|---|---|---|---|
| 1 | Polavaram | Addateegala | 11 | 0 | 0 | 0 |
| 2 | Polavaram | Agency Gangavaram | 7 | 0 | 0 | 0 |
| 3 | Polavaram | Chintoor | 12 | 12 | 12 | 0 |
| 4 | Polavaram | Devipatnam | 8 | 5 | 5 | 0 |
| 5 | Polavaram | Gurthedu | 4 | 0 | 0 | 0 |
| 6 | Polavaram | Kunavaram | 8 | 4 | 4 | 0 |
| 7 | Polavaram | Maredumilli | 6 | 0 | 0 | 0 |
| 8 | Polavaram | Rajavommangi | 11 | 3 | 3 | 0 |
| 9 | Polavaram | Rampachodavaram | 11 | 4 | 4 | 0 |
| 10 | Polavaram | VR Puram | 7 | 0 | 0 | 0 |
| 11 | Polavaram | Y Ramavaram | 4 | 0 | 0 | 0 |

ప్రజాభూమి ప్రతినిధి పోలవరం
జిల్లా పోలవరం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తొలిరోజు ఎంపీటీసీ స్థానాలకే పరిమితమైంది. జిల్లాలోని 12 మండలాల పరిధిలో ఉన్న 101 ఎంపీటీసీ స్థానాలకు గాను 29 నామినేషన్లు దాఖలయ్యాయి. మరోవైపు, జడ్పీటీసీ స్థానాలకు తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.మండలాల వారీగా నమోదైన వివరాల ప్రకారం చింతూరు మండలంలో అత్యధికంగా 12 నామినేషన్లు దాఖలయ్యాయి.
దేవీపట్నంలో ఐదు, కూనవరంలో నాలుగు, రంపచోడవరంలో నాలుగు, రాజవొమ్మంగిలో మూడు, ఏటపాకలో ఒక నామినేషన్ నమోదైంది. అడ్డతీగల, ఏజెన్సీ గంగవరం, గంగవరం, మారేడుమిల్లి, వై.రామవరం మండలాల్లో ఎంపీటీసీ స్థానాలకు తొలిరోజు నామినేషన్లు దాఖలు కాలేదు.తొలిరోజు మొత్తం 29 ఎంపీటీసీ నామినేషన్లు నమోదైనప్పటికీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు రాకపోవడం గమనార్హం. నామినేషన్ల స్వీకరణకు ఇంకా గడువు ఉండటంతో తదుపరి రోజుల్లో అభ్యర్థుల దాఖలు చేసే నామినేషన్లపై ఆసక్తి నెలకొంది.

# 516 జాతీయ రహదారిపై పశువుల సంచారం

**చీకట్లో రహదారిపైనే పశువులు..**
**ప్రమాదాలపై వాహనదారుల ఆందోళన**
**సంచారాన్ని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజల విజ్ఞప్తి**





రాజవొమ్మంగి ప్రజా భూమి
రాజవొమ్మంగి మండల కేంద్రం మీదుగా వెళ్లే 516 జాతీయ రహదారిపై పశువుల సంచారం వాహనదారులకు ఇబ్బందిగా మారుతోంది. ముఖ్యంగా రాత్రివేళ పాడి పశువులు రహదారిపైకి వచ్చి పడుకుంటుండటంతో వాహనదారులు భయాందోళనల మధ్య ప్రయాణిస్తున్నారు. చీకట్లో పశువులు కనిపించకపోవడం, అకస్మాత్తుగా ఎదురుపడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరిగితే కుటుంబాలకు తీరని నష్టంరోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణం కోల్పోతే ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోతుంది. కుటుంబ పోషణకు ఆధారమైన ఉద్యోగి లేదా కూలీ మరణిస్తే, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే 516 జాతీయ రహదారిపై ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రహదారిపై పశువుల సంచారాన్ని కూడా ప్రమాదాల నివారణలో భాగంగా పరిగణించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.వాహనదారుల భద్రతపై సమగ్ర దృష్టి అవసరం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తూ హెల్మెట్ ధరించడం, వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవడం వంటి అంశాలపై నిబంధనలు అమలు చేస్తున్నారు. అయితే రహదారిపై పశువులు సంచరించకుండా చూడటం కూడా ప్రమాదాల ముప్పును తగ్గించడంలో కీలకమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పశువుల యజమానులు వాటిని రహదారిపై వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించి, యజమానులకు అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.జిల్లా యంత్రాంగం స్పందించాలని విజ్ఞప్తి516 జాతీయ రహదారిపై పశువుల సంచారాన్ని నియంత్రించగలిగితే ప్రమాదాల ముప్పు తగ్గుతుందని స్థానిక గిరిజన ప్రజలు వాపోతున్నారు. వాహనదారుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖల అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించాలని కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే నివారించడం ముఖ్యం. పశువుల సంచారాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుని, జాతీయ రహదారిపై సురక్షిత ప్రయాణానికి అవకాశం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి
జనరల్ 13
గురువారం 22, అక్టోబరు 2026

# ఆత్రేయపురం జడ్పీటీసీ టికెట్ పార్టీ కార్యకర్తకా.. ఖర్చు పెట్టేవారికా?



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం మండల జెడ్పీటీసీ స్థానం ఎస్సీ జనరల్‌కు రిజర్వు కావడంతో రాజకీయ వర్గాల్లో ఎన్నికల సందడి ఊపందుకుంది. ముఖ్యంగా కూటమి అభ్యర్థి ఎంపిక విషయంలో నెలకొన్న పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. జెడ్పీటీసీ టికెట్‌ను కూటమి తరఫున నలుగురు ఆశావహులు కోరుతున్నట్లు సమాచారం. వీరిలో ఒక్కొక్కరు తమ బలాబలాలను చూపించడంతో పాటు ఎన్నికల ఖర్చుకు కూడా వెనుకాడబోమని చెప్పుకుంటున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కొందరు ఆశావహులు సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇదే సమయంలో మండలంలోని పలువురు ముఖ్య నాయకులు తాము మద్దతు ఇస్తున్న అభ్యర్థికే టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కో నాయకుడు ఒక్కో అభ్యర్థి వైపు నిలవడంతో అభ్యర్థి ఎంపిక విషయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కూడా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక్కడ ఇంకో ప్రశ్న ఆ సామాజిక వర్గాల నుండి వినిపిస్తుంది, ఎస్సి రిజర్వ్ స్థానం కాబట్టే ఎంత మంది ఆశావహులు ఉంటే అందర్ని నామినేషన్ వెయ్యమనడం సామజిక వర్గాన్ని అవమానించినట్లే అంటున్నారు. ఇదే జనరల్ స్థానంలో అయితే ఆశావహులు అందర్నీ ఇలాగే నామినేషన్ వెయ్యమంటారా అంటూ ప్రశ్నిస్తున్నారు.

**ఐవీఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ**

నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభం కావడంతో అభ్యర్థి ఎంపికపై అధిష్ఠానం ఆదేశాల మేరకు ఐవీఆర్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరించి అనంతరం అభ్యర్థిని ఖరారు చేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు సమాచారం. అయితే నలుగురు ఆశావహులూ ముందుగా నామినేషన్లు దాఖలు చేసి, అనంతరం పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి మద్దతుగా మిగిలిన వారు ఉపసంహరించుకోవాలని సూచిస్తే పరిస్థితి ఎలా ఉంటుందన్న చర్చ కూడా మొదలైంది. నామినేషన్ వేసిన తర్వాత మిగిలిన ముగ్గురు అభ్యర్థులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి విత్‌డ్రా అవుతారా? లేక తమ అనుచరులతో కలిసి స్వతంత్రంగా బరిలో నిలుస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆశావహుల్లో అసంతృప్తి పెరిగి ఎవరైనా స్వతంత్రంగా పోటీ చేస్తే కూటమి ఓట్లు చీలే అవకాశం ఉందన్న ఆందోళన కూడా కొందరు పార్టీ నాయకుల్లో వ్యక్తమవుతోంది.

**కష్టపడ్డా కార్యకర్తలకు గుర్తింపు ఎక్కడ?**

ఇదే సందర్భంలో పార్టీ కోసం కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తల నుంచి మరో ప్రశ్న వినిపిస్తోంది. "పార్టీ అధికారంలో లేని సమయంలో జెండా మోసిన కార్యకర్తకు ప్రాధాన్యమా? లేక ఎన్నికల సమయంలో భారీగా ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్న నాయకుడికే ప్రాధాన్యమా?" అని వారు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమానికి జనసమీకరణ చేస్తూ, రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూ, పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు పడిన కార్యకర్తలను పక్కనపెట్టి కేవలం ఆర్థికంగా బలంగా ఉన్నవారికి అవకాశమిస్తే క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించకుండా ఎన్నికల సమయంలో మాత్రమే ఆర్థిక బలంతో ముందుకు వచ్చే వారికి, సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తున్న నిబద్ధత కలిగిన కార్యకర్తలకు ఒకే విధంగా ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్న వాదన కూడా వినిపిస్తోంది.

**వ్యక్తిగత విభేదాల ప్రభావం పడకూడదంటున్న కార్యకర్తలు**

పార్టీ కోసం పనిచేస్తూ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినంత మాత్రాన నాయకత్వంతో విభేదాలు వచ్చిన కార్యకర్తలను పక్కనపెట్టడం పార్టీకి మేలు చేయదని పలువురు పేర్కొంటున్నారు. వ్యక్తిగత విభేదాలు, అభిప్రాయ భేదాలు పక్కనపెట్టి పార్టీ కోసం ఎవరు ఎంతకాలం పనిచేశారు? కష్టకాలంలో ఎవరు అండగా నిలిచారు? ప్రజల్లో ఎవరికి ఆదరణ ఉంది? అన్న అంశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థిని ఎంపిక చేయాలని కోరుతున్నారు.

**ఎమ్మెల్యే నిర్ణయంపైనే అందరి దృష్టి**

మొత్తం మీద ఆత్రేయపురం జెడ్పీటీసీ టికెట్ ఎవరికి దక్కనుందన్నది కూటమి శ్రేణుల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఆర్థిక బలం, నాయకుల మద్దతు, ప్రజాదరణ, పార్టీ పట్ల విధేయత---ఈ నాలుగు అంశాల్లో దేనికి అధిక ప్రాధాన్యం లభిస్తుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోసిన నిస్వార్థ కార్యకర్తకు గుర్తింపు ఇస్తారా? లేక ఎన్నికల ఖర్చును భరించే ఆర్థిక బలం ఉన్న "వైట్‌కాలర్" నాయకుడి వైపే మొగ్గుచూపుతారా? అన్నది తేలాల్సి ఉంది. అభ్యర్థి ఎంపికలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీసుకునే నిర్ణయం పార్టీ భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ బరిలో

# నలుగురు అభ్యర్థులు పోటి

- 32 వార్డుల్లో 69 మంది అభ్యర్థులు
- వైకాపా అన్ని వార్డుల్లో పోటీ
- ఐదు వార్డుల్లో స్వతంత్ర అభ్యర్థులు పోటీ
- టిడిపి 19 జనసేన 12 వార్డుల్లో పోటీ
- 27 చోట్ల ద్విముఖ,5 వార్డుల్లో త్రిముఖ పోటీ



రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ పదవికి నలుగురు అభ్యర్థులు నాలుగు పార్టీల నుంచి పోటీ పడుతున్నారు. నామినేషన్లు స్క్రూటిని తరువాత 9 మంది అభ్యర్థులు ఉండగా బుధవారం నామినేషన్లు విత్ డ్రాలు అనంతరం టీడీపీ నుంచి మేడిశెట్టి శేషారావు, వైకాపా నుంచి చింతపల్లి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నుండి కోట వరలక్ష్మి, బీఎస్పీ నుండి షేక్ ఆలీ నలుగురు అభ్యర్థులు పోటిలో ఉన్నారు.ఇది ఇలాఉండగా ప్రదానంగా టిడిపి అభ్యర్థి మేడిశెట్టి శేషారావు, వైకాపా అభ్యర్థి చింతపల్లి నాగేశ్వరరావు ల మధ్య పోటి జరగనుంది.

**టిడిపి 19 జనసేన 12 వార్డుల్లో పోటీ... 27 వార్డులో ప్రముఖ, ఐదు వార్డుల్లో త్రిముఖ పోటి.**

రామచంద్రపురం మున్సిపాలిటీ ఎన్నికల బరిలో బుధవారం నామినేషన్ ఘట్టం ముగిసేసరికి మున్సిపల్ చైర్మన్ బరిలో నలుగురు అభ్యర్థులు ఉండగా, 32 వార్డుల్లో 69 మంది అభ్యర్థులు ఆయా చోట్ల పోటి పడనున్నారు. వైకాపా నుండి మొత్తం 32 వార్డుల్లో అభ్యర్థులను సిద్ధం చేయగా, ఇందులో 27 చోట్ల ప్రధాన పార్టీ లైన వైకాపా, కూటమి పార్టీ అభ్యర్థులు మధ్య పోటీ జరగనుంది. ఇది ఇలా ఉండగా టీడీపీ 19 వార్డులు, జనసేన 12 వార్డుల్లో బిజెపి ఒక వార్డులో తమ తమ అభ్యర్థులను బరిలో దించింది.కూటమి పొత్తులో భాగంగా ఏడో వార్డు బీజేపీకి కేటాయించారు . అయితే ఏడవ వార్డులో బిజెపి అభ్యర్థి బరిలో ఉండగా, వైకాపా కూటమి అభ్యర్థులతో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడుతున్నారు.దీంతో 7,10,20,23,24, వార్డుల్లో త్రిముఖ పోటీ జరగనుంది. దీంతో రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో గల 32 వార్డుల్లో ఆసక్తికర పోటి జరగనుంది.

# ఎన్నికలకు సర్వం సిద్ధంగా ఉండాలి



ప్రజా భూమి బ్యూరో - ఏలూరు జిల్లా

ఏలూరు,నగరపాలక, పురపాలక సంఘాల పోలింగ్ నకు సర్వం సిద్ధం చేయాలనీ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల సాధారణ పరిశీలకులు మిరియాల వెంకట శేషగిరిబాబు అధికారులను ఆదేశించారు. నగరపాలక, పురపాలక సంఘాల పోలింగ్, కౌంటింగ్ జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీక రణ, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల సంసి ద్ధతపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, ఎన్నికల అధికారులు, సిబ్బందితో బుధవారం సాయంత్రం జూమ్ కాన్ఫరెన్స్‌లో శేషగిరి బాబు సమీక్షించారు. ఈ సందర్భంగా శేషగిరిబాబు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన ఏలూరు నగరపాలక సంస్థ, నూజివీడు, జంగారెడ్డిగూడెం పురపాలక సంఘాలకు ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా బాలెట్ పత్రాల ముద్రణకు చర్యలు తీసుకోవాలని, పోలింగ్‌నకు సంబంధించి పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ నగరపాలక, పురపాలక సం ఘాల పోలింగ్ నకు సర్వం సిద్ధం చేశామని, పోలింగ్ సిబ్బందికి మొదటి విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు జిల్లాలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనదని, ఇం దుకు సంబంధించి పోలింగ్ అధికారులకు మొదటివిడత శిక్షణకు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేశామన్నారు. నామినేషన్ స్వీక రణ, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, అసిస్టెంట్ కలెక్టర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆర్డీఓలు లక్ష్మి ప్రసన్న, రమణ, ఏలూరునగరపాలక సంస్థ కమీషనర్ ఏ. భాను ప్రతాప్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూరుశాతం గెలుపుతో పాటు భారీమెజార్టీలు : రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నూజివీడు మున్సిపల్ ఎన్నికలు వార్డు కౌన్సిలర్లు బరిలో నిలిచిన(టీడీపీ - జనసేన -బీజేపీ) కూటమి పార్టీ 36మంది అభ్యర్థులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి అధికారిక 'బి-ఫామ్'లను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూజివీడు పట్టణ పరిధిలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను డోరు టూ డోరు వెళ్ళి, ప్రతి ఓటరును కలిసి మద్దతును కూడగట్టాలని మంత్రి సూచించారు. నూరుశాతం గెలుపుతో పాటు భారీమెజార్టీలు సాధించి, రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమయం చాలా విలువైనది అని అభ్యర్థులు ప్రచారంలో వేగంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కౌన్సిలర్ల అధికారిక అభ్యర్థులు, వార్డునాయకులు, కార్యకర్తలు,అభిమానులు సమన్వయంతో పనిచేసి అన్ని వార్డులలో కూటమి అభ్యర్థులను భారీమెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు నియమావళికి లోబడి విస్తృత ప్రచారాలు నిర్వహించాలని, ప్రజలు సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని అభ్యర్థులకు మంత్రి కొలుసు పార్థసారథి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్-చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోటీలో ఉన్న అధికారిక కౌన్సిలర్లు అభ్యర్థులు, ముఖ్యనాయకులు, పట్టణ ప్రముఖులు, వార్డు నాయకులు, కూటమినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉట్టిపడేలా నవదుర్గ రూపాల బాలికలు





- మహిళలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ సుఖసంతోషాలు
- 9సంవత్సరాలలోపు బాలికలకు నవదుర్గల పూజలు
- ఐదు సంవత్సరాల నుండి ఏకధాటిక జరుగుతున్న కార్యక్రమాలు
- శ్రీరాంనగర్ కాలనీలో బిజెపి నేత వీరబాబు గృహంలో కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

మండల కేంద్రమైన కాజులూరు శ్రీరాంనగర్ కాలనీలో కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ఇంటి వద్ద జరిగిన నవదుర్గల రూపాలు సాంస్కృతి సాంఘిక సాంప్రదాయాలకు తొమ్మిది సంవత్సరాల లోపు గల బాలికలు వేషధారణ ఉట్టిపడేలా కనిపించారు. దీంతో ఈ సందర్భంగా వీర బాబు మాట్లాడుతూ మహిళలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ సుఖ సంతోషాలు అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయని తమ ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. ఓం శ్రీమాత్రే నమః, అష్టైశ్వర్య ప్రదాయిని, అష్టసిద్ధులకు మూల రూపం, అన్ని ఐశ్వర్యాలకు మూల కారణం, సాక్షాత్తు మహా శివుడే అష్టసిద్ధులు అమ్మవారి ఉపాసన ద్వారా ఆవాహను చేసుకోవడం, ఇలాంటి గొప్ప విషయాలు సాక్షాత్తు ప్రకృతి మాత శక్తిలో ఇమిడీకృతమై దుర్గాదేవి రూపాలలో మనకి అమ్మవారి దర్శనమిస్తూ ఉంటారు, అమ్మవారిని దీక్షగా కొలిచే ఒక మహా అద్భుతమైన కార్యక్రమం దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు, అలాంటి మహా పవిత్రమైన రోజుల్లో తొమ్మిది రోజులు ఉపవాస దీక్ష పట్టి, దీక్షానంతరం తొమ్మిదవ రోజున అమ్మవారు నవదుర్గల రూపాన తొమ్మిదేళ్ల వయసుకన్న తక్కువ గల బాలికలను నవదుర్గలుగా ఇంటికి ఆహ్వానం పలికి వారికి ఆద్యపాద్యాదులు సింహాసనాలు, పట్టు వస్త్రాలు ఆభరణాలు, నైవేద్యం దీపం ధూపం హారతి, తాంబూలం సమర్పించి, పాదనవస్కారం చేసుకునే, ఒక మహా ఘట్టం శ్రీ రామ నగర్ కాలనీలో సలాది వీరబాబు ఇంటి వద్ద మహా వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమం సనాతన ధర్మ వైభవాన్ని సూచిస్తూ ఒక ప్రగాఢ నమ్మకంతో లోక కళ్యాణం కోసం చేపట్టిన, వరుసగా ఐదో సారి ఇందు సంవత్సరాల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వీరబాబు పేర్కొన్నారు. ఆద్యంతం అమ్మవారు రూపాల్లో పూజింపబడే ఈ కార్యక్రమం మహిళా శక్తిని తెలిపే ఒక అద్భుతమైన కార్యక్రమం అని వీర బాబు అన్నారు. శ్రీ అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ హాజరై అమ్మవార్లను యధాశక్తి పూజించారు .మహిళలు దంపతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరికీ వీరబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాలకొల్లు నియోజకవర్గం జడ్పిటిసి, ఎంపీపీ అభ్యర్థులు ఖరారు

## పేర్లు ప్రకటించిన మంత్రి నిమ్మల



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం లోని పాలకొల్లు మండలం, ఎలమంచిలి మండలం, పోడూరు మండలం జడ్పిటిసి, ఎంపీపీ అభ్యర్థులను ఏపీ రాష్ట్ర జలవనరు ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం ఖరారు చేశారు. పాలకొల్లు జడ్పిటిసి అభ్యర్థిని గా మేడిది ఉషారాణి,పోడూరు మండలం జడ్పిటిసి అభ్యర్థినిగా దాసరి మిస్సమ్మ, పాలకొల్లు మండలం ఎంపీపీ అభ్యర్థి గా అంగర వీరభద్ర కుమార్, ఎలమంచిలి మండలం ఎంపీపీ అభ్యర్థులుగా పీతల శ్రీనివాస్, తాళ్ల నాగరాజులను మంత్రి నిమ్మల ఖరారు చేసి ప్రకటించారు.

# తొలిరోజు రావులపాలెంలో ఐదు నామినేషన్లు

## నాలుగు టీడీపీ, ఒక జనసేన అభ్యర్థి దాఖలు.



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. రావులపాలెం మండలంలో తొలిరోజు వివిధ ఎంపీటీసీ స్థానాలకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో నాలుగు తెలుగుదేశం పార్టీ తరఫున, ఒకటి జనసేన పార్టీ తరఫున అభ్యర్థులు సమర్పించారు. కొమరాజులంక 1వ ఎంపీటీసీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా గుర్రాల వెంకట సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. కొమరాజులంక 2వ ఎంపీటీసీ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా బద్దా పద్మ, బద్దా శిరీష నామినేషన్లు సమర్పించారు. వెదిరేశ్వరం 1వ ఎంపీటీసీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా కుడుపూడి దుర్గాభవాని, దేవరపల్లి 2వ ఎంపీటీసీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా గుబ్బల పద్మావతి నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి. విజయ భాస్కరరెడ్డి, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

# కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజాభూమి - బుట్టాయగూడెం

స్థానిక ఎన్నికలలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో కృషి చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. కూటమి భాగస్వామ్య పార్టీల సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో బుట్టాయిగూడెం మండలం కొవ్వాడ లోని టీడీపీ మండల అధ్యక్షుడు మొగపర్తి సొంబాబు నివాసంలో బుధవారం కూటమి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశమై అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కూటమి బలాబలాలు, అభ్యర్థుల సామర్థ్యం, ప్రజల్లో ఉన్న ఆదరణ, గెలుపు అవకాశాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేసే దిశగా నాయకులతో కసరత్తు చేశారు. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, ఐక్యతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే ధ్యేయంగా పనిచేయాలని నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నేతలు ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు, పోల్నాటి బాబ్జీ, కరాటం సాయి,గెడ్డమనగు రవికుమార్,పారేపల్లి రామారావు,శీలం వెంకటేశ్వరరావు,మెట్ట బుచ్చిరాజు,నాయుడు రామకృష్ణ గౌడ్,మొగపర్తి సోంబాబు,జయవరపు శ్రీ రామ్ మూర్తి, బొల్లిన నిర్మలా కిషోర్, చాత్రాతీ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి చేరిన సుంకోళ్ళు రహీం తండా వైఎస్ఆర్సిపి 25 కుటుంబాలు



**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

నూజివీడు మంత్రి క్యాంపుకార్యాలయంలో నూజివీడు మండలం సుంకోళ్ళు రహీం తండా గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాల సభ్యులు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో పార్టీ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థ సారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ ముఖ్యనాయకులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామాలు చేసి తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజాసమస్యలు పరిష్కారంలో చూపిస్తున్న చిత్తశుద్ధి, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి టీడీపీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్టీని నమ్ముకుని వచ్చిన నాయకులను, కార్యకర్తలను సముచిత రీతిలో గౌరవించి అండగా ఉంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు, రాంబాబు, మంగమ్మ, శారమ్మ, తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి సమక్షంలో టీడీపీలో చేరుట చాలా ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీబలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ప్రజాభూమి బ్యూరో - ఏలూరు జిల్లా**

స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను బుధవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను, ఈవిఎం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఫారం మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి



**ప్రజాభూమి బ్యూరో - ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు సంబంధించి పలు రాజకీయ పార్టీల అధినేతలు వారికి చెందిన అభ్యర్థులకు బి-ఫారం పత్రాలను జారీ చేసే అధికారిక ప్రతినిధి లేఖలు ఫారం- ఏ ను పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కి అందజేశారు. సదరు లేఖలలో అధికారికంగా తెలియజేసిన వారు సిఫారస్తు చేస్తూ జారీ చేసిన బి-ఫారం పత్రాల లేఖలను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## వేలేరుపాడులో ఘనంగా అమ్మవార్ల ఊరేగింపులు నిమజ్జనోత్సవాలు



**ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు**

దేవీ నవరాత్రులు పురస్కరించుకొని వేలేరు పాడు మండలంలోని పలు గ్రామాలలో కొలు వుతీరి తొమ్మిది రోజులు పాటు భక్తుల నుంచి పూజలు అందుకున్న అమ్మవార్ల ఊరేగిం పులు, నిమజ్జోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ విధంగా బుధవారం భూదేవి పేట, వేలేరుపాడు, రుద్రంకోట తదితర గ్రామాలలో అమ్మవార్ల ఊరేగింపులు మేళతా ళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు డాన్సుల తో అంగరంగ వైభవంగా పలు గ్రామాల గుండా కొనసాగి, పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనోత్సవాలను నిర్వహించారు.

## అట్టహసంగా కాపా శ్రీనివాస రావు నామినేషన్



**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సారధ్యంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తరుపున బోర్వంచ గ్రామ ఎంపీటీసీ గా బుధవారం మాజీ ఏ ఎం సీ చైర్మన్ శ్రీ కాపా శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త రావిచార్ల, పాత రావిచార్ల, రామన్నగూడెం, బోర్వంచ మరి యు కొన్నంగుంట గ్రామల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయటం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు యనమ దల వాసు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బుడి పుటి శ్రీనివాసరావు మాజీ ఎస్సీ సెల్ అధ్య క్షులు అరికోటి సంగీతరావు మండల తెలుగు యువతఅధ్యక్షులు చిన్నం రాజేష్ రావిచార్ల ఎంపీటీసీ అభ్యర్థి ముల్లంగి మోషే రావిచార్ల, రామన్నగూడెం, బోర్వంచ, కొన్నంగుంట గ్రామల పార్టీ అధ్యక్షులు, కాపా అభిమా నులు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడే ఛాన్స్ ఎన్ నినో దరిద్రం పోనుందా?




**ప్రజా భూమి బ్యూరో - ఏలూరు జిల్లా**

ఎల్ నినో కరువుతో తెలుగు రాష్ట్రాల్లో నీటి కష్టాలు వచ్చాయి. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. రాబోయే రోజుల్లో బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ తుఫాన్ ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో తీరం దాటవచ్చని.. ఇదే జరిగితే భారీ వర్షాలతో నీటి కష్టాలు తీరతాయని అంచనా వేస్తోంది వాతావరణ శాఖ.ప్రస్తుతం అంటే.. 2026, అక్టోబర్ 21వ తేదీ నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి సమీపంలో.. నైరుతి బంగాళాఖాతంలో.. సముద్ర మట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుంది. ఈ ఉపరితల ద్రోణి ప్రభావంతో అక్టోబర్ 24 లేదా 25 తేదీల్లో అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అక్టోబర్ 27వ తేదీ నాటికి అండమాన్ దగ్గర ఏర్పడే అల్పపీడనం బలపడి.. వాయుగుండంగా మారి మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని.. అక్టోబర్ 30వ తేదీ నాటికి ఇది తుఫాన్ గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు వివరిస్తున్నాయి. అక్టోబర్ 30వ తేదీ నాటికి తుఫాన్ గా మారి.. ఇది కోస్తా ఆంధ్ర నుంచి దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటొచ్చని అంచనా వేస్తుంది వాతావరణ శాఖ. ఇదే జరిగితే ఏపీలోని కోస్తా జిల్లాలు, తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని.. ఎల్ నినో కరువు నుంచి తెలుగు రాష్ట్రాలు బయటపడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ నిపుణులు. ప్రస్తుతం ఉపరితల ఆవర్తనంగా ఉన్న ఇది తుఫాన్ గా మారే అవకాశం ఉందా లేదా.. దీని ప్రభావం ఎంత వరకు ఉంటుంది అనేది ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని వాతావరణ శాఖ క్లారిటీ ఇస్తుంది.

## త్రిశక్తిపీఠంలో ముగిసిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



**ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం**

స్థానిక త్రిశక్తి పీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి. దసరా మహోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారికి అలంకరించిన వాహనాలపై, లలితా పారాయణ పఠనంతో, అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా అమ్మవారిని పూజించిన పసుపు, కుంకుమ, తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను బైనరు వాగులో ఆలయ అర్చకుడు ఉడత ఉమామహేశ్వరరావు వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రవేత్తంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## తాళ్లపూడి మండలంలో 11 నామినేషన్లు



**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఆర్వో జయరామలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి గాను మొదటి రోజు మొత్తం 11 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో టీడీపీ నుంచి 5, వైకాపా నుంచి 6 నామినేషన్లు వచ్చినట్లు ఆర్వో అమ్మిరాజు వెల్లడించారు.

## కోలాహలంగా చైర్మన్ అభ్యర్థి శేషారావు, కౌన్సిలర్లకు ఫారం-బి అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

రామచంద్రపురం మున్సిపాలిటీ ఎన్నికల నేప థ్యంలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఈ నెల 28న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కూటమి ప్రభుత్వం బలపరిచిన తెలుగుదేశం పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు టీడీపీ తరఫున పోటీ చేస్తున్న వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ తరఫున ఫారం-బి అందజేశారు. తెలుగుదే శం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి సీనియర్ నాయకుల చేతుల మీదుగా ఈ ఫారాలను అందించారు. మరో వైపు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావు తన ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. రామచంద్రపురం పట్ట ణంలోని వివిధ వాకింగ్ ట్రాక్లను సంద ర్శించి, ఉదయం నడకకు వచ్చిన ప్రజలను, గ్రౌండ్లకు వచ్చిన యువతను, ఇతర పట్టణ వాసులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటును వేసి, అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. చైర్మన్ అభ్యర్థి మేడిశెట్టి శేషారావుతో పాటు 32 వార్డుల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్య ర్థులు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల మద్దతు కోరారు.

## డీలిమిటేషన్ బిల్లుకు మద్దతిస్తారా? బీజేపీని వ్యతిరేకిస్తారా?

**ప్రజా భూమి ప్రతినిధి - విజయవాడ**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు మద్దతివ్వడంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారు. అలాగే కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులకు బహిరంగ మద్దతు తెలపడం జాతీయ రాజకీయాల్లో సరికొత్త రగడను రాజేసిం. గతంలో పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వానికి బేషరతుగా మద్దతు ఇచ్చి తప్పు చేశానని, చట్ట సవరణల విషయంలో పరోక్షంగా పశ్చాత్తాపపడిన జగన్, ఇప్పుడు నిజంగానే ఆచరణాత్మక వ్యతిరేకతను ప్రదర్శిస్తారా అనే చర్చ తీవ్రమవుతోం. ఈ నెల చివర్లో లేదా రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మోదీ ప్రభుత్వం అత్యంత కీలకమైన డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురాబోతోందనే ప్రచారంతో జగన్ తీసుకోబోయే స్టాండ్ ఆయన రాజకీయ భవిష్యత్తుకు కొలమానంగా మారనుం.వైఎస్సార్సీపీకి ప్రస్తుతం లోక్సభ మ, రాజ్యసభల్లో ఉన్న సభ్యుల సంఖ్య స్వల్పమే అయినప్పటికీ, రాజ్యసభలో సంకీర్ణ సమీకరణాలు , విపక్షాల ఐక్యతను చాటడంలో ఆ కొద్దిమం ఎంపీల ఓట్లు కూడా అత్యంత కీలకం కానున్నాయి. గత ఐదేళ్ల పాటు నల్లచట్టాలు, కీలకమైన బిల్లులు, డిప్యూటీ స్పీకర్ ఎన్నికల వరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వైఎస్సార్సీపీ వ్యూహాత్మక మద్దతు ఇస్తూ వచ్చిం. అయితే, ఏపీలో 2024 ఎన్నికల ఓటమి తర్వాత, టీడీపీ-జనసేనలతో బీజేపీ జట్టుకట్టడంతో జగన్ ఒంటరి అయ్యారు. ఇప్పుడు కేంద్రానికి మద్దతిచ్చి తప్పు చేశానా? అనే ఆలోచనలో ఉన్న జగన్, రాబోయే డీలిమిటేషన్ చట్టసభల బిల్లు విషయంలో ధైర్యంగా వ్యతిరేక ఓటు వేయగలరా అన్నదే అసలైన ప్రశ్నగా మారిం. ఈ విమర్శలు, సవాళ్ల మధ్య వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ మాత్రం డీలిమిటేషన్ , మహిళా బిల్లులకు సూత్రప్రాయంగా మద్దతు ఇస్తామని ఇప్పటికే కొన్ని వేదికలపై సూచనలు ఇచ్చిం. మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనలు దేశాభివృద్ధికి, దశాబ్దాల కల నెరవేర్చడానికి అవసరమైన ప్రాథమిక సంస్కరణలు అనే వ్యాఖ్యలతో వైఎస్సార్సీపీ ఎంపీలు సమర్థించుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోం. రాజకీయంగా బీజేపీకి వ్యతిరేకమని చెప్తూనే, ఇటువంటి ప్రజామోదయోగ్యమైన బిల్లులను రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాల కోసం మద్దతిస్తున్నాం అని జగన్ ప్రకటిస్తే, అది మళ్లీ ఆయన్ను పాత పరోక్ష మద్దతు వైఖరిలోనే నిలబెడుతుం. ఇక్కడే జగన్ మోహన్ రెడ్డి విశ్వసనీయతపై ప్రత్యర్థుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ఢిల్లీ వీధుల్లో బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలిపే ప్రొటెస్ట్ గ్రూపులకు, ఈసీ వ్యతిరేక ఉద్యమాలకు ట్విట్టర్ వేకగా బాహాట మద్దతు ఇవ్వడం, మరోవైపు పార్లమెంట్ భవనంలోకి వచ్చేసరికి అదే బీజేపీ తీసుకొచ్చే రాజ్యాంగ సవరణ బిల్లులకు అనుకూలంగా ఓటు వేయడం ద్వముఖ వైఖరిని ఎండగడుతోం. గతంలో తప్పు చేశానని జనం ముందు చెప్పడం, తీరా నిర్ణయాత్మక ఘట్టం వచ్చేసరికి మళ్లీ అదే తప్పును పునరావృతం చేయడం జగన్ రాజకీయ అనిశ్చితికి నిదర్శనం అని ప్రతిపక్షాలు ఎద్దేవా చేసే అవకాశం ఉం. మరో కోణంలో చూస్తే, జగన్ ముందు రెండు స్పష్టమైన మార్గాలు మాత్రమే మిగిలాయి. మొదటి.. తాము విధానపరంగా బీజేపీతో పూర్తిగా తెగతెంపులు చేసుకున్నామని నిరూపించుకోవడానికి ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి కీలక బిల్లును సూటిగా వ్యతిరేకించడం, తద్వారా జాతీయ స్థాయిలో ఇండియా కూటమి లేదా ఇతర తటస్థ విపక్షాల సరసన నిలవడం. రెండోది.. జాతీయ అంశాలు వేరు, ప్రాంతీయ రాజకీయాలు వేరు అని చెప్తూ, భవిష్యత్తులో కేసుల ఒత్తిడి , కేంద్ర యంత్రాంగం నుంచి ఉపశమనం కోసం బిల్లులకు మద్దతు నిరంతరం కొనసాగించడం. కానీ, రెండో మార్గాన్ని ఎంచుకుంటే మాత్రం మళ్లీ తప్పు చేశానని భవిష్యత్తులో చింతించాల్సి వస్తుందనే విమర్శలను ఆయన తప్పించుకోలేరు. బిల్లులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నైతిక రాజకీయాలకు, సిద్ధాంతపరమైన స్టాండ్కు అసలైన అగ్నిపరీక్షగా మారనున్నాయి. మాటల్లో బీజేపీ వైఖరిని, ఎన్నికల వ్యవస్థను తప్పుబడుతున్న జగన్, చేతల్లో పార్లమెంట్ వేదికగా ఓటింగ్ సమయానికి ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఈ నిర్ణయమే రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ జాతీయ స్థాయి రాజకీయ భవిష్యత్తును, మిత్రులెవరో శత్రువులెవరో తేల్చే కీలక ఘట్టం కానుంది.

## భక్తిశ్రద్ధలతో.. వేదమంత్ర ఘోషల నడుమ అమ్మవారి గ్రామోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



ఆగిరిపల్లిలోని శోభనాద్రి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వేదశాస్త్ర పాఠశాలలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారి గ్రామోత్స వాన్ని భక్తిశ్రద్ధలతో, వేదమంత్ర ఘోషల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం దేవతా హోమాలు, సువర్ణ వాహన సేవ, మహాపూర్ణాహుతి, అవభృథ స్నానం వంటి వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేద మంత్రాల పఠనం, సన్నాయి మేళాల మంగళ ధ్వనుల నడుమ అమ్మవారిని విశేషంగా అలం కరించి ఆగిరిపల్లి పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంతో పూజలు సమర్పించారు. గ్రామోత్సవం అనం తరం సంప్రదాయబద్ధంగా అమ్మవారి నిమ జ్జన కార్యక్రమాన్ని నిర్వహించడంతో శరన్నవ రాత్రి మహోత్సవాలు భక్తిమయ వాతావర ణంలో ముగిశాయి.

## కాజులూరులో 15 ఎంపీటీసీ నామినేషన్లు దాఖలు

**ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.**





స్థానిక సంస్థలు ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ ఎన్నికల సంబంధించి నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి ప్రారంభం కాగా కాజు లూరు మండల పరిధిలో 20 ఎంపీటీసీ స్థానా లకు గాను బుధవారం 25 నామినేషన్ దాఖ లు అయ్యాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీక రణ ప్రారంభం కాగా మొత్తం 15 నామినేష న్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్లను ఈనెల 23 సాయంత్రం 5.00 గంటల వర కు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 24.వ తేది నామినేషన్ల పరిశీలన నిర్వహించ బడుతుం దని, 27.వతేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని ఈసందర్భంగా తెలిపారు.

# మున్సిపల్ బరిలో 169 మంది..!

### -చైర్మన్ పీఠానికి 13 మంది.. -కౌన్సిలర్ స్థానాలకు 156 మంది

### -101 మంది నామినేషన్ల ఉపసంహరణ.. - రెండు వార్డులు టీడీపీ ఏకగ్రీవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ ఎన్నికల బరిలో అభ్యర్థుల తుది చిత్రం స్పష్టమైంది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ బుధవారంతో ముగియడంతో ఎన్నికల సమరం మరింత ఆసక్తికరంగా మారింది. మొత్తం 52 వార్డుల కౌన్సిలర్ స్థానాలకు 257 మంది నామినేషన్లు దాఖలు చేయగా, బుధవారం 101 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 156 మంది కౌన్సిలర్ స్థానాలకు పోటీలో నిలిచారు. మరోవైపు మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం 13 మంది బరిలో ఉండటంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. చైర్మన్ స్థానానికి తొలుత 16 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్లు వేసిన ఇద్దరు, తెలుగుదేశం పార్టీ తరఫున నామినేషన్ వేసిన ఒకరు ఉపసంహరించుకున్నారు. దీంతో చైర్మన్ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలో ఉండటంతో చైర్మన్ పీఠం ఎన్నికల ప్రచారంలో కీలక అంశంగా మారింది. తెలుగుదేశం పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న పురిడి మంజునాథ్ మంగళవారం పార్టీ బీ ఫారాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు. ఆయనతో పాటు టీడీపీ తరఫున కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు సైతం తమకు కేటాయించిన బీ ఫారాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. చైర్మన్ అభ్యర్థి మంజునాథ్‌తో కలిసి కౌన్సిలర్ అభ్యర్థులు బీ ఫారాలు అందజేయడం పార్టీ ఎన్నికల సన్నద్ధతను చాటింది. అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ అభ్యర్థిగా పోటీలో ఉన్న షాజియా బుధవారం ఎన్నికల అధికారులకు బీ ఫారాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ స్థానానికి బరిలో ఉన్న అమానుల్లా కూడా పార్టీ బీ ఫారాన్ని సమర్పించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు బీ ఫారాలు అందజేయడంతో చైర్మన్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల విషయంలో స్పష్టత ఏర్పడింది. మొత్తం 52 వార్డులకు గాను రెండు వార్డులను తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. మిగిలిన 50 వార్డుల్లో కూటమి అభ్యర్థులు పోటీలో నిలిచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ఈ 50 వార్డుల్లో తన అభ్యర్థులను బరిలోకి దించింది. దీంతో మిగిలిన వార్డుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. నామినేషన్ల ఉపసంహరణ పూర్తికావడంతో ఇక ప్రచార పర్వం ఊపందుకోనుంది. చైర్మన్ పీఠంతో పాటు కౌన్సిలర్ స్థానాలను దక్కించుకోవడంపై ప్రధాన పార్టీలు దృష్టి సారించనున్నాయి. పట్టణ ఓటర్లు ఎవరికి మద్దతు పలుకుతారన్నది ఎన్నికల ఫలితాల్లో తేలనుంది.

# చైర్మన్ స్థానంపై వైసీపీ గురి

### -బీఫారం సమర్పించిన షాజియా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రక్రియలో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఆ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియా బుధవారం తన బీఫారాన్ని ఎన్నికల అధికారికి సమర్పించారు. పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌కు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చేరుకున్న షాజియా, పార్టీ అందించిన బీఫారాన్ని ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. హిందూపురం పురపాలక సంఘంలో 52 వార్డులకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో చైర్‌పర్సన్ పీఠంపై ప్రధాన రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. ఇప్పటికే వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, తాజాగా షాజియా బీఫారం సమర్పించడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రక్రియలో మరో కీలక పరిణామంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల భాషా, నాగేంద్రబాబు, డాక్టర్ భాషా ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రశాంతంగా మున్సిపల్ నామినేషన్లు.. -పోలీసుల పనితీరుపై ప్రశంసలు
- హిందూపురం నియోజకవర్గంలోని ఎంపీపీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఖరారు
- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు
- టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బుధవారం హిందూపురంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ దాదాపు 99 శాతం ప్రశాంతంగా జరిగిందని ఎం.ఎస్. రాజు తెలిపారు. అక్కడక్కడ కొన్ని స్థానిక సమస్యలు మినహా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేస్తూ శాంతిభద్రతలను సమర్థవంతంగా నిర్వహిస్తోందని ప్రశంసించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకున్నారని విమర్శించారు. ఎన్నికలు సజావుగా సాగడం లేదంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న విమర్శలను ఆయన తప్పుబట్టారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి మాట్లాడే ముందు గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా, న్యాయబద్ధంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కూడా ప్రశాంత వాతావరణంలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఎం.ఎస్.రాజు వెల్లడించారు. హిందూపురం రూరల్ మండల పరిషత్ అధ్యక్ష అభ్యర్థిగా మంజునాథ్, లేపాక్షి మండలానికి ప్రభాకర్‌రెడ్డి, చిలమత్తూరు మండలానికి గీతమ్మను ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జడ్పీటీసీ అభ్యర్థులుగా హిందూపురం మండలానికి భాగ్యలక్ష్మి, లేపాక్షి మండలానికి చంద్రకళ, చిలమత్తూరు మండలానికి రంగారెడ్డిని ఖరారు చేసినట్లు వివరించారు. ఈ అభ్యర్థుల విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న టీడీపీ కార్యకర్తలు కే. ప్రవీణ్ కుమార్, జీ. వెంకటరంగప్పలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎం.ఎస్. రాజు వెల్లడించారు. పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన పరిణామాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు బేరీజు వేసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. హిందూపురం నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్య సమన్వయం ఉందని, టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థుల విజయానికి నాయకులు కలిసికట్టుగా కృషి చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, హిందూపురం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పురిడి మంజునాథ్, సీనియర్ నాయకులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

# నార్పల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్ల సందడి!

**తొలిరోజు 9 మంది అభ్యర్థుల నామినేషన్లు..**
**వైసీపీ నుంచి ఆరుగురు, టీడీపీ నుంచి ముగ్గురు**
**ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిన ప్రక్రియ**

ప్రజా భూమి నార్పల

నార్పల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో బుధవారం తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆరుగురు, తెలుగుదేశం పార్టీ తరఫున ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. తొలిరోజే రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో మండలంలో రాజకీయ సందడి నెలకొంది.

**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆరుగురు**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున శోధనపల్లి ఎంపీటీసీ స్థానానికి వడ్డీ రేవతి, నార్పల-2 స్థానానికి బాలనాగి లక్ష్మీదేవి, నార్పల-5 స్థానానికి గవ్వల సాయి, గూగూడు నుంచి ఎం. సుజాత, త్రివేణి, గంగనపల్లి నుంచి ఓబులమ్మ నామినేషన్లు దాఖలు చేశారు.

**తెలుగుదేశం పార్టీ తరఫున ముగ్గురు**

తెలుగుదేశం పార్టీ తరఫున శోధనపల్లి ఎంపీటీసీ స్థానానికి కృష్ణవేణి, గడ్డం నాగేపల్లి స్థానానికి రామ లక్ష్మమ్మ, బీ. పప్పూరు స్థానానికి సాకే కుళ్లాయప్ప నామినేషన్లు సమర్పించారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు

నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ల దాఖలు సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. పోలీసుల బందోబస్తు మధ్య తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

**మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కేనా?**

తొలిరోజే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో ఆయా ప్రాంతాల్లో ఎన్నికలపై చర్చలు మొదలయ్యాయి. అభ్యర్థుల బలాబలాలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, ఓటర్ల మద్దతు రానున్న రోజుల్లో కీలకంగా మారనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో మండలంలో ఎన్నికల సందడి మరింత పెరిగే అవకాశం ఉంది.

# పుట్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీటీసీ నామినేషన్ల సందడి!

**తొలిరోజు ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు..**
**వైసీపీ నుంచి ఇద్దరూ, టీడీపీ నుంచి ఒకరు.**
**ఎస్ఐ సురేంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసిన ప్రక్రియ.**
**మరో రెండు రోజులు గడువు.**



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో బుధవారం తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 11 స్థానాలకు గాను ముగ్గురుఅభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇద్దరూ, తెలుగుదేశం పార్టీ తరఫున ఒకరు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. తొలిరోజే రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో మండలంలో రాజకీయ సందడి నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రసన్న కుమారి, శనగల గూడూరు,గంగిరెడ్డి వరలక్ష్మి మడ్డిపల్లి నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున పెద్దయ్యగారి కళ్యాణి , పుట్లూరు నుంచి నామినేషన్ దాఖలు చేశారు.

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు**

నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఐ సురేంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ల దాఖలు సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. పోలీసుల బందోబస్తు మధ్య తొలిరోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

# పులివెందులలో వైభవంగా ముగిసిన దసరా నవరాత్రి వేడుకలు

### కన్నుల పండుగగా గ్రామోత్సవం, శమీ పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పది రోజుల పాటు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయదశమి సందర్భంగా అమ్మవారు విజయలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి శాలలోని కన్యకా పరమేశ్వరి దేవి, పద్మావతి సమేత వెంకటరమణ స్వామి, అంకాలమ్మ ఆలయాలలో ప్రత్యేక అలంకరణలు చేశారు. ఉదయం ఓంకార సేవ అనంతరం శమీ వృక్ష పూజలు, సాయంత్రం విజయ ముహూర్తంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం పట్టణ ప్రధాన వీధుల గుండా కన్నుల పండుగగా సాగి తిరిగి అమ్మవారి శాలకు చేరుకుంది.

సాయి మందిరంలో ప్రత్యేక పూజలు: విజయదశమి పుణ్యతిథిని పురస్కరించుకుని షిరిడీ సాయిబాబా మందిరంలో బాబా మూలవిరాట్ కు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సాయి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాతకు సామూహిక వడి బియ్యం

### - లక్కీ డిప్ విజేతలైన 16 మంది మహిళలకు వడి బియ్యం

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బుధవారం వసంతాల సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాతకు సామూహిక వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో శ్రీ వాసవి మాత వసంతోత్సవం నిర్వహించారు. దాత పుల్లగుర అరవింద్ సహకారంతో లక్కీ డిప్ విజేతలుగా నిలిచిన 16 మంది మహిళలకు వడి బియ్యం అందజేసినట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బారావు, కళ్యాణ మండపం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పులివెందుల పోలీసింగ్ పై ఎంపీ అవినాష్ రెడ్డి ఫైర్ - డీఎస్పీతో ఫోన్ సంభాషణ వైరల్



ప్రజాభూమి, పులివెందుల:

పులివెందులలో పోలీసుల తీరుపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డీఎస్పీతో ఆయన ఫోన్‌లో మాట్లాడిన ఆడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.పొద్దున్నే లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ఇన్ని పాపిష్టి పనులు చేస్తే మీకు ఏం మంచి జరుగుతుంది. ఒక్క వారం రోజులైనా నిజాయితీగా డ్యూటీ చేయండి" అంటూ ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆ ఆడియోలో వినిపిస్తోంది.పులివెందులలో జరుగుతున్నంత వరస్ట్ పోలీసింగ్ ఈ దేశంలో ఎక్కడా లేదు. మా వాళ్లు నామినేషన్లు వేయడానికి వస్తే కాల్పులు జరుపుతారు. టీడీపీ వాళ్లు మా ఆస్తులు ధ్వంసం చేస్తే చోద్యం చూసినట్టు చూస్తున్నారు" అని ఆయన ఆరోపించారు.ఈ ఫోన్ సంభాషణకు సంబంధించిన ఆడియో ప్రస్తుతం పులివెందుల రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.